గత సంచికలపై పత్రికల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-4-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 82 పేజీలు: 16 వెల: 6.50

ఉగ్రవాదానికి భారత్ తలవంచదు: ప్రధాని మోడీ

మాలెగావ్ కేసు: నలుగురు నిందితులపై కేసు కొట్టివేత

5లో

ఉమ్మడి ఎపి మాజీ సిఎం

నాదెండ్ల కన్నుమూత

నాదెండ్ల భాస్కరరావు(ఫైల్)

కొద్ది రోజులుగా ఆస్పత్రిలో చికిత్స

1980 దశకంలో టిడిపి, కాంగ్రెస్‌లో నాదెండ్ల కీలకపాత్ర

1984లో నెలరోజులు సిఎం బాధ్యతలు

సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మరికొందరు ప్రముఖుల ప్రగాఢ సంతాపం

నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

విజయవాడ, ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి: సీనియర్ రాజకీయవేత్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఖమ్మం మాజీ ఎంపీ నాదెండ్ల భాస్కరరావు హైదరాబాద్ ఆసుపత్రిలో కన్నుమూశారు. కొంత కాలం నుంచి భాస్కరరావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. నాదెండ్ల భాస్కర్ రావు 1935 జూన్ 23లో గుంటూరులో జన్మించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతి తక్కువ కాలం 1984 ఆగస్టు 16నుంచి సెప్టెంబరు 16 వరకు 31 రోజులు ముఖ్యమంత్రిగా >>2

నెలలోగా పిపిపి మెడికల్ కాలేజీలు

మొదటిదశలో 4, తర్వాత 6 కాలేజీల నిర్మాణం

త్వరలో స్టేట్‌హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ విధానం

శరవేగంగా సంజీవని ప్రాజెక్టు విస్తరణ

అమరావతిలో నేచురోపతి సంస్థ కోసం కేంద్రానికి లేఖ: సిఎం చంద్రబాబు

బుధవారం సంజీవని, పాపులేషన్ మేనేజ్మెంట్‌పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ, ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2.1 వృద్ధికి చేరుకోవడమే లక్ష్యం కావాలని ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు స్పష్టం చేసారు.మానవ వనరుల వృద్ధి అధికంగా కావాల్సిన అవశ్యకత ఇప్పుడు ఉందన్నారు.. రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీల పనులు నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముందుగా ఫేజ్ 1లోని 4మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని స్పష్టం చేశారు. ఫేజ్ 2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 7 పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 202631 త్వరలోనే తీసుకురావాలని సీఎం నిర్దేశించారు. ఇందులో భాగంగా మెడికల్ కాలేజీలు, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్, మెడ్ టెక్ ఉత్పాదనలు, స్టార్టప్‌ఇన్నోవేషన్, మెడికల్ టూరిజం కింద ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ ఫెసిలిటీస్ అందించడం, స్కిల్లింగ్, అమరావతివీఈఆర్‌లో మెడిసిటీలు ఏర్పాటుచేయాలన్నారు. అమరావతిలో నేచరోపతి సంస్థ కేంద్ర నెలకొల్పేలా ఆయుష్ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సచివాలయంలో బుధవారం సంజీవని ప్రాజెక్టు,పాపులేషన్ మేనేజ్మెంట్‌పై సిఎం సమీక్ష నిర్వహించారు.

సంజీవని ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి పైగా సేవలు: ప్రజలకు వైద్య ఖర్చులు భారం తగ్గించేలా ప్రివెంటివ్ హెల్త్ విధానం, సిటిజెన్ హెల్త్ స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. ఇందుకోసం పబ్లిక్ హెల్త్ డేటాను వినియోగించుకోవాలన్నరు. సంజీవని ప్రాజెక్టు కింద ఇప్పటివరకు 1.08 లక్షల మందికి వైద్య సేవలు పొందారని, 2.8లక్షల మందికి మందులు పంపిణీ చేయగా, 19 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సంజీవని ప్రాజెక్టు వేగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవల్ని డిజిటలైజ్ చేసినా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆశించిన స్థాయిలో పనిచేయకుంటే ఫలితాలు రావని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ప్రజారోగ్య రక్షణకు సంబంధించి ప్రచారం జరగడం లేదని, ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గించుకునేందుకు అవకాశం కలుగు తుందని సీఎం అన్నారు. అనీమియా, డయాబెటిస్ >>2

విఒఎలకు రూ.22.67కోట్ల ప్రోత్సాహక నిధులు

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సచివాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.వివోఏలకు రూ.22.67 కోట్ల ప్రోత్సాహక బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంతి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.స్త్రీనిధి ద్వారా విడుదల కావాల్సిన ఈ నిధులకు సంబంధించి మంత్రి కీలక సూచనలు చేశారు.ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27,336 గ్రామ సంఘాల్లో పనిచేసే >>2

టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం ముగ్గురి మృతి

దేవరపల్లి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం వీరవల్లి టోల్ ప్లాజా సమీపంలో బుధవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామానికి చెందిన చాపర్ల హనుమంతరావు (45)కు వైద్యం చేయించేందుకు స్నేహితులు చాపర్ల రాజు(40), కొవ్వూరుకు చెందిన దుద్దుపూడి సాగర్ (41), గన్నిన నరేంద్రతో కలిసి ఈ నెల >>2

వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు కోసం పోలీసుల గాలింపు

కాకినాడ ,ఏప్రిల్ 22,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు కారు డ్రైవర్ వీధి సుబ్రమ్మాణ్యం హత్య కేసులో సాక్షులను ప్రలోభ పెట్టి డబ్బులు ఇచ్చారని సర్పవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్సీ అనంత బాబు పై కేసు నమోదు చేశారు. అతనిని అరెస్టు చేసేందుకు హైదరాబాద్, ఒడిశా, తమిళనాడు ప్రాంతాలలో ప్రత్యేక బృందాలు గా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. డ్రైవర్ సుబ్రమ్మాణ్యం హత్యకేసులో సాక్షులకు డబ్బులిచ్చి అనంతబాబు బెదిరిం పులకు గురి చేయడంతో పోలీసులను నలుగురు సాక్షులు భయంతో పోలీసులను ఆశ్రయించారు. సాక్షుల ఫిర్యాదు మేరకు >>2

సమన్వయం ద్వారా సమగ్ర అభివృద్ధి

సింగపూర్ ప్రతినిధులతో రాష్ట్రమంత్రుల బృందం భేటీ దృశ్యం

సింగపూర్ హోంమంత్రి షణ్ముగంతో రాష్ట్ర మంత్రుల భేటీ

నగరాభివృద్ధి విధానాలు, ప్రణాళికలపై అధ్యయనం

ఇండియన్ హైకమిషనర్‌తో కూడా మంత్రుల భేటీ

విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి:సింగపూర్‌లో జరుగుతున్న ఏపీ మంత్రుల అధ్యయన పర్యటనలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలు సుసంపన్నంగా కొనసాగాయి.'జాతీయ విధానాల్లో పారదర్శకత .జవాబుదారీ తనం, రాజకీయ బాధ్యత,ప్రజల నమ్మకం. విశ్వసనీయత' అనే ప్రధాన అంశంపై మంత్రుల బృందం వివిధ సమావేశాల్లో పాల్గొని సింగపూర్ పరిపాలనా విధానాలను అధ్యయనం చేసింది. ఉదయం నలాన్ లిటిల్ ఇండియా ప్రాంతంలో సింగపూర్ హోంమంత్రి శన్ముగంతో బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రాధాన్యత ఆధారిత పరిపాలన, బాధ్యతాయుత రాజకీయ వ్యవస్థ, ప్రజల రక్షణకు చర్యలు, చట్టాలపై ఆయన తన అనుభవాలను ఏపీ మంత్రులతో పంచుకున్నారు. తదుపరి సింగపూర్ కోఆపరేషన్ ఎంటర్‌ప్రైజ్‌లో డాక్టర్ ప్రేమ్ కుమార్ సమన్వయంతో జరిగిన కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సమగ్ర సమన్వయ విధానంపై మాజీ హెడ్ ఆఫ్ సివిల్ సర్వీస్ పీటర్ హో ఏపీ మంత్రులకు వివరించారు. ప్రభుత్వ విభాగాల సమన్వయం ద్వారా సమగ్ర అభివృద్ధిని ఎలా సాధిస్తున్నారో ఆయన వివరణ ఇచ్చారు. అనంతరం యూఆర్‌ఏ గ్యాలరీను సందర్శించిన మంత్రులు పట్టణ ప్రణాళిక, భూవినియోగ పాలనపై అవగాహన పొందారు. సింగపూర్ నగరాభివృద్ధి విధానాలు, దీర్ఘకాలిక ప్రణాళిక, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలపై సింగపూర్ ప్రతినిధులు వివరించారు. తరువాత నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌లో జరిగిన సెషన్‌లో దీర్ఘకాలిక పట్టణ ప్రణాళిక, సమగ్ర ప్రణాళిక, సమన్వయ వ్యవస్థలు వంటి అంశాలపై నిపుణులు వివరించారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా ప్రజా నమ్మకాన్ని పెంపొందించే విధానాలు, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలు వంటి అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకుంటున్నారని ఏపీ మంత్రులు తెలిపారు. ఈ అనుభవాలను మన రాష్ట్రంలో అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రుల బృందంలో పి. నారాయణ, వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, బి.సి జనార్దన్ రెడ్డి, ప్లానింగ్ సెక్రటరీ అనంత్ శంకర్, తిశిళీదిశిళీ నిది ఆలపర్తి వెంకటేశ్వరరావు ఉన్నారు. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇండియన్ హై కమిషనర్‌తో ఏపీ మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది.

సింగపూర్ మారిటైం వీక్ 2026 లో పాల్గొన్న మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి: సింగపూర్ పర్యటనలో భాగంగా మారిటైం వీక్ 2026 ను రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి సందర్శించారు. సింగపూర్ మారిటైం >>2

వాడలెత్తిస్తున్న వడగాడ్పులు

విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. వడగాల్పులు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 202 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. ఇవాళ కడపలో గరిష్ఠంగా 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొన్నారు. గురువారం 95మండలాల్లో తీవ్ర వడగా లులు, మరో 101మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో 19,విజయనగరంలో 24, పార్వతీ పురం మన్యం జిల్లాలో 3, అల్లూరి జిల్లాలో 5, పోలవరంలో 8, విశాఖపట్నంలో 1, అనకాపల్లిలో 13, కాకినాడలో 10, తూర్పుగోదావరి జిల్లాలో 6, ఏలూరులో 3, ఎన్టీఆర్ జిల్లాలో 3మండలాల్లో తీవ్ర వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఎండలు తీవ్రత దృష్ట్యా ప్రజలు ఇళ్లకు పరిమితం కావాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

బుధవారం ఇప్పికట్ల గ్రామంలో సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జగన్

మూడేళ్లలో మళ్లీ వైకాపా ప్రభుత్వమే

అధికారంలోకి వచ్చాక ప్రతి బాధితునికి న్యాయం

నిర్వాసితుల సమస్యలపై పోరాటం: ప్రజాదర్బార్‌లో జగన్

పులివెందుల, ఏప్రిల్ 22 , ప్రభాతవార్త : రాష్ట్రంలో మరో మూడేళ్లలో వచ్చేది మన ప్రభుత్వమే అని అధికారంలోకి రాగానే ప్రతి బాధితుడికి న్యాయం చేస్తామని నిర్వాసితుల తరుపున పోరాటానికి సిద్ధం అని వైఎస్సార్సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల మూడు రోజుల పర్యటనలో రెండోరోజు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల మధ్య బిజీ బిజీగా >>2

అనంతలో హానీ ట్రాప్ కలకలం

తేలిన 19 మంది బాధితులు

రూ.5 నుండి రూ.25 లక్షలు దోపిడీ

కొనసాగుతున్న సీక్రెట్ దర్యాప్తు

ముఠాతో పోలీసుల ములాఖత్

ఇద్దరు సిఐలపై వేటుకు రంగం సిద్ధం

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త: వయ్యారపు వలపులతో నెరవేసిన ముఠా అందిన కాడికి దోచేస్తోంది. అమాయకును టార్గెట్ చేస్తూ లక్షలాది రూపాయలను నిలుదోపిడి చేస్తున్న ఘటన వెలుగుజూసింది. మొత్తంగా బాధితులు 19 మందిని ఈ ట్రాప్ లో లాగి లక్షలాది రూపాయలను ఆ ముఠా పోగు చేసినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే ఈ తతంగం అంతా పోలీసుల కనుసన్నల్లోనే నడుస్తున్నట్లు విశ్వసియనీయమైన సమాచారం.

ముందు తీయగా మాట్లాడి ముగ్గులు దించిన తర్వాత బ్లాక్మెయిల్ తరహాలో డబ్బులు డిమాండ్ చేసి ఈ ముఠా అమాయకుల జీవితాలతో ఆడుకుంతోంది. వివరాల మేరకు... అనంతపురం, రూరల్ పరిధిలోని రాప్తాడులో హనీ ట్రాప్ తో పలువురు భయాందోళనకు గురవుతున్నారు. ఈ వలపు వలలో పడిన అమాయకులు వారి బారి నుండి కాపాడాలని కోరుతున్నారు. ఈ రొచ్చులో ప్రభుత్వ అధికారులు, బడా బాబులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులను మహిళలతో ట్రాప్ చేస్తున్న ముఠాపై పోలీసులు కేసు నమోదు చేసారు. ముందుగా పరిచయం చేసుకొని ఇంటికి రమ్మంటారు.. ఆ తర్వాత బట్టలు విప్పించి ఫోటోలు, వీడియోలు తీస్తారు. ఆలోగా ఆమె బంధు వులమంటూ ముఠా మొత్తం రంగంలోకి దిగు తారు. పరువు కాస్తా బజారుకు ఈడుస్తామని భయపెట్టడం, అందిన కాటికి దోచేయడం చేస్తారు.. ఇలా ఓ రిటైర్డ్ అధికారిని కూడా వలలో వేసుకొని చివరకు కాళ్ళ బేరానికి వచ్చి ఆయన రూ. 3 లక్షలు సమర్పించుకున్నట్లు సమాచారం.

ఇప్పటివరకు 19 మంది బాధితుల నుండి డబ్బులు వసూలు చేసిన 8 మంది సభ్యులతో కూడిన ముఠాపై జిల్లా ఎస్పీ జగదీష్ సీరియస్ గా పరిగణించారు. ముఠాలో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఎస్పీ స్వయంగా దర్యాప్తు పర్యవేక్షణ కొనసాగించడంపై ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి.

అనంతపురంలో నయా ఖిహనీ ట్రాప్ దెబ్బకు కొందరు భయపడి ఊరు వదిలి వెళ్ళినట్లు తెలుస్తోంది. బాధితుల్లో వీఆర్ ఓ, ఫిజియో థెరపిస్టు, ఆర్ఎంపీలు, కిరాణా వ్యాపారులు, రియల్టర్లు. వున్నారు. వీరి వలలో పడి చిక్కుకుని బయట పడలేక ఓ బాధితుడు ఆత్మహ? చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.ఖిహనీఖి ముఠాకు పోలీసులు సహకరిస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం.

దీంతో అనంతపురం పరిధిలోని ఇద్దరి సిఐలపై బదిలీ వేటు వేసినట్టు సమాచారం. పూర్తిస్థాయి వివరాలు తెలియాల్సి ఉంది.

పూర్తి 'డీల్' కుదిరేదాకా ఇరాన్‌తో కాల్పుల విరమణ

గడువు పెంచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

జెడివాన్స్ పాక్ పర్యటన వాయిదా

వాషింగ్టన్, ఏప్రిల్ 22: మధ్యప్రాచ్యంలోయుద్ధవిరమణకు జరుగుతున్న మధ్యవర్తిత్వం ఇప్పటికీ కొలిక్కిరాలేదు. ఇస్లావ బాద్‌లో జరుగుతాయని భావించిన రెండో విడత చర్చలు అర్థాం తరంగా వాయిదాపడ్డాయి. జెడివాన్స్ బృందం రావడంలేదని ప్రకటించడంతో మళ్లీ ప్రతిష్టంభన నెలకొంది ఈనేపథ్యంలో అమె రికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన చర్చలను మరింతగా పొడిగించినట్లయింది. ఇరాన్‌తో ఉద్రిక్త పరిస్థితులమధ్య ఇరుదేశాల మధ్య గతంలో కుదిరిన కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ నాయకత్వం ఒక సమగ్ర ప్రతిపాదనను సమర్పించే వరకు ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందని తెలిపారు. అమెరికా - ఇరాన్ మధ్య ఈ నెల 8వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. రెండు వారాల ఈ సీజ్ ఫైర్ మరో కొద్ది గంటల్లో ముగియనుందనగా ట్రంప్ తాజా నిర్ణయం పోస్టుచేసారు. అయితే, పాకిస్థాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించినట్లుగా ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ల అభ్యర్థన మేరకు సైనిక చర్యను వాయిదా వేసి, దౌత్య చర్చలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. తన ట్రూత్ సోషల్ మీడియా వేదికపై వివరాలను వెల్లడించారు. కాల్పులు విరమణ కొనసాగుతున్న సమయంలో ఇరాన్‌పై సముద్ర దిగ్బంధనాన్ని కొనసాగించాలని సైన్యానికి ఆదేశాలు ఇచ్చామని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వారు ఏకీకృత ప్రతిపాదనతో రావడానికి సమయం అవసరం. అందుకే దాడిని నిలిపివేసి, కాల్పుల విరమణ గడువు పొడిగించామని తెలిపారు.అయితే ఇందుకు ధీటుగా ఇరాన్ కూడా స్పందించింది. ఇరాన్ నౌకాశ్రయాల్లో నౌకల >>2

విజయవాడలో మరో శాటిలైట్ రైల్వే స్టేషన్

విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ రైల్వే స్టేషన్‌కు నిత్యం వచ్చే వందలాది రైళ్ల రద్దీని నియంత్రించడానికి శాటిలైట్ స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. విజయవాడ రైల్వే స్టేషన్ కు ఉత్తరంగా రాజరాజేశ్వరి పేట వద్ద 70 వ దశకం చివర్లో బల్బ్ లైన్ నిర్మాణం జరిగింది. ప్రస్తుతం విజయవాడ నుంచి విశాఖపట్నం వైపు వెళ్లాల్సిన గూడ్స్ రైళ్లు, కొన్ని ప్యాసింజర్ రైళ్ల నేరుగా నగరం మధ్య నుంచి బల్బ్ లైన్‌లో ప్రయాణిస్తున్నాయి. ఇటీవల అభివృద్ధి చేస్తున్న రాయనపాడు విజయవాడకు 15కిలోమీటర్ల దూరంలో >>2

23-4pg2exHMNWJQE.qxd:23-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1

ఎన్నికల సామాగ్రితో సిద్ధంగా ఉన్న పోలింగ్ సిబ్బంది

తమిళనాడు, బెంగాల్‌లో నేడే పోలింగ్

మహారాష్ట్ర, గుజరాత్‌ల్లోని 3చోట్ల ఉప ఎన్నికలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు గురువారం ఒకే దశలో పోలింగ్ జరుగనుండగా, పశ్చిమబెంగాల్‌లో తొలి దశలో 152 స్థానాలకు పోలింగ్ జరుగనుంది. తమిళనాడులో 234 నియోజకవర్గాలలో 4,023 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 5,73,43,291 మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికలకు ముందు, పోలింగ్ రోజు కార్యకలాపాలు సజావుగా సాగేందుకు జరుగుతున్న కార్యకలాపాలను సమీక్షి ంచేందుకు తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారి అర్చన పట్నాయక్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని ఎన్నికల సంఘం ప్రణాళిక రచించి, అందుకు అనుగుణంగా ఓటర్లలో అవగాహన ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. తమిళనాడు వ్యాప్తంగా పోలింగ్ విధుల కోసం 1.40 లక్షలకు పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. కీలకమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రతా బలగాలను అందించేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. జిల్లాల్లో ప్రచారం చేసిన బయటివారిని వారి సొంత నియోజకవర్గాలకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. పశ్చిమ బెంగాల్‌లో 16 జిల్లాల పరిధిలోని 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 3.6 కోట్ల మంది ఓటర్లుండగా, 44వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలి దశ ఎన్నికల్లో 1,478 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ దశల సంఖ్య గణనీయంగా తగ్గినప్పటికీ, నిబంధనలను కఠినంగా అమలు చేసే లక్ష్యంతో ఎన్నికల సంఘం చేపట్టిన నూతన, విశిష్ట చర్యల ఫలితంగా రాష్ట్రంలో కేంద్ర భద్రతా బలగాల మోహరింపు అపూర్వ స్థాయిలో కనిపిస్తోంది. ఇందులో భాగంగా సుమారు 2,407 కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సిపిఎఫ్) కంపెనీలకు చెందిన 2.4 లక్షల మందికి పైగా సిబ్బందిని మోహరించింది. సుమారు 7,384 బూత్‌లను "అత్యంత సున్నితమైనవి" లేదా "క్లిష్టమైనవి"గా గుర్తించారు. బ్రెయిల్‌తో కూడిన ఇవిఎంలు, ర్యాంపులు, ప్రాధాన్యతా క్యూల ద్వారా ఓటర్లకు సౌకర్యాలను కల్పించింది. మహారాష్ట్రలో రాహురి, బారామతి అసెంబ్లీ నియోజకవర్గాలకు, గుజరాత్‌లోని ఉమ్రీడ్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరుగనుంది. గురువారం పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది.

అమరావతి రాజధాని కోసం మరో 1800 ఎకరాల భూ సమీకరణ

త్వరలో సిద్ధం కానున్న మాస్టర్ ప్లాన్..

అన్ని గ్రామాలకూ నోటిఫికేషన్ పూర్తి.

పెదపరిమిలో రెండు యూనిట్లు ఏర్పాటు..

.విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని అమరావతి రెండోదశ పూలింగు పరిధిలోని రైతులతో ముఖ్యమంత్రి చర్చల అనంతరం వారిలో సానుకూల దిశలో స్పందన వచ్చింది. వరుసగా భూ సమీకరణ కోసం నోటిఫికేషన్లు సిఆర్‌డిఎ అధికారులు ఇస్తూ వచ్చారు.ఆ క్రమంలోనే ఏడు గ్రామాలకూ భూసేకరణ నోటిఫికేషన్లు పూర్తి చేశారు. చివరిగా అమరావతి మండలంలో వైకుంఠపురం గ్రామానికి సమీకరణ ప్రకటన ఇచ్చారు. మొత్తం 22,494 ఎకరాల్లో 16,666 ఎకరాలు పట్టా భూమిగా ఉంది. దీనిలో మంగళవారం వరకూ సుమారు 1800ఎకరాలు ప్రభుత్వానికి అందింది. వీటిల్లో అత్యధికంగా అమరావతి మండలంలోని కర్లపూడిలేమల్లెలో 592 ఎకరాలు, యండ్రాయిలో 579 ఎకరాలు ఇచ్చారు. పెద్దమద్దూరులో 342 ఎకరాలు, వైకుంఠపురంలో తొలిరోజే 15.50 ఎకరాలు సిఆర్‌డిఎకు ఇచ్చారు. తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రాపురంలో 8.37 ఎకరాలు, పెదపరిమి ఒకటో యూనిట్లో 99.50 ఎకరాలు, రెండో యూనిట్లో 32 ఎకరాలు, వడ్డమానులో 113 ఎకరాలు మొత్తం 1,784 ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. అయితే జనవరి 7న రెండోదశ పూలింగు ప్రక్రియ ప్రారంభించారు. ఇప్పటికి మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం అనుకున్నస్థాయిలో పూలింగు వేగంగా నడవడం లేదనే విమర్శ ఉంది. చట్టబద్ధత అంశం కూడా ఇటీవల కాలం వరకూ పెండింగ్‌లో ఉండటంతో అధికారులు ముందడుగు వేయలేదు. ఆ సమస్య కూడా పరిష్కారం అవడంతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా రైతులతో చర్చించారు. ఏడాది కౌలును రూ.40 వేలకు పెంచారు. రుణమాఫీ గతంలో ఉన్నట్లుగానే రూ.1.50 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. దీనిపై రైతులు సంతోషం వ్యక్తం చేసినా పూలింగు ప్రక్రియ వేగవంతం అవలేదు. సింగపూర్ పర్యటనకు ముందు మంత్రి నారాయణ వైకుంఠపురంలో సమావేశం ఏర్పాటు చేయగా అక్కడి రైతులు ఇన్నర్ రింగురోడ్డు లోపల తమకు స్థలాలివ్వాలని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ సీడ్‌యాక్సెస్ రోడ్డు వైకుంఠపురం వరకూ వస్తుందని, తూర్పు, పడమర వైపు (ఈ సిరీస్) నెంబరు రోడ్లన్నీ రెండోదశ పూలింగు ఏరియాలోకి వస్తాయని, అటువంటప్పుడు ఎక్కడైతే ఏమిటని అన్నారు. అయితే రైతులకు సానుకూలంగా చేస్తామని చెప్పారు. **త్వరలో మాస్టర్ ప్లాను:** రెండోదశకు సంబంధించి రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లకు సంబంధించి మాస్టర్ ప్లాను తుది రూపు పూర్తయినట్లు తెలిసింది. త్వరలోనే దీన్ని విడుదల చేయనున్నారు. అయితే ముఖ్యమంత్రి చేతులమీదుగా విడుదల చేయించే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ ప్లానులో గతంలో మాదిరి కాకుండా రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లన్నీ ఒకచోట ఉండేలా, అది కూడా మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒకేచోట ఇచ్చేలా ప్లాను రూపొందిస్తున్నారు. దీనివల్ల సిఆర్‌డిఎకు చెందాల్సిన భూములన్నీ ఒకేచోట ఉండేలా ప్లాను రూపొందిస్తున్నారు.

తెలంగాణలో కదలని బస్సులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్22: తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె దిగారు. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో అర్ధరాత్రి నుంచి కార్మికులు సమ్మెకు సైరన్ మోగించారు. దీంతో డిపోల్లోనే ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు పలుచోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించగా మరికొన్ని చోట్ల ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఆర్టీసీ అద్దె బస్సులు నడుపింది. తొలిరోజు(బుధవారం) ఆర్టిసి కార్మికుల సమ్మె ప్రశాంతంగా సాగింది. చాలా ప్రాంతాల్లో మగవారి నుంచి టికెట్ తీసుకోకుండా బస్సుల్లో ఎక్కించుకున్నారు

నెలలోగా పిపిపి మెడికల్ కాలేజీలు

>> వంటి వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉందన్నారు. **సంతానోత్పత్తిలో చిట్టచివరన విశాఖ జిల్లా:** జనాభా నియంత్రణ నుంచి జనాభా సంరక్షణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేట్ 2.1 నుంచి 1.5కి తగ్గిందని, అత్యధికంగా కడప జిల్లాలో 1.99 ఫెర్టిలిటీ రేట్ ఉంటే, అత్యల్పంగా 1.32 విశాఖపట్నంలో నమోదైందని అధికారులు ముఖ్యమంత్రికివివరించారు. ఫెర్టిలిటీ రేటు 2.1 లక్ష్యంగా ముందుకు వెళ్లా లని, లక్ష్యం కన్నా 6శాతం తక్కువలో ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. తల్లికి వందనం పాపులేషన్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగమేనని చెప్పారు. మన దేశ కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని దీనిని కాపాడుకునేందుకు మైక్రోఫ్యామిలీ సంస్కృతి విస్తరించకుండా చూడాలన్నారు. ఉమ్మడి పెద్ద కుటుం బాలకు అధిక ప్రోత్సాహకాలు ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. పాపులేషన్ మేనేజ్మెంట్‌తో పాటు ప్రజారోగ్య రక్ష ణకు కార్యాచరణ చేపట్టాలన్నారు. అలాగే సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారని, పోషకాహారంప్రివెంటివ్ హెల్త్ పై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ఆయుర్వేద, నేచురోపతి చికిత్సా విధానాలను కూడా ప్రోత్సహించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వారి రికార్డుల ఆధారంగా డైట్ ప్యాట్రన్, పోషకాహారం అందించాల్సి ఉందన్నారు.ఈ సమీక్షకు వైద్యారోగ్య శాఖ, ఆర్థిక, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

సమన్వయం ద్వారా సమగ్ర అభివృద్ధి

>> వీక్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ పెవిలియన్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండియన్ పెవిలియన్ విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ వెంకటేశపతి, ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ ఎండి నీలాభ్ర దాస్‌గుప్తా, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో అభిషేక్ కుమార్, ఏపీ మారిటైమ్ బోర్డు ఈడి ప్రతాపరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు. 4 రోజులపాటు నిర్వహిస్తున్న సింగపూర్ మారిటైమ్ వీక్ 2026లో ఇండియన్ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిల వడంపై మంత్రి అభినందనలు తెలిపారు. ఇండియన్ పెవిలియన్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మారిటైమ్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టుల అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రమోట్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రస్తుతం నెలకొన్న అను కూల వాతావరణంపై మరింత విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారిటైం లాజిస్టిక్ రంగంలో వేగంగా వస్తున్న మార్పులు, పోర్టుల మౌలిక సదు పాయాల అభివృద్ధి డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అంశాలపై ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రులు పరిశీలించారు.

విఓఎలకు రూ.22.67కోట్ల ప్రోత్సావాక నిధులు

>> వివోఏలకు ఈ నిధులు ప్రోత్సాహకంగా అందజేస్తారు.ఇప్పటికే స్త్రీనిధి ద్వారా గ్రామ సంఘాలకు 0.25శాతం ప్రోత్సాహకాలు ఇచ్చారు.స్వయం సహాయక సంఘాలు నుంచి వసూలైన వడ్డీ ఆధారంగా 0.75శాతం ప్రోత్సాహకాన్ని వివోఏలకు ఇవ్వాలని నిర్ణయించారు.గ్రామస్థాయిలో స్త్రీనిధి రుణాల వసూలు,సంఘాల బలోపేతానికి వివోఏలు అందిస్తున్న సేవలు కీలకమని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు.వారి కష్టానికి తగిన ప్రతిఫలాన్ని అందించాలన్నఉద్దేశ్యంతోనే ఈ నిధులు తక్షణమే గ్రామ సంఘాల ఖాతాల్లో జమచే యాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

నైపుణ్యాభివృద్ధి శాఖలో ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ సలహాదారు సీతా శర్మ రాజీనామా !

విజయవాడ,ఏప్రిల్ 22, ప్రభాతవార్తప్రతినిధి: నైపుణ్యాభివృద్ధి శాఖలో ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ సలహాదారు సీతా శర్మ తన పదవికి రాజీనామా చేశారు. ఆమె రాజీనామాను ఆమోదిస్తూ నైపుణ్యాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీచేసింది. నైపుణ్య కల్పనలో విదేశీ సంస్థలతో సమన్వయం, ఇక్కడి యువతకు అక్కడి అవసరాలపై శిక్షణ అంశాలపై ఆమె పనిచేశారు. 2025 జనవరిలో రెండేళ్ల కాల పరిమితితో ఆమె నియమితులయ్యారు. 2027 జనవరి వరకూ పదవిలో కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ ఆమె ముందుగానే రాజీనామా చేసి వెళ్లిపోయారు.విభాగ పరమైన సమస్యల కారణంగా ఆమె తన పదవి కాలం ముగియడానికి ముందుగానే రాజీనామా చేసారు.

ముగ్గురి మృతి

మృతులు(ఫైల్)

>> 19న కారులో చెన్నైకు వెళ్లారు. చికిత్స అనంతరం తిరిగి వస్తుండగా బుధవారం ఉదయం వీరవల్లి టోల్‌ప్లాజా సమీపంలో వారి కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న సూచిక బోర్డును బలంగా ఢీకొట్టింది. ఈప్రమాదంలో హనుమంత రావు, రాజు, సాగర్ తీవ్ర గాయా లతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులో ఉన్న మరో వ్యక్తి గన్నిన నరేంద్రకు తీవ్ర గాయాలవడంతో హైవే అంబులెన్స్ పై వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదే హాలను పోస్టుమార్టం నిమిత్తం గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎమ్మెల్సీ అనంతబాబు కోసం పోలీసుల గాలింపు

>>కాకినాడ భానుగుడి సెంటర్ శంకర్ టవర్స్ అపార్ట్మెంట్ అనంతబాబు ఫ్లాట్‌లో పోలీసులు స్వాదాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ అనంతబాబును ఏ క్షణమైనా అరెస్టు చేసే అవకాశం వుందని చెబుతున్నారు.

నాదెండ్ల కన్నుమూత

>> పని చేశారు. తెలుగుదేశం పార్టీ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే ఆగస్టు సంక్షోభంలో ఆయన కీలక పాత్రధారి. అప్పట్లో ఎన్టీఆర్ వెన్నంటే ఉండి, ఆపై ఆయనకే వ్యతిరేకంగా వ్యవహరించారు.కాంగ్రెస్‌తో కలిసి ఎన్టీఆర్‌ను గద్దె దించారు.అయితే శాసనసభ్యుల మద్దతు కూడగట్టలేక పదవికి రాజీనామా చేసారు. 1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కరరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన 1978లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, మర్రి చెన్నారెడ్డి, అంజయ్య మంత్రివర్గాల్లో కీలక శాఖలను నిర్వహించారు. 1982లో నందమూరి తారక రామారావు ఖితెలుగుదేశంఖి పార్టీని స్థాపించినప్పుడు భాస్కరరావు కీలక పాత్ర పోషించారు. 1983 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించాక, ఎన్టీఆర్ కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్ టెక్సాస్‌లో గుండె శస్త్రచికిత్స చేయించుకుని తిరిగి వచ్చిన వేళ రాష్ట్ర రాజకీయాలు అనూహ్య మలుపు తిరిగాయి. కాంగ్రెస్ మద్దతుతో 1984 ఆగస్టు 16న భాస్కరరావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సరిగ్గా నెల రోజులకే పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తిరిగి కాంగ్రెస్‌లో చేరి 1998లో ఖమ్మం ఎంపీగా గెలుపొందారు. 2019లో ఆయన బీజేపీలో చేరారు. ప్రస్తుతం ఆయన వారసుడిగా జనసేన నాయకుడు,మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అభిమానులు అంతిమ నివాళులు అర్పించుకోవడానికి వీలుగా, ఆయన పార్థివ దేహాన్ని జూబిలీహిల్స్ లోని వారి స్వగృహం వద్ద ఉంచారు. గురువారం మధ్యాహ్నం 4 గంటలకు పంజాగుట్ట, హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారు.

మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతిపట్ల సీఎం చంద్రబాబు సంతాపం: మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. భాస్కర రావు తనయుడు, క్యాబినెట్ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌చేసి పరామర్శించారు. మనోహర్ కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నానని డీసీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. న్యాయవాదిగా, రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైనదన్నారు. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచి సేవలందించారని పవన్‌పేర్కొన్నారు. నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, నాసహచర మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాలకమిటీఛైర్మన్ మనోహర్ పితృ వియోగం బాధ నుంచి త్వరగా కోలుకోవాలి. మనోహర్‌కి,కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియచేస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా బెర్హంపూర్‌లో బుధవారం ఎన్నికల సామాగ్రితో పోలింగ్ సిద్ధమవుతున్న సిబ్బంది

పూర్తి 'డీల్' కుదిరేదాకా ఇరాన్‌తో కాల్పుల విరమణ

>> దిగ్బంధం కొనసాగించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఇరాన్ మండిపడింది. ఇది కాల్పుల విరమణకు వ్యతిరేకమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఆరాఘ్చీ విమర్శించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడమంటే యుద్ధచర్యలతో సమానం అన్నారు. తమ ప్రయోజనాలను రక్షించుకోవడం ఇరాన్‌కు తెలుసని స్పష్టం చేశారు. ఇక పాక్‌లో జరగాల్సిన చర్చలకు హాజరుకాకూడదని ఇరాన్ నిర్ణయించుకున్నట్లుగా తస్నీమ్ వార్త సంస్థ వెల్లడించింది. అమెరికా మితిమీరిన డిమాండ్లు తీసుకువస్తోందని అవి ఒప్పందానికి అడ్డుగా మారుతున్నాయి కాబట్టి చర్చల్లో పాల్గొనడం వ్యర్థమని ఇరాన్ అభిప్రాయపడినట్లుతస్నిమ్ వార్తాసంస్థ వెల్లడించింది.

ట్రంప్ మైండ్‌గేమ్ ముమ్మరం...

ఒకపక్క శాంతి చర్చలు అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యర్థులతో తన మైండ్‌గేమ్ తీవ్రంచేసారు. ఇరాన్ ఆర్థికంగా కుదేలవుతున్నదని తెలిపారు. హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున ఇరాన్ ఆదాయం పడిపోతున్నట్లు చెప్పారు. హార్మూజ్‌ను తక్షణమే ఓపెన్ చేయాలని ఇరాన్ భావిస్తున్నదని, ఎందుకంటే ఆదేశానికి నగదు కొరత ఏర్పడిందన్నారు. ప్రతి రోజూ ఆ దేశం సుమారు 500 మిలియన్ల డాలర్లు నష్టపోతున్నదని ట్రంప్ తెలిపారు. మిలిటరీకి, పోలీసులకు జీతాలు అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. హార్మూజ్‌ను మూసిన ఇరాన్ ఆ పరిస్థితి నుంచి బయటపడేందుకు ఇబ్బందిపడుతున్నట్లు ఆయన తెలిపారు. జలసంధిని బ్లాకేడ్ చేసినట్లు తాము చెప్పడం వల్లే ఇరాన్ దాన్ని మూయాలని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. వాస్తవానికి నాలుగు రోజుల క్రితం తన వద్దకు కొందరు వచ్చి హార్మూజ్‌ను ఓపెన్ చేయాలని కోరారని, కానీ హార్మూజ్‌ను తాము ప్రారంభిస్తే, ఇరాన్‌తో డీల్ కుదుర్చుకోలేమన్నారు. ఒకవేళ ఆ దేశాన్ని మొత్తం పేల్చివేస్తే తప్ప మళ్లీ ఆ డీల్ కుదిరే అవకాశం ఉండదని ట్రంప్ అన్నారు.

జెడివాన్స్ పాక్ పర్యటన వాయిదా...

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చల పునరుద్ధరణపై నెలకొన్న ఉత్కంఠకు ఇప్పటికీ ముగింపులేదు. పాకిస్థాన్‌లో జరగాల్సిన రెండో విడత చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలోని బృందం చేయాల్సిన పర్యటన తాత్కాలికంగా వాయిదా పడింది. చర్చల్లో పాల్గొనడంపై ఇరాన్ నుంచి ఎలాంటి స్పష్టమైన హామీ రాకపోవడమే ఇందుకు కారణమని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అభ్యర్థన మేరకు ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని నిరవధికంగా పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో వెల్ల డించారు. ఇరాన్ ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వచ్చేవరకు ఈ సీజ్‌ఫైర్ కొనసాగుతుందని తెలిపారు. దీనితో ఉపాధ్యక్షుడు జెడివాన్స్‌తో కూడిన బృందం ఇస్లామాబాద్ పర్యటనను వాయిదావేసుకోవాల్సి వచ్చింది.

విజయవాడలో మరో శాటిలైట్ రైల్వే స్టేషన్

>> ఉంటుంది. మధురా నగర్, గుణదల స్టేషన్ల నుంచి ఇతర రైళ్లకు ఇంటర్ చేంజ్ అవకాశం ఉండదు. బల్బ్ లైన్ నిర్మాణ సమయంలోనే భవిష్యత్ అవసరాలకు సరిపోయేలా రైల్వే భూసేకరణ చేసింది.ప్రస్తుతం ఆ భూముల్లో ఆక్రమణలు వెలిశాయి. గత 30 ఏళ్లలో ఏకంగా కాలనీలు తయారు అయ్యాయి. వాటిని ఖాళీ చేయించడం రైల్వేకు తలకు మించిన భారం అవుతోంది.శాటిలైట్ స్టేషన్ రాజరాజేశ్వరి పేట శివారు, ప్రస్తుత సుబ్బరాజు కాలనీ, అల్లు జయలక్ష్మి కాలనీ(ఇవి రైల్వే స్థలాలు) నిర్మిస్తే విశాఖ వైపు ప్రయాణించే వారికి, విజయవాడ స్టేషన్ వచ్చే వారికి వీలుగా ఉంటుంది. అక్కడ ప్లాట్ ఫాం ఏర్పాటు చేసినా ప్రధాన రైల్వే స్టేషన్ మీద ఒత్తిడి తగ్గుతుంది. నగర ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి పెట్టాలి. మొదటి వృత్తం రైల్వే జంక్షన్, రెండోది గ్రాండ్ ట్రంక్ మార్గంలో విశాఖ వైపు వెళ్ళే బల్బ్ లైన్. అది అయోధ్య నగర్, న్యూ ఆర్ ఆర్ పేట మధ్య తిరిగి ప్రధాన రైల్వే లైన్ లో కలుస్తుంది.

బెంగాల్‌లో బాబ్రీమసీదునిర్మాణం కల్ల: హోంమంత్రి అమిత్‌షా

ఉత్తర 24 పరగణాలు(బెంగాల్), ఏప్రిల్ 22: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి ఘాటు విమర్శలు చేశారు. మమతా దీదీ ఎంత బలంగా కోరుకున్నా, ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా బెంగాల్‌లో బాబ్రీ మసీదును బీజేపీ కట్టనీయదని స్పష్టం చేశారు. టీఎంసీ సిండికేట్ ముఠాలను బెంగాల్ నుంచి పారిపోయేలా చేస్తామన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ ఈనెల 23న జరుగనుండగా, రెండో విడత ప్రచారంలో భాగంగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని డమ్ డమ్ ఉత్తర్ ఏరియాలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా పాల్గొన్నారు. బెంగాల్ మొత్తం సిండికేట్లమయంగా మారింది. సిమెంట్, ఇసుక, ఇటుకలు ఏమి కావాలన్నా మీరు సిండికేట్లకు డబ్బులు చెల్లించాలి. డమ్‌డమ్ ప్రజలకు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈనెల 5వ తేదీ తర్వాత ఈ సిండికేట్ సభ్యులు తట్టాబుట్టా సద్దుకుని బెంగాల్ నుంచి పారిపోవడమో, వసలపోవడమో జరుగుతుందని అమిత్‌షా అన్నారు. హుమయూన్ కబీర్ పేరుతో బాబ్రీ మసీదు నిర్మించాలని మమతాబెనర్జీ కోరుకుంటున్నారని అమిత్‌షా విమర్శించారు. ఎవరూ ఆందోళన చెందవద్దు. మమతా దీదీ ఎంత గట్టిగా కోరుకున్నప్పటికీ బెంగాల్‌లో బాబ్రీ మసీదు నిర్మాణాన్ని బీజేపీ అనుమతించే ప్రసక్తే లేదు అని అన్నారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ, దుర్గాపూర్ మెడికల్ కాలేజీ, సౌత్ కోల్‌కతా లా కాలేజీలో ఘటనలు చూస్తే రాష్ట్రంలో శంతిభద్రతలు ఎంత దయనీయంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. రాత్రివేళల్లో మహిళల సంచారంపై మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మే 5 తర్వాత ఆ పరిస్థితి ఉండదని, చిన్నారి ఆడపిల్లలు కూడా ధైర్యంగా స్కూటరుపై బయటకు వస్తే ఏ దుండగుడు అడ్డుకునే పరిస్థితి ఉండదని చెప్పారు. సోనార్ బంగ్లా కలను బీజేపీ సాకారం చేస్తుందని, బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని తిరిగి సుసంపన్న చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఖాతా కూడా తెరవదనికాంగ్రెస్ పార్టీ తమిళనాడు, పుదుచ్చేరిలో రెండంకెల స్థాయిలో కూడా సీట్లు తెచ్చుకోలేదని, బెంగాల్‌లో ఆ పార్టీ ఖాతా తెరిచే పరిస్థితి కూడా లేదని అమిత్‌షా అన్నారు,

వాసుదేవరెడ్డి,ధనుంజయ రెడ్డి ప్రాసిక్యూషన్‌కు అనుమతి కోరిన సిట్

లిక్కరు స్కాం కేసు

విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఐఏఎస్ మాజీ అధికారి ధనుంజయ రెడ్డి, ఐఆర్‌టీఎస్ అధికారి వాసుదేవ రెడ్డిని ప్రాసిక్యూషన్‌కు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆయా విభాగాలకు సిట్ లేఖలు రాసింది. లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే వీరిరువురినీ సిట్ అధికారులు అరెస్ట్ చేయగా... ప్రస్తుతం బెయిల్‌పై విడుదలయ్యారు. దీంతో ధనుంజయ్ రెడ్డిని ప్రాసిక్యూషన్ చేసేందుకు డీఓపీటీకి, వాసుదేవ రెడ్డిని ప్రాసిక్యూషన్ చేసేందుకు సిట్ అధికారులు. ఐఆర్‌టీఎస్‌కు లేఖ రాశారుఅవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద న్యాయవిచారణ జరపాలంటే సంబంధిత విభాగాల నుంచి అనుమతి అవసరమని సిట్ అధికారులు తెలిపారు.ఇరువురినీ ప్రాసిక్యూషన్ చేసేందుకు ఆయా విభాగాలకు అధికారులు లేఖలను పంపించారు. లిక్కర్ కుంభకోణంలో వాసుదేవరెడ్డి ఏ2గా, ధనుంజయ్ రెడ్డి ఏ 31 నిందితులుగా ఉన్నారు.

మూడేళ్లలో మళ్లీ వైకాపా ప్రభుత్వమే

>> గడిపారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఇటీవల మరణించిన పార్టీ నాయకుడు సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని ఆయన స్వయంగా పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ధైర్యంగా ఉండండి.. మీ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అంటూ భరోసా ఇచ్చారు. ఇప్పట్లకు బయలుదేరిన జగన్ మోహన్ రెడ్డికి దారి పొడవున చిన్నారులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కాన్వాయ్ కి కోసం ఎదురు చూస్తున్న ప్రతి ఒక్క చోట ఆపి అక్కడ ఉన్న ప్రజల్ని ఆప్యాయంగా పలకరించారు. ఈ పర్యటన లో భాగంగా కడప-పార్నపల్లి రహదారిపై రాజారెడ్డి కాలనీకి చెందిన నిర్వాసితులు జగన్‌ను కలిసి తమ గోడును వినిపించారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తమ ఇళ్లు కోల్పోతున్నామని, ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.వారి సమస్యలను శ్రద్ధగా విన్న జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం పోరాటం చేద్దాం అయిన న్యాయం జరగకపోతే మూడేళ్లలో మనం అధికారంలోకి వస్తాం అప్పుడైనా తప్పకుండా న్యాయం చేస్తాం అని స్పష్టం చేశారు. అవసరమైతే బాధితుల కోసం పోరాటం చేయడానికి కూడా సిద్ధమని తెలిపారు. ఇప్పట్ల గ్రామానికి చేరుకున్న జగన్, అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఈ మధ్య మృతి చెందిన సుధాకర్ రెడ్డి ఇంటికి వెళ్ళి నివాళాలు అర్పించారు. మీ కుటుంబానికి ఎల్లపుడు అవినాష్ రెడ్డి అండగా ఉంటాడు అని మీకు ఏ సమస్య వచ్చినా మీకు న్యాయం చేస్తాడు అని అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చారు. అక్కడ నుంచి పులివెందులలోని క్యాంప్ కార్యాలయానికి చేరుకుని ప్రజాదర్బార్ నిర్వహించారు. పులివెందుల పర్యటనలో జగన్ ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసు కోవడంపై దృష్టి సారించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రజల సమస్యలపై స్పందిస్తూ, భవిష్యత్తులో న్యాయం చేస్తానన్న హామీతో ఆయన పర్యటన రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

వారం - వర్జ్యం

23-04-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె
సప్తమి రా.8.54
పునర్వసు రా.9.01
వర్జ్యం : తె.4.47-ఉ.6.20, 2) ఉ.9.39-11.10
దు.ఉ.10.00-ఉ.10.51, 2)మ.2.56-మ.3.46
శుభసమయం: ఉ.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

వార్తాఫలం

మేషం: పెట్టుబడి పెట్టిన వారికి భోగములను ఇవ్వవలసి రావచ్చును. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

వృషభం: ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు. అనేకాంశములు అనుకూలంగా ఉండడం వలన ఉత్సహాంతో కార్యసాధన చేస్తారు.

మిథునం: నవహోన్నిన్ని, ఓర్పును కనబరుస్తారు. దృష్టికి సంబంధించిన అనారోగ్యాలను ఎదుర్కొనవలసి వస్తుంది.

కర్కాటకం: బంధువులకు సంబంధించిన కొన్ని వ్యవహారములను పర్యవేక్షించవలసి వస్తుంది. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

సింహం: గృహములోని ఖర్చులను తగ్గించుటకు చేసే యత్నములు అనుకూలించవు. శత్రువుల నుండి రాజీయత్నములు వస్తాయి.వస్త్రలాభం.

కన్య : మీరు ఊహించని విధంగా ఆశ్చర్యం కలిగించే రీతిలో ఒకనొక విషయంలో లాభపడతారు. నూతన విద్యావకాశాలు కలవు.

తుల: మిత్రులతో స్పర్థలు ఏర్పడతాయి. జాగ్రత్తలు వహించండి. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా పూర్తిచేస్తారు.

వృశ్చికం: రోటీన్ సంతకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ధనలాభం.

ధనుస్సు: ప్రతిష్టకు పోకుండా చర్చలతో సమస్యను పరిష్కరించుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వస్త్రలాభం.

మకరం: కుటుంబసభ్యుల ఆదరాభిమానాలు మీకు అండగా నిలుస్తాయి. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది.

కుంభం: ప్రతిఫలాపేక్ష లేకుండా ఇతరులకు సహాయసహకారాలు అందిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

మీనం: అదనపు ఆదాయము లభించే మార్గాలు అనుకూలిస్తాయి. నిత్యం ఆధ్యాత్మిక ప్రసంగాలు మీకు మేలు చేస్తాయి.శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

తిరుమల సమాచారం

శ్రీవారి ఆలయంలో భాష్యకార్ల సాత్తుమొర

తిరుమల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవారి ఆలయంలో బుధవారం భాష్యకార్ల సాత్తుమొర ఘనంగా జరిగింది. రామానుజులవారు జన్మించిన వైశాఖ మాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉదయం భాష్యకార్ల నిలయం నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత నడకదారిలోని భాష్యకార్ల సన్నిధిలో వైభవంగా అభిషేకం చేపట్టారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి ని ఒక తిరుచ్చిపై, భాష్యకార్లవారిని మరో తిరుచ్చిపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత ఆలయంలోని విమాన ప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాత్రి భాష్యకార్లవారి సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు. ప్రత్యేక ఆభరణాలతో సల్లింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని బుధవారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో మలయాళం సినీ నటుడు దిలీప్, సినీ నటి కావ్య మాధవన్ కుటుంబం, కన్నడ నటి శరణ్యశెట్టి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుచానూరు పద్మావతి ఆలయానికి ఏసిలు బహూకరణ

తిరుమల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి రూ. 78 వేలు విలువైన రెండు ఎయిర్ కండీషనర్ యంత్రాలను దాత అందించారు. హైదరాబాద్‌కు చెందిన భక్తులు పూజ కౌశిక్, స్వాతి కౌశిక్ బుధవారం ఉదయం ఈ ఏసిలను అందజేశారు. ఆలయ ఏఇఒ దేవరాజులుకు దాతలు అందజేశారు. వీటిని ఆలయ పరాకామణి విభాగంలో వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్ట్

- రాంబిల్లిలో రెన్యువబుల్ విప్లవం
- రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్
- 2,100 మందికి ఉపాధి కల్పించేలా ఎనర్జీ ప్లాంట్
- నేడు సిఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన



విజయవాడ ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: పారిశ్రామిక రంగంలో అనకాపల్లి జిల్లా పేరు మారుమోగనుంది. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక వర్గాల్లో అనకాపల్లి జిల్లాపై జరిగిన చర్చ.. ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు రానుంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తిపై ఫోకస్ పెడుతున్న క్రమంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆ రంగానికి పైప్రయార్టీ ఇస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి సంస్థలకు పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలో రెన్యూవబుల్ రంగంలో భారీ పెట్టుబడులతో ఎనర్జీ ప్లాంట్ స్థాపించేందుకు ప్రముఖ రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ముందుకొచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలోని ప్రధాన సంస్థల్లో ఒకటిగా ఉన్న రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఇప్పటికే దేశంలో 19.2 గిగావాట్ల సామర్థ్యంతో వివిధ ప్రాంతాల్లో క్లీన్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రముఖ స్థానంలో ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీంట్లో భాగంగా ఆ ప్లాంట్‌కు భూమి పూజ గురువారం జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేయనున్నారు. మొత్తంగా రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయబోయే సంస్థకు భూమి పూజ చేయనుండటంతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడను న్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ.. సుమారు రూ.4,200 కోట్ల పెట్టుబడితే 6 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. దీంతో పాటు మరో రూ.1,200 కోట్ల వ్యయంతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి.

త్వరలో రాయలసీమలో మరో భారీ ప్లాంట్: రెన్యూ సంస్థ నిర్మించే సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2,100 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దీంతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించనున్నాయి. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీని భారీ ఎత్తున ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇంధన రంగం బలోపేతమైతే పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఏపీని రెన్యువబుల్ ఎనర్జీకి కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారు. గతేడాది నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్టనర్ సమ్మిట్‌కు హాజరైన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాష్ట్రంలో దశలవారీగా రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు పనులను ప్రారంభించనుండగా త్వరలోనే సుమారుగా రూ. 22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో ఒకదాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రక్రియ చేపట్టనుంది. 201419 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే 2015లో కళ్యాణదుర్గంలో విండ్ ప్రాజెక్ట్‌తో రాష్ట్రంలోకి రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ అడుగుపెట్టింది. 717 మెగావాట్ల విండ్, 60 మెగావాట్ల సోలార్ ఎనర్జీ సామర్థ్యంతో ఏపీలోని రెన్యూ ఎనర్జీ గ్లోబల్ ప్లాంట్లు ఇప్పటికే పని చేస్తున్నాయి.

ఉత్తరాంధ్రలో అభివృద్ధి జోరు... పెట్టుబడుల హోరు: కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రకు పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్, కాగ్నిజెంట్‌కు వంటి ప్రముఖ సంస్థలకు శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. టీసీఎస్ ఇప్పటికే కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ నెలలో అతిపెద్ద అంతర్జాతీయ పెట్టుబడి గూగుల్ సంస్థకు శంకుస్థాపన చేయనున్నారు. సాఫ్ట్ వేర్, ఎనర్జీ, స్టీల్, మెడ్ టెక్, ఫార్మా వంటి రంగాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అలాగే భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో అందుబాటులోకి రానుంది. మరోవైపు పర్యాటకంగా ఆధ్యాత్మికంగా కూడా ఉత్తరాంధ్రలో అభివృద్ధి పెద్ద ఎత్తున చోటు చేసుకుంటోంది.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు: గురువారం ఉదయం 09.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి [illegible] బయలుదేరి వెళతారు. 11.10 గంటలకు రెన్యూ గ్లోబల్ ఎనర్జీ సంస్థ శంకుస్థాపనలో కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్ర మాన్ని ముగించుకుని మధ్యాహ్నం 02.35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

నాదెండ్ల భాస్కరరావు మృతి రాష్ట్రానికి తీరని లోటు

- వైసిపి అధినేత జగన్ సంతాపం

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సంతాపం వైసిపి అధినేత జగన్ సంతాపం వ్యక్తం చేశారు. ఏపీ రాజకీయాల్లో నాదెండ్ల విశిష్ట స్థానమని కితాబు ఇచ్చారు. ఆయన రాజకీయ అనుభవం తరతరాలకు ఆదర్శమని వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్ను మూశారు. కొంత కాలం నుంచి వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి అధినేత జగన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఏపీ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావు విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రజాసేవలో ఆయన నిబద్ధత, రాజకీయ అనుభవం తరతరా లకు ఆదర్శమని, ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.

వేగవంతంగా అమరావతి పనులు

- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఖనిజాల తవ్వకం, సరఫరా కోసం

దరఖాస్తు చేసిన వారం రోజుల్లోనే అన్ని రకాల అనుమతులు

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతి పనులు వేగవంతంగా పూర్తి చేయించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిర్మాణాల కోసం ఉపయోగించే ఇసుక, కంకర, ఎర్రమట్టి తదితర ఖనిజాల సరఫరాకు పాలనాపరమైన అనుమతులు వేగంగా అందించాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. నిర్మాణ సంస్థలు ఆ ఖనిజాల తవ్వకం, సరఫరా కోసం దరఖాస్తుచేసిన తర్వాత గరిష్ఠంగా వారం రోజుల్లోనే అన్ని రకాల అనుమతులు ఇచ్చేలా నిబంధనలను సులభతరం చేస్తూ గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా ఉత్తర్వులు (జీఓ 84) జారీ చేశారు. గతంలో అంటే 2016-17లో ఖనిజాల అనుమతుల కోసం నిర్దేశించిన గడువు చాలా ఎక్కువగా ఉంది. ఇప్పటికీ ఆ ఉత్తర్వులే అమల్లో ఉండటం వల్ల అమరావతి నిర్మాణంలో పాలుపంచుకొంటున్న కంపెనీలు ఇసుక, కంకర, ఎర్రమట్టి తదితర వాటి కోసం దరఖాస్తు చేసుకుంటే అన్నిరకాల అనుమతులు, ఎన్‌ఓసిలు ఇవ్వడానికి కనీసం మూడు నుంచి ఐదు నెలల సమయం పడుతోంది. దీంతో సకాలంలో మెటీరియల్ అందక నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయి. దీన్ని గుర్తించి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. రాజధాని నిర్మాణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యమైన కంపెనీలు ఖనిజాల అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే వారం రోజుల్లోపు నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సందర్భాల్లో అధికారులకు సూచించారు. ఎర్రమట్టి, రోడ్‌మెటల్, ఇసుక, ఇతర ఖనిజాల తవ్వకం, రవాణా కోరుతూ నిర్మాణ సంస్థల నుంచి వచ్చే దరఖాస్తులను కనీసం 15 రోజుల్లోగా జిల్లా గనుల సహాయక అధికారి పరిశీలించే గడువు ఉండేది. దాన్ని 2 రోజులకే కుదించారు. మైనింగ్ దరఖాస్తు రాగానే, అది ఏ ప్రాంతం పరిధిలోకి వస్తుందో చూసి సంబంధిత తహశీల్దార్‌కు ఒక్క రోజులోనే పంపించాలి. నిరభ్యంతర పత్రం జారీకి అవసరమైన నివేదికను తహశీల్దార్ కేవలం3రోజుల్లోనే గనుల శాఖకు పంపించాలి. ఇంతకు ముందు 20 రోజుల గడువు ఉండేది. మైనింగ్ దరఖాస్తుపై సర్వే, తనిఖీ నివేదికను 3రోజుల్లో, డీఎంజీఓస్థాయిలో ప్రాసెసింగ్‌కు మరో మూడు రోజుల గడువు ఇచ్చారు. జిల్లా ఎడి, డిడి నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి 3 రోజుల్లోనే మైనింగ్‌కు సిఫారసు చేయాలి. ఆ తర్వాత మైనింగ్‌ప్లాన్‌ను వారం రోజుల్లోనే ఆమోదించాలి. ఇక రాష్ట్ర స్థాయిలో ఇచ్చే ఎన్‌ఓసీని 5 రోజుల్లో, మైనింగ్ ఆర్డర్‌ను 2 రోజుల్లోనే ఇవ్వాలని ప్రభుత్వం కొత్త గడువు నిర్దేశించింది. అంటే, ఏ స్థాయిలోనైనా దరఖాస్తులు వారం రోజుల్లోపే పూర్తి కావాలి. మండల, జిల్లా స్థాయిలో గరిష్ఠంగా మూడు రోజులకు మించి దరఖాస్తును అట్టిపెట్టుకోవద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ దిశగా గనుల శాఖ డైరెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. 2016-17లో ఖనిజాల అనుమతుల కోసం నిర్దేశించిన గడువు చాలా ఎక్కువగా ఉంది. ఇప్పటికీ ఆ ఉత్తర్వులే అమల్లో ఉండటం వల్ల అమరావతి నిర్మాణంలో పాలుపంచుకొంటున్న కంపెనీలు ఇసుక, కంకర, ఎర్రమట్టి తదితర వాటి కోసం దరఖాస్తు చేసుకుంటే అన్నిరకాల అనుమతులు, ఎన్‌ఓసీలు ఇవ్వడానికి కనీసం మూడు నుంచి ఐదు నెలల సమయం పడుతోంది. దీంతో సకాలంలో మెటీరియల్ అందక నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయి. దీన్ని గుర్తించి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. రాజధాని నిర్మాణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యమైన కంపెనీలు ఖనిజాల అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే వారం రోజుల్లోపు నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సందర్భాల్లో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ముఖేశ్‌కుమార్ మీనా రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి పలు అంశాలపై చర్చించారు. ఇందులో ఖనిజాల తవ్వకం, రవాణా అనుమ తుల్లో నెలకొంటున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. అనుమతులను సులభతరం చేసే అంశంపై గనుల శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి నూతన విధివిధానాలు రూపొందించారు.

పోలవరం గరిష్ట ఎత్తు 45.72 మీటర్లు

- 194.60 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం
- పిపిఎ అధికారిక ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో నెలకొన్న అనుమానాలకు తెరపడింది. ప్రాజెక్టును నిర్దేశిత పూర్తిస్థాయి ఎత్తయిన 45.72 మీటర్ల వద్దే నిర్మించనున్నట్లు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఎ) అధికారికంగా స్పష్టం చేసింది. దీంతో ప్రాజెక్టులో 194.60 టిఎంసిల నీటిని నిల్వ చేసేందుకు మార్గం సుగమమైంది. పిపిఎ తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ వివరాలను పొందుపరచడంతో ప్రాజెక్టు భవిష్యత్తుపై స్పష్టత వచ్చింది. ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి విఎల్ కాంతారావు ప్రాజెక్టును సందర్శించిన తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయన పర్యటనకు ముందు, ప్రాజెక్టును తొలి దశలో 41.15 మీటర్లకే పరిమితం చేస్తారన్న సమాచారం పిపిఎ వెబ్‌సైట్‌లో ఉండేది. అయితే, కాంతారావు పర్యటన అనంతరం ఆ వివరాలను సవరించి, గరిష్ఠ నీటిమట్టం వివరాలను చేర్చారు. ప్రాజెక్టు రెండో దశకు అవసరమైన అటవీ, పర్యావరణ అనుమతులు, భూసేకరణ, పునరావాసం వంటి అంశాలను కేంద్ర ప్రభుత్వమే పర్యవేక్షిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీతో రెండో దశ పనులకు కేంద్రం సిద్ధమవుతోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోవైపు, ప్రాజెక్టు తొలిదశ పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేయాలని జల వనరుల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే స్పిల్‌వే నిర్మాణం పూర్తవగా, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యాం పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే 10.13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు, కృష్ణా బేసిన్‌కు 80 టిఎంసిల నీటి తరలింపు, తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి వంటి ప్రయోజనాలు చేకూరనున్నాయి. అయితే, రెండో దశ పనులు ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారనున్నాయి. రెండో దశ కోసం సుమారు 86,000 నిర్వాసిత కుటుంబాలను తరలించాల్సి ఉండగా, భూసేకరణ, పునరావాసానికి రూ.28,561 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.

పిఎసి 1 సముదాయం... ఆస్థాన మండపాల ఆధునీకరణ

- శ్రీవారి సేవకు వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ నిపుణులు
- టిటిడి ఇఒ రవిచంద్ర

తిరుమల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో పాతబడిన యాత్రికుల వసతి సముదాయం-1తోబాటు ఆలయానికి ఎదురుగా ఉన్న ఆస్థానమండపం భవనాల ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేయాలని అన్నారు. భక్తుల నుండి అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవలను మరింత మెరుగుపరచాలని ఇఒ సూచించారు. అన్ని ఆలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టాలని తెలిపారు. టిటిడి పరిపాలన భవనంలో బుధవారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు వి.వీరబ్రహ్మం, డాక్టర్ ఎ.శరత్, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు తిరుమల, తిరుపతిలో మరింత మెరుగైన వసతి సదుపాయాలు కల్పించాలని ఇఒ రవిచంద్ర సూచించారు. ప్రస్తుత వసతి సదుపాయాలు సరిపోవడం లేదని, వాటిని విస్తరించేందుకు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా తిరుపతిలో వసతి సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో మాడవీధులు, ఆలయ పరిసరాలు, ముఖ్య ప్రదేశాల్లో నిరంతరం నీటి పిచికారీ చేయాలని ఆదేశించారు. తిరుమలలో నెయ్యి నిల్వ ట్యాంకులు, ముడి సరుకుల గోదాముల సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త గోదాములు నిర్మించాలని, పెండింగ్ వ్యర్థాలను త్వరగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్రీవారి సేవ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ఇతర ఆలయాలకు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సిపిఆర్ఒ డాక్టర్ రవికి సూచనలు చేశారు. భవిష్యత్తులో వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ నిపుణుల సేవలను వినియోగించుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ఇంకా టిటిడి కళ్యాణ మండపాల నిర్వహణ, ఎస్‌విబిసి, స్విమ్స్, ఎఫ్ఎంఎస్, వసతి గృహాలు, ఎస్ఎస్‌డి, ఎస్ఇడి, శ్రీవాణి దర్శనం టికెట్ల జారీ తదితర అంశాలపై లోతుగా చర్చించారు. ఈ సమావేశంలో టిటిడి సిఇ సత్యనారాయణ, అదనపు ఎఫ్.ఎ.సి.ఏ.ఒ రవిప్రసాద్, ఇంఛార్జి న్యాయాధికారి వెంకట సుబ్బానాయుడు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణదారులకు ఊరట

విఎల్‌టిపై 50శాతం రాయితీ

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఇళ్లు, భవనాలు నిర్మించు కోవాలనుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. నిర్మాణ సమయంలో ఖాళీ స్థలాలపై విధించే పన్ను (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్: విఎల్‌టి)ను 50శాతం తగ్గిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీల పరిధిలో అనుమతి పొందిన అన్ని నిర్మాణాలకు ఈ తగ్గింపు వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో ఏటా ప్రజలపై పడే రూ.30 కోట్ల ఆర్థిక భారం తగ్గనుంది. ఇళ్లు లేదా వాణిజ్య భవనాలు నిర్మించడానికి అన్ని రకాల అనుమతులు తీసుకున్నప్పటికీ, నిర్మాణ కాలంలో అధికారులు మళ్లీ ఖాళీ స్థలం పన్ను విధించడం ప్రజలకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజలతో పాటు రియల్ ఎస్టేట్ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఈ పన్నును సగానికి తగ్గించాలని నిర్ణయించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం భవన నిర్మాణానికి అనుమతి పొందిన రోజు నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసే వరకు లేదా అనుమతి గడువు ముగిసే వరకు (వీటిలో ఏది ముందైతే అది) ఈ 50 శాతం పన్ను తగ్గింపు వర్తిస్తుంది. అయితే, ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టే అక్రమ నిర్మాణాలకు ఈ తగ్గింపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పన్ను తగ్గింపునకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆమోదించింది. దానికి అనుగుణంగా ఇప్పుడు అధికారిక జీవోను విడుదల చేసింది. వాస్తవానికి వీఎల్‌టీ ద్వారా పట్టణ స్థానిక సంస్థలకు ఏటా సుమారు రూ.60 కోట్ల ఆదాయం సమకూరేది. తాజా తగ్గింపుతో ఈ ఆదాయం రూ.30 కోట్లకు పరిమితం కానుంది.

మూడేళ్ల కిందటి నోటిఫికేషన్‌పై ప్రేమెందుకో!?

- వైసిపి నేతల ధోరణితో టిటిడి బోర్డు రాజీపడిందా!?
- టిటిడిలో ఇంజనీరింగ్ పోస్టుల భర్తీపై వీడని అనుమానాలు
- సిఎం జోక్యం చేసుకోవాలని అభ్యర్థనలు

తిరుమల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎప్పటికప్పుడు కొత్త పంథాలో ఆలోచనలు ఉండాలని, వినూత్న విధానాలు అమలుకావాలని పదేపదే ముఖ్యమంత్రి చంద్రబాబు హితోక్తులు టిటిడి అధికారులకు చెవికెక్కడంలేదనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ప్రభుత్వాలు మారినపుడు నియామకమైన అధికారులు భక్తులకు మెరుగైన సేవలు,సౌకర్యాలు కల్పించేందుకు వినూత్నంగా ఉండాలని గతంలో సిఎం హెచ్చరించారు. అయినా టిటిడి అధికారుల్లో మాత్రం అలాంటివేమీ కనిపించడంలేదనే తెలుస్తోంది. ఎప్పుడో మూడు సంవత్సరాల క్రిందట 2023 నవంబర్ 23న టిటిడిలో ఇంజనీరింగ్ పోస్టులు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 56 టెక్నికల్ ఉద్యోగాలకు టిటిడి నోటిఫికేషన్ వెలువడించింది. ఇందులో 17 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 10 అసిస్టెంట్ ఇంజినీర్, 19 అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. అప్పటి వైసిపి ప్రభుత్వం, వైసిపి టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హయాంలో టిటిడి-99021(31), /33/ 2023- ఆర్ఇసిటిఎస్ ఎస్ఇసి-టిటిడి జిఒతో ఎలక్ట్రికల్ విభాగంలో హిందువులైన అభ్యర్థులతో నాలుగు ఎఇఇ పోస్టులు, 46 ఎఇఒ, టెక్నికల్ అసిస్టెంట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. అప్పట్లో ఈ పోస్టుల భర్తీలో ఏకంగా ఓ కాంట్రాక్టర్ తనదైన శైలిలో అభ్యర్థుల నుండి బేరం మాట్లాడుకుని రూ.50లక్షల వరకు నిర్ణయించి అమ్ముకోవ డానికి సిద్ధమయ్యారనే ఆరోపణలు వినిపించాయి. దీంతో అప్పటి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఈ ఉద్యోగాల భర్తీని నిలుపుదల చేశారు. ఆ తరువాత 2024 మేలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో టిడిపి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. అప్పటి నుండి గత మూడేళ్ళుగా ఇంజనీరింగ్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ చెత్తబుట్టలో చేరింది. ఇదే సందర్భంలో గత ఏడాది నవంబర్‌లో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమంలో కొందరు ఇంజనీరింగ్ అభ్యర్థులు పోస్టుల భర్తీగురించి అడిగారు. దీనిపై అప్పటి ఇఒ సింఘాల్ కూడా తమ అధికారులతో చర్చించి వివరాలు తెలియజేస్తామన్నారు. ఇలా పుణ్య కాలం గడచిపోవడంతో ఇప్పుడు మళ్ళీ 2023 నోటిఫి కేషన్‌తోనే ఆ ఎఇఇ పోస్టుల భర్తీకి, టెక్నికల్ అధికారులు, ఎఇల పోస్టుల భర్తీకి ప్రస్తుత టిటిడి బోర్డు, ఇఒ, అదనపు ఇఒ కూడా సుముఖంగానే ఉన్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ నోటిఫికేషన్‌కు గడువు ముగియడం, 2023లో తయారుచేసిన ప్రశ్నాపత్రం కూడా లీకైందనేది టిటిడిలో పెద్ద దుమారంగా మారింది. ఈ సమయంలో పాత నోటిఫికేషన్‌తోనే ఓ కాంట్రాక్టర్ ఒత్తిడి మేరకు ఓ అధికారి తెరవెనుక రాజకీయంతో వైసిపికి వీరవిధేయులైన వాళ్ళు చెప్పినట్లు తాజా బోర్డు, టిటిడి ఇఒ కూడా సుముఖంగా ఉండటం వెనుక మతలబు ఏంటనేది అర్థంకావడం లేదు. పైగా 2025లో జోనల్ వారీగా విభజన చేయడంతో తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాల భర్తీ జోన్ ప్రకారం చేపడితే రాయలసీమ వాసులకు న్యాయం జరుగుతుందనేది టిటిడి వర్గాల వాదన.

పాత నోటిఫికేషన్ రద్దుకు డిమాండ్: 2023లో భూమన కరుణాకర్ రెడ్డి ఛైర్మన్ గాఉన్న సమయంలో నిర్వహించాల్సిన ఇంజినీర్ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్‌కు ఇప్పుడు ఛైర్మన్ బి ఆర్ నాయుడు ప్రయత్నించడం విమర్శలకు తావిస్తోంది. దీని వల్ల రాయలసీమ ప్రాంత నిరుద్యోగులు నష్ట పోయే అవకాశాలు ఉన్నాయని పలువురు ఉద్యోగులు అంటున్నారు. 2023 నవంబర్ 23న టిటిడి నోటిఫికేషన్ తరువాత ఆగిపోయింది. రాష్ట్ర స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించారు. అయితే కొంత మంది ముందుగానే ఉద్యోగార్థుల పోస్టుకు రూ.50 లక్షలు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు అదే నోటిఫికేషన్‌పై 2023 దరఖాస్తుదారులకు రానున్న మే 10వ తేదీన రాత పరీక్షలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పాత నోటిఫికేషన్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తే జోన్ వైస్ పోస్ట్ భర్తీకి విఘాతం కలుగుతోంది. దీనివల్ల రాయలసీమ, తిరుపతి జిల్లాకు చాలా నష్టం కలుగుతుంది. టిటిడిలోని కొందరు కోస్తా అధికారులు తెలివిగా ఎపి మొత్తం ఒకేలా అవకాశం కల్పిస్తున్నారని అంటున్నారు. అలా అయితే దేశవ్యాప్తంగా కూడా ఇవ్వాలి అంటూ కొందరు కొత్త వాదన వినిపిస్తున్నారు. ఇప్పటి పరిస్థితుల్లో పాత నోటిఫికేషన్ రద్దు చేసి ప్రభుత్వ కొత్త జిఒ ప్రకారం లోకల్ రిజర్వేషన్ అమలు చేస్తూ కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం జోన్ వైస్ ఇస్తే రాయలసీమకు, ముఖ్యంగా తిరుపతి వాసులకు అందరితో బాటు 2024, 2025 సంవత్సరం పాస్ అయిన బిటెక్ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అంటున్నారు. 2023లో ప్రిపేర్ చేసిన ప్రశ్న పత్రం ఇచ్చి, అప్పుడు అప్లై చేసిన వాళ్ళకే అవకాశం ఇవ్వడం పారదర్శకతకు తూట్లు పొడిచినట్టే అంటున్నారు. కాబట్టి జోనల్ వ్యవస్థ ఆధారంగా 2023, 2024, 2025లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి పెట్టాలని నిరుద్యోగ ఇంజనీర్లు కోరుతున్నారు.

23-4Pg7exHMNWJQE.qxd:23-4Pg7exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1

మంచి సమాజం కోసం పోరాటం చేద్దాం

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు హరినాథరెడ్డి

తిరుపతి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: మానవ జాతిపై దోపిడి, పీడన లేని మంచి సమాజం కోసం పోరాటం చేద్దామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పుట్టా హరినాథరెడ్డి పిలుపు నిచ్చారు. తిరుపతి నగరం బైరాగిపట్టెడలో గంధమనేని శివయ్య భవన్ లో బుధవారం ప్రపంచ విప్లవ వీరుడు, సోవియట్ యూనియన్ స్థాపకుడు కామ్రేడ్ వ్లాదిమిర్ లెనిన్ 156వ జయంతి వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంచి సమాజం లెనిన్ పోరాటం చేసి సఫలీకృతుడయ్యారన్నారు. కారల్ మార్క్ సిద్ధాంతంతో పోరాటం చేసి సోవియట్ రష్యాలో కార్మిక రాజ్యం ఏర్పాటు చేశాడన్నారు. దాదాపు 70ఏళ్లు పాటు సోవియట్ రష్యాలో కమ్యూనిస్టులు పాలన చేశారన్నారు. ప్రపంచంలోనే 1/3వంతు భూభాగాన్ని కమ్యూనిస్టులు పాలన చేయడానికి లెనిన్ బాటలు వేశారన్నారు. సోవియట్ యూనియన్ ఉన్నపుడు అభివృద్ధి చెందుతున్న దేశాలకు అన్ని రకాలుగా చేయూత నిచ్చిందన్నారు. సోవియట్ యూనియన్ పతనం తరువాత అగ్ర రాజ్యమైన అమెరికా ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తోందన్నారు. ఐక్య రాజ్య సమితి నిబంధనలను సైతం అమెరికా తుంగలో తొక్కుతోందన్నారు. ఇరాన్‌పై యుద్ధం ప్రకటించి ప్రపంచ ప్రజలందరూ ఇబ్బందులు పడటానికి అమెరికా కారణమవుతోందన్నారు. ఈ యుద్ధం కారణంగా పెట్రో ఉత్పత్తుల సంక్షోభం ఏర్పడుతోందన్నారు. మన దేశంలో కూడా ఎన్నికల తరువాత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగే విధంగా సంకేతాలు వస్తున్నాయని హరినాథరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, సహాయ కార్యదర్శి బండి చలపతి, ప్రజా సంఘాల నాయకులు నదియా, పద్మనాభ రెడ్డి, ఎన్‌డి రవి, గోవిందస్వామి, ఉదయ్, నాగరాజు, బలరాం, మహేంద్ర, మంజుల, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులు నిజమే

● మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో లైంగిక వేధింపులు నిజమేనని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పష్టం చేసారు. బాధితుల సాక్ష్యాలు, కథనాలు వారి ఆరోపణలకు బలం చేకూర్చాయని స్పష్టం చేసారు. ఈ విషయంలో నిందితులపైన, బాధితుల ఫిర్యాదులపై స్పందించని వైద్య కళాశాల అధికార యంత్రాంగంపైన విచారణ జరుపుతామన్నారు. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలకు వచ్చారు. విద్యార్థినులపై ఫ్యాకల్టీ లైంగిక వేధింపులంటూ మహిళా కమిషన్‌కు మెయిల్ వచ్చిందని, ఫిర్యాదుపై విచారణకు వచ్చినట్లు ఆమె తెలిపారు. విద్యార్థినులతో మాట్లాడి వివరాలు సేకరించామని రాయపాటి శైలజ వివరించారు. కళాశాలలోని అంతర్గత కమిటీ ఇప్పటికే విచారణ జరిపిందని అందులో అంతా బాగున్నట్లు చూపించారని, కానీ విద్యార్థినులతో మాట్లాడితే లైంగిక వేధింపులు నిజమే అని నిర్ధరణ అయ్యిందని శైలజ వెల్లడించారు.

బాలికల కళాశాల ప్రాంగణంలో కోఎడ్యుకేషన్ కళాశాల

హైకోర్టు అసంతృప్తి

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: బాలికల కళాశాల ప్రాంగణంలో కోఎడ్యుకేషన్ కళాశాల ఏర్పాటు చేయడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. 50 సెంట్ల స్థలంలో కళాశాల ఎలా నిర్మిస్తారని ప్రశ్నించింది. విద్యాశాఖ అధికారుల తీరును తప్పుపట్టింది. యథాతథ స్థితిని పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. నంద్యాల అర్బన్ మండలం మూలసాగరంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన భూమిలో ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కొంతభూమిని కేటాయించడంపై న్యాయస్థానం తప్పుపట్టింది. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉర్దూ జూనియర్ కళాశాల నిర్మించడాన్ని సవాల్ చేస్తూ నంద్యాలకు చెందిన హిందూ దేవాలయ పరిరక్షణ సమితి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. ఈ వ్యాజ్యంపై ప్రదాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ జరిపింది.

జగన్.. ఇకనైనా విచిత్రమైన ఆలోచనలు మానేయాలి: మంత్రి సవిత

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: వైసిపి నేత ప్రభుత్వంపై కు విమర్శలు మానుకోవాలని మంత్రి సవిత హితవు చెప్పారు. ఆమె మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో జగన్‌పై తీవ్రమైన ఆరోపణలు చేసారు. దోచుకోవడం, దాచుకోవడమే జగన్‌కు తెలిసిన పనులని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ గుర్తు ఫ్యాన్ కాదు, గొడ్డలిగా మారుతోందని మంత్రి విమర్శించారు. కుర్చీ కోసం, అధికారం కోసం సొంతవాళ్లనైనా బలి తీసుకుంటారని, హత్యకు గురైన పెద్దదస్తగిరి భార్య కూడా చాలా బాధ పడుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో నమ్మకంతో జగన్ ఏ అరాచకం చేయమంటే అదే చేశామని, జగన్‌కు దోచిపెడితే నా భర్త శవాన్ని గిఫ్ట్‌గా పంపించారని పెద్దదస్తగిరి భార్య బాధపడుతోందని మంత్రి విచారం వ్యక్తం చేశారు. ఇకనైనా సైకో ఆలోచనలు మానేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి సవిత కోరారు. కులాలు, ప్రాంతాల మధ్య శవరాజకీయాలు చేయడం మంచిది కాదని, పెద్దదస్తగిరి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదో జగన్ చెప్పాలని, శవరాజకీయాలు చేయడం జగన్‌కు అలవాటే అని మంత్రి మండిపడ్డారు.

హజ్‌యాత్రికుల లగేజీ కష్టాలు

గన్నవరం (కృష్ణా), ఏప్రిల్ 22 ప్రభాత వార్త: విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్‌యాత్రకు వెళ్ళిన హజ్ యాత్రీకులకు లగేజీ కష్టాలు ఎదురయ్యాయి. గన్నవరం విమానాశ్రయం నుండి ఈనెల 18, 19 తేదీల్లో మొత్తం 337 మంది హజ్‌యాత్రకు బయలుదేరి వెళ్ళారు. ఎయిర్‌లైన్స్ అధికారుల సమన్వయ లోపం వల్ల 19వతేదీ విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి ప్రత్యేక విమానంలో సాదీకి వెళ్ళిన యాత్రీకులకు చెందిన 289 లగేజీ బ్యాగులు ఎంబార్కేషన్ పాయింట్‌లోనే ఉండిపోయాయి. ఇక్కడి నుండి సాదీవెళ్ళి దాదాపు నాలుగురోజులు గడచినా లగేజీ అందకపోవటంతో యాత్రీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యాత్రీకుల లగేజీ కష్టాలపై హజ్‌కమిటీసభ్యులు మీర్జా అబిద్‌హుస్సేన్‌బేగ్ వివరణ ఇస్తూ లగేజీ ఇక్కడే ఉండిపోయినట్లు గుర్తించి వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టామని కేంద్రమ ం త్రులు కిరణ్‌రిజుజు, రామ్మోహన్‌నాయుడులతో మాట్లాడి కలకత్తా నుండి లగేజీని మదీనాకు పంపించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. లగేజీకి భీమా చేయించటంతోపాటు రెండు కంటేయినర్‌లలో లోడు చేసి కోల్‌కత్తాకు పంపించామన్నారు. లగేజీని 23వతేదీ మధ్యాహ్నం 2గంటలకు విమానంలో పంపిస్తున్నామని, రాత్రి 8గంటలకు మదీనా చేరుకునేలా ఏర్పాటు చేసామన్నారు. సమస్యకు కారణమైన ఎయిర్‌లైన్స్ పై చర్యలు తప్పవని హెచ్చరించారు.

గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని ఉక్కుపాదంతో అణచివేయండి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్

అధికారులతో సమావేశమైన సిఎస్ సాయి ప్రసాద్

సచివాలయం, ఏప్రిల్ 22 ప్రభాత వార్త: సమాజానికి చేటు చేకూర్చే గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని రాష్ట్రంలో ఎట్టిపరిస్థితుల్లోను ఉక్కుపాదంతో అణచివేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు. బుధవారం సచివాలయంలో నార్కొటిక్స్ కోఆర్డినేషన్- 2026 ఏడాదికి మొదటి త్రైమాసిక సమావేశం జరిగింది. సమాజానికి చేటుగా పరిణమిస్తున్న గంజాయి ఇతర మత్తు పదార్థాల సేవనాన్ని పూర్తి స్థాయిలో నివారించాల్సిన అవసరం ఉందని ఆదిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈగల్ చీఫ్ రవి కృష్ణను ఆదేశించారు. గంజాయి డ్రగ్స్ ఒక శాఖో రెండు శాఖలకో సంబంధించిన కాదని ఇదొక సామాజిక సమస్య అని కావున వీటి నియంత్రణ విష యంలో అత్యంత కఠినంగా వ్యవ హరించ గలిగితేనే వీటిని పూర్తి స్థాయిలో నివారించ గలుగుతామ న్నారు. అందువల్ల అన్ని శాఖలు ఈ విషయంలో మరింత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. వీటి బారి నుండి సమాజాన్ని మన పిల్లలను కాపాడు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. గంజాయి సాగు, రవాణా నియంత్రణపై సమ న్వయం చేసుకునేందుకు వీలుగా ఒడిస్సా సీఎస్‌కు డిఓ లేఖ రాయ నున్నట్లు సీఎస్ సాయి ప్రసాద్ పేర్కొన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా వివిధ మత్తు పదార్థాలు అమ్మకాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎస్ సాయి ప్రసాద్ స్పష్టంచేశారు.

ఇందుకు సంబంధించి హోల్‌సేల్ డీలర్లు వివిధ డ్రగ్స్‌ను ఎంత మొత్తంలో కొనుగోలు చేసి రిటైల్ అమ్మకాలు చేస్తున్న వివరాలను డ్రగ్స్ రకం, బ్యాచ్ తదితర వివరాలను ముందు గానే ఆన్‌లైన్ ద్వారా ఈగల్ కార్యా లయానికి తెలియజేసేలా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఆవిధంగా చేయడం వల్ల ఎన్డీ ఎంఎ, కొకైన్ వంటి డ్రగ్స్ వినియోగాన్ని నియంత్రణ చేయవచ్చని సీఎస్ పేర్కొన్నారు.

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల సేవనంతో కలిగే అనర్థాలపై ప్రజల్లో ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఈగల్ చీఫ్ రవికృష్ణను సీఎస్ సాయిప్రసాద్ ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ డిఆర్ఐ డిడి సాహస్ సౌర్య, ఆర్‌పిఎఫ్ ఎస్డిఎస్సీ షణ్ముఖ వడివేల్, విశాఖపట్నం నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో జోనల్ డైరెక్టర్ ఫంకజ్ ద్వివేది పాల్గొనగా వర్చువల్‌గా డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, విశాఖ పట్నం ఐజి గోపినాథ్ జెట్టి, పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పటిష్ట ప్రణాళికలతో తాతయ్యగుంట గంగమ్మజాతర విజయవంతం చేద్దాం

● నిరంతరం నిఘాలో ఆలయం పరిసరాలు

● తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత పవిత్రమైన వేడుకగా వారంరోజులపాటు జరిగే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలను ప్రణాళికా బద్ధంగా విజయవంతం చేద్దామని తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సూచించారు. ఆలయంలోపల, పరిసరాల్లో సిసి కెమెరాలతో నిరంతరం పహారా వుంటుందన్నారు. మేనెల 5వతేదీ నుండి 12వరకు జరిగే తాతయ్యగుంట గంగమ్మజాతర మహోత్సవ వేడుకల భద్రత, భక్తుల క్యూలైన్లు ఏర్పాటు, అమ్మవారి దర్శనం తదితర వివరాలపై బుధవారం రాత్రి ఆలయం సందర్శించారు. తిరుపతి నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ శారదాదేవి, తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరచారి, డిఎస్పీ భక్తవత్సలం, సిఐ పివిఎస్ రామకిశోర్, ఆలయ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఇఒ జయకుమార్‌తో కలసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో దేవాలయ తనిఖీలు నిర్వహించి, భక్తులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటుచేస్తామని తెలిపారు. డ్రోన్ కెమెరాల సహాయంతో రద్దీ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా బందోబస్తు మార్పులు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.

వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కల్యాణం

● దుర్గమ్మవారికి 107.500 గ్రాముల బంగారు హారం

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆదిదంపతుల తనయుడు, దేవతల సేనాని అయిన సుబ్రహ్మణ్య స్వామివార్ల కల్యాణం వేడుకలను అర్చక స్వాములు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ చూడముచ్చటగా నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ రాధాకృష్ణ, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మవారికి 107.500 గ్రాముల బంగారు హారం: శ్రీ దుర్గమ్మవారికి మంగళవారం నిజామాబాద్‌కు చెందిన భక్తుడు తోడుపునూరి శ్రీనివాస్ 107.500 గ్రాముల బరువైన సుమారు రు.16లక్షల 30వేల విలువైన బంగారు లక్ష్మీ కాసుల హారాన్ని ఈ హారంలో పచ్చలు మరియు ఎరుపు రాళ్లు (కెంపులు) పొదిగి ఉన్నాయి.

ఇంద్రకీలాద్రి మాస్టర్ ప్లాన్ అమలుపై వేగవంతమైన అడుగులు: ఇంద్రకీలాద్రిని, పరమ పవిత్రమైన కృష్ణానదీతీరాన 'అంతర్జాతీయ ఆధ్యాత్మిక గమ్యస్థానంగా' తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ మహత్తర కార్యంలో భాగంగా, దేవస్థాన ఇఓ వీకే శీనా నాయక్ బుధవారం దేవస్థాన ఇంజినీరింగ్ అధికారులు, బెంగళూరుకు చెందిన ఎన్ఐఆర్ఎం, విజయవాడ ఎస్‌పిఎ ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా నదీ తీరంతో ఆధ్యాత్మిక అనుసంధానం కలిగేలా వ్యూ పాయింట్లు, ధ్యాన కేంద్రాలను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయనున్నారు. ఇంద్రకీలాద్రి చరిత్రలో మైలురాయిగా నిలిచే పాశుపతాలయం నిర్మాణానికి అవసరమైన భూగర్భ పటిష్టతపై ఎన్ఐఆర్ఎం శాస్త్రవేత్తలు ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. విశాలమైన క్యూ కాంప్లెక్స్‌లు, రెండవ ఘాట్ రోడ్ నిర్మాణం ద్వారా సాఫీగా దర్శనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు పార్కింగ్ కోసం అందుబాటులో ఉన్న స్థలాన్ని గరిష్టంగా వినియోగించుకునేలా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. భక్తుల రద్దీని నియంత్రిం చేందుకు అత్యంత కీలకమైన రెండవ ఘాట్ రోడ్ నిర్మాణానికి సంబంధించి సాంకేతిక అంశాలపై ఆయా అధికారులతో చర్చించారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న సుందరీకరణ పనులు, ఎస్‌పిఎ వారు అందించే ప్లాన్స్‌ను సమన్వయం చేసుకుంటూ ఇంద్రకీలాద్రిని అత్యంత సుందరమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో దేవస్థానం ఈఈ కోటేశ్వరరావు, రమాదేవి, డీఈ రవీంద్రనాథ్ ఠాగూర్, ఇతర సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

రబీ ధాన్యం పూర్తిగా కొనుగోలు: ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: రబీలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం పౌరసరఫరాలసంస్థ ఆధ్వర్యంలో పూర్తిగా కొనుగోలు చేస్తుందని, ఈవిషయంలో రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం విసన్నపేట మండలం చంద్రుపట్ల గ్రామంలోని రైతుసేవా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసారు. ఈసందర్భంగా ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రబీలో ఇప్పటి వరకు 135 రైతుసేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 74కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని, వీటి ద్వారా 25,808 మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించామని తెలిపారు. 10.75లక్షల గోనెసంచులు అందుబాటులో ఉంచామన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఏవిధమైన ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో ఇబ్బందులపై ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 7గంటల నుండి రాత్రి 8గంటలలోపు 9154970454కు సమస్యలపై సమాచారం అందించాలని రైతులకు సూచించారు.

అన్నార్తుల ఆకలితీర్చటం పవిత్రకార్యం: అన్నార్తుల ఆకలితీర్చటం పవిత్రకార్యమని, ఇళ్ళలో జరిగే శుభకార్యాలను పురస్కరించుకుని అన్నక్యాంటిన్‌లకు విరాళం ఇవ్వాలని ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. బుధవారం తిరువూరులోని అన్నక్యాంటిన్‌ను సందర్శించిన ఆయన క్యాంటిన్‌లో పేదలతో కలిసి భోజనం చేసారు. అన్నక్యాంటిన్‌లో ఒకరోజుపూర్తిగా అల్పాహారానికి రూ.7,700, మధ్యాహ్న భోజనానికి రూ.13,600, రాత్రి భోజనానికి రూ.8,500 ఖర్చుఅవుతుందని ఒక్కో అన్నక్యాంటిన్‌లో ఒకరోజు పూర్తిగా అహారం అందించేందుకు రూ.29,800లు ఖర్చుఅవుతుందని కలెక్టర్ వివరించారు. దాతలు ముందుకు వచ్చి అన్నక్యాంటిన్‌కు విరాళం ఇవ్వాలని కోరారు.

ఇరిగేషన్ ఈఈ గంగయ్య సరెండర్: ఎన్‌టిఆర్‌జిల్లా ఇరిగేషన్ ఈఈ(స్పెషల్ డివిజన్) గంగయ్యపు ప్రభుత్వానికి సరెండర్ చేయాలని నిర్ణయించినట్లు కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. జిల్లాలో నీటిసంరక్షణ కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని, వీటి అమలులో గంగయ్య క్రమశిక్షణా లోపంతో పాటు, నిర ్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించామన్నారు. దీంతో ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేదిలేదని హెచ్చరించారు.

తల్లి సొమ్మును బెట్టింగులో పోగొట్టిన కొడుకు

గుంటూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: తల్లి కష్టపడి సంపాదించిన సొమ్మును ఓ కొడుకు క్రికెట్ బెట్టింగుల్లో పెట్టి పోగొట్టాడు. తల్లి బ్యాంకులో దాచుకున్న రూ. 3 లక్షలు పోగొట్టిన ఓ మైనర్ కొడుకు అదృశ్యమైన ఘటన మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మాచర్ల పట్టణానికి చెందిన ఓ కుటుంబం కొన్నేళ్లుగా గుంటూరులో నివాసం ఉంటుంది. తండ్రి చనిపోవడంతో కుటుంబ బాధ్యత తల్లిపై పడింది. వీరికీ ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేశాడు. కొన్నేళ్లుగా ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నాడు. ఈక్రమంలో తల్లి ఖాతాలోని రూ.3 లక్షలు బెట్టింగ్లో పెట్టి నష్టపోయాడు. నెలరోజుల కిందట పెద్ద కుమారుడితో కలిసి తల్లి బ్యాంకుకు వెళ్లి ఖాతా పరిశీలించగా డబ్బులు లేవని తెలిసింది. మంగళవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన చిన్నకుమారుడు కనిపించకుండా పోయాడు. ఫోన్ స్విచ్చాఫ్ రావడంతో కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.

డిజిపి కార్యాలయ సిబ్బంది విధుల నిర్వాణకు

బిజినెస్ రూల్స్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: డిజిపి కార్యాలయంలో పనిచేసే సిబ్బంది విధుల నిర్వ హణ, సర్వీసు నిబంధనలపై స్పష్టతనిచ్చే బిజినెస్ రూల్స్ అండ్ జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్ పేరిట కొత్తగా రూపొందించిన హ్యాండ్ బుక్‌ను డిజిపి శివధర్ రెడ్డి బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ హ్యాండ్ బుక్ పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా వుంటుందని, మార్గ దర్శకంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల పోలీసు విభా గాలకు చెందిన ఫైళ్లను పరిశీలించే సమయంలో పాటించాల్సిన విధి, విధా నాలు ఈ హ్యాండ్ బుక్‌లో పొందు పరచడం జరిగిందని డిజిపి తెలిపారు. గతంలో తాను పర్సనల్ విభాగం అదనపు డిజిగా పనిచేసిన స మయంలో ఈ హ్యాండ్ బుక్ గురించి చర్చించానని, అందుకు అనుగుణంగానే సర్వీస్ రూల్ రివిజన్ కమిటీ ఛైర్మన్ వై.గంగాధర్ సహా మరికొందరు అధి కారులతో సంప్రదించి హ్యాండ్ బుక్‌ను రూపొం దించి, అందులో నియమాల గురించి వివరంగా చెప్పడం జరిగిందని డిజిపి తెలిపారు. నూతనంగా వెలువడుతున్న జిఓలు, మారు తున్న విధానాలకు అనుగుణంగా సిబ్బందికి అర్థమయ్యేలా ఈ హ్యాండ్ బుక్‌ను తీర్చిదిద్దిన కమిటీ సభ్యులను ఆ యన అభినందించారు. సర్వీస్ రూల్ రివిజన్ కమిటీ ఛైర్మన్ వై.గంగాధర్ మాట్లాడుతూ సర్వీస్ నిబంధనలపై క్షేత్రస్థాయిలో ఉద్యోగుల నుంచి సేకరించిన సమాచారం, ఎదు ర్కొంటున్న విషయాలపై పరిగణలోకి తీసుకుని ఈ హ్యాండ్‌బుక్‌ను తయారు చేసినట్లు తెలిపారు.

బిజినెస్ రూల్స్ హ్యాండ్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న డిజిపి శివధర్ రెడ్డి, చిత్రంలో సర్వీస్ రూల్ రివిజన్ కమిటీ ఛైర్మన్ వై.గంగాధర్, అదనపు డిజి స్వాతి లక్రా, ఐజి గజారావు భూపాల్ తదితరులు

దేశ అంతర్గత భద్రతలో సిఆర్‌పిఎఫ్ కీలక పాత్ర

● దేశంలో అతిపెద్ద పారామిలటరీ సంస్థ సిఆర్‌పిఎఫ్ ● ధైర్యం, నిజాయితీ, త్యాగం, సమర్పణకు ప్రతీక

● హర్యానా గురుగ్రాం సిఆర్‌పిఎఫ్ స్నాతకోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: దేశ అంతర్గత భద్రతలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నక్సలిజం, ఉగ్రవాద నిర్మూలనలో సిఆర్‌పిఎఫ్ జవాన్లు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.

ధైర్యం, నిజాయితీ, త్యాగం, సమర్పణకు సిఆర్‌పిఎఫ్ ప్రతీకగా నిలిచిందన్నారు. మానవతా సాయం అందించడంలోనూ సిఆర్‌పిఎఫ్ ముందంజలో ఉండటం ప్రశంసనీయమని కొనియాడారు.

బుధవారం ఉదయం హర్యానాలోని గురుగ్రాం సిఆర్‌పిఎఫ్ అకాడమీలో జరిగిన 56వ బ్యాచ్ గెజిటెడ్ అధికారుల స్నాతకోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్, అకాడమీ డైరెక్టర్ అమిత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. తొలుత అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి అంజలి ఘటించిన కేంద్ర మంత్రి అనంతరం స్నాతకోత్సవ వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా సిఆర్‌పిఎఫ్ పోలీసులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు.

సిఆర్‌పిఎఫ్ 56వ బ్యాచ్ శిక్షణార్థి అధికారుల స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ అద్భుతమైన స్నాతకోత్సవ పరేడ్ సిఆర్‌పిఎఫ్ అత్యున్నత స్థాయి క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తోంది. పరేడ్‌లో పాల్గొన్న అధికారులు 52 వారాల కఠిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని విధులకు సిద్ధమవడంవ సంతోషం. మాతృభూమికి సేవ చేయడానికి తమను తాము అంకితం చేసుకోవడం కంటే గొప్ప కర్తవ్యం మరొకటి లేదు. దేశసేవ అనే పవిత్ర ప్రతిజ్ఞే అత్యున్నత కర్తవ్య నిబద్ధతకు సంకేతం, ఇది ఏ పౌరుడైనా తన దేశం కోసం తీసుకోగలిగే అత్యుత్తమ ప్రతిజ్ఞ. దేశసేవలో సమర్పణ, నిబద్ధత, త్యాగం అంతర్భాగాలుగా ఉంటాయి.

ఉగ్రవాదానికి భారత్ తలవంచదు

వారి హేయమైన కుట్రలు సఫలం కావు: ప్రధాని మోడీ స్పష్టీకరణ

పహల్గామ్ దాడి మృతులకు నివాళి

ఆ బాధను మరచిపోలేదు: అమిత్ షా

ఆ గాయాలు ఇంకా మానలేదు: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: భారతదేశం ఏ విధమైన ఉగ్రవాదానికి తలవంచదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టం చేశారు. ఉగ్రవాదుల హేయమైన కుట్రలు ఎప్పటికీ సఫలం కావని పేర్కొన్నారు. గత ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కర్‌ఎతైబా ఉగ్రవాద సంస్థ దాడి చేసింది. ఈ దాడిలో భారతదేశం నలుమూలల నుండి వచ్చిన పర్యాటకులతో సహా 26 మంది అమాయక ప్రజలు మరణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి సరిగ్గా ఏడాది పూర్తైన సందర్భంగా బుధవారం ఆ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

'పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజలను స్మరించుకుంటున్నా. మన ప్రజలను కోల్పోయిన దుఃఖం, బాధ ఇప్పటికీ ప్రతి భారతీయుడి హృదయంలో నిలిచి ఉన్నాయి. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువు, దానిపై పోరాడి ఓడించడానికి మనం ఐక్యంగా నిలబడాలి. ఉగ్రవాదం పట్ల, దానికి ఆశ్రయం ఇచ్చేవారి పట్ల భారత్ ఏమాత్రం ఉపేక్షించదు' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజలకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళి అర్పించారు. '2025 ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై పిరికిపంద ఉగ్రదాడి జరిగింది. ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజలను స్మరించుకుంటూ, వారికి నా హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నా. అలాగే, మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతున్నా. మన దేశంపై పడిన ఆ గాయాలను మేం ఎప్పటికీ మరచిపోలేం. దశాబ్ద కాలంగా భారత్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొంది. కానీ మన ప్రజలకు హాని కలిగించడానికి కానీ, లేదా మన ఐక్యతను దెబ్బతీయడానికి కానీ చేసే ఏ ప్రయత్నాన్నైనా మనం అత్యంత బలంతో, స్పష్టతతో ఎదుర్కొంటామని దృఢమైన చర్యల ద్వారా మేం నిరూపించాం' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. **దేశ వ్యతిరేక చర్యలకు గట్టి బదులిస్తాం: ఇండియన్ ఆర్మీ :** దేశానికి వ్యతిరేకంగా జరిగే ఎలాంటి చర్య లకైనా గట్టి బదులిస్తామని భారత సైన్యం హెచ్చ రించింది. ఉగ్రవాదులు సరిహద్దులు దాటవద్దని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను గుర్తుచేసుకుంటూ ఆర్మీ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

తెరచుకున్న కేదార్‌నాథ్ ఆలయం

డెహ్రాడూన్; ఏప్రిల్ 22: ఆధ్యాత్మిక లోకానికి ప్రస్తుతం ఒక పవిత్ర ఘట్టం ఆవిష్కృతమైంది. ఉత్తరాఖండ్‌లోని అత్యంత పవిత్రమైన కేదార్‌నాథ్ ధామం తలుపులు బుధవారం భక్తుల దర్శనార్థం తెరచుకున్నాయి. మంచు కొండల నడుమ కొలువైన కేదార్‌నాథ్ ఆలయం ఉదయం 8 గంటలకు వైభవంగా తెరుచుకుంది. వేదమంత్రోచ్ఛారణలు, మేళతాళాల మధ్య సుమారు 51క్వింటాళ్ల పూలతో అందంగా అలంకరించిన ఈ పుణ్యక్షేత్రం భక్తులకు స్వాగతం పలికింది. స్వామి వారి సందర్శనార్థ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. మరోవైపు, రేపు విష్ణుమూర్తి నివాసమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకోనున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీఎక్స్ వేదికగా భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశాన్ని ఇచ్చారు. చార్‌ధామ్ యాత్ర మన దేశ విశ్వాసానికి, ఐక్యతకు మరియు సుసంపన్నమైన సంప్రదాయాలకు దివ్య ఉత్సవం వంటిదని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరి యాత్ర సుఖమయంగా సాగాలని, బాబా కేదార్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ప్రియుడికోసం భర్తనే చంపే కుట్రచేసిన భార్య

వదోదర, ఏప్రిల్ 22: ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తనే కడతేర్చాలని ఓ భార్య పన్నిన పన్నాగం గుజరాత్‌లోని వడోదర పోలీసుల దర్యాప్తులో బట్టబయలైంది. వడోదరలోని ఛానీ ప్రాంతానికి చెందిన పాన్ పార్లర్ యజమాని గిరీశ్ పటేల్‌ను ఏప్రిల్ 15న కొందరు దుండగులు కిడ్నాప్ చేశారు. ఛానీసోఖ్డా రోడ్డుపై కారులో బలవంతంగా ఎక్కించుకుని, కత్తితో బెదిరించి, సోజిత్ర సమీపంలోని కాలువలో పడేశారు. గిరీశ్ చనిపోయాడని భావించిన నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అయితే, కాలువలోని ఓ నిర్మాణాన్ని పట్టుకుని సుమారు మూడు గంటల పాటు గిరీశ్ ప్రాణాలతో పోరాడాడు. మరుసటి రోజు ఉదయం సురక్షితంగా బయటపడ్డాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, తొలుత ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో గిరీశ్ భార్య ఫాల్గుణి పటేల్ పాత్ర ఉన్నట్లు తేలింది. ఖేడా ప్రాంతానికి చెందిన సెలూన్ యజమాని కౌశిక్ శర్మతో ఫాల్గుణికి వివాహేతర సంబంధం ఉందని, తమ బంధానికి అడ్డుగా ఉన్న గిరీశ్‌ను చంపేందుకు ఇద్దరూ కలిసి కుట్ర పన్నారని పోలీసులు వెల్లడించారు. కౌశిక్ శర్మ ఈ హత్య కోసం నరేంద్ర అలియాస్ నికుల్ గోస్వామి అనే కిరాయి హంతకుడికి రూ.35వేల సుపారీ ఇచ్చాడు. ఘటనకు రెండు రోజుల ముందు ఫాల్గుణి, కౌశిక్ మధ్య 100కు పైగా ఫోన్ కాల్స్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు.పస్తుతం నిందితులందరినీ జ్యుడీషియల్ కస్టడీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమెరికా మహిళా టూరిస్టుపై హోంస్టేలో లైంగికదాడి

కొడగు, ఏప్రిల్ 22: కర్ణాటకలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కొడగు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అమెరికాలోని వాషింగ్టన్‌కు చెందిన ఓ మహిళా టూరిస్ట్‌పై హోంస్టేలో అత్యాచారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి హోంస్టే యజమాని, అక్కడ పనిచేసే ఓ సిబ్బందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు ఝార్ఖండ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న యజ మాని, ఆమెకు సహాయం చేయకపోగా నేరాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేశాడు. మూడు రోజుల పాటు బాధితురాలిని నిర్బంధించి, ఆమె ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఎవరికీ ఫిర్యాదు చేయవద్దని బెదిరించాడు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధితురాలు మైసూరు చేరుకుని, అమెరికా అధికారులను సంప్రదించింది. యూఎస్ ఎంబసీ ద్వారా విషయం తెలుసుకున్న కర్ణాటక పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఈ ఘటనను కొడగు జిల్లా ఎస్పీ ధ్రువీకరించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామని, వారికి మే 3 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారని ఆయన తెలిపారు.

రూ.3వేలు తీసుకుని ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన స్థానికులు

కాల్పులు జరుపుతున్న సమాచారం తెలిసినా పోలీసులకు చేరవేయని వైనం

చివరకు ఎన్ఐఎ దర్యాప్తులో వెల్లడి... ఆపై అరెస్టు

శ్రీనగర్; ఏప్రిల్ 22: పహల్గాంలో ఉగ్ర దాడి ఘటనలో ఎన్ఐఎ దర్యాప్తుకు సంబంధించి కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. ఆనాడు దాడికి పాల్పడిన ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులకు స్థానికులు ఇద్దరు ఆశ్రయం కల్పించారు. ఉగ్రవాదుల గురించి వారు పోలీసులకు చెప్పే అవకాశం ఉన్నా చెప్పకుండా రహస్యంగా ఉంచారని వెల్లడైంది. చెప్పకుండా ఉండటం కోసం వారు ఉగ్రవాదుల నుంచి రూ.3 వేల లంచం తీసుకున్నట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది. గత ఏడాది ఏప్రిల్ 22న ఉగ్రవాదుల దాడి జరిగింది. అంతకుముందు రోజు అంటే ఏప్రిల్ 21న రాత్రి 10.30 గంటల సమయంలో స్థానికులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్ వద్ద ముగ్గురు ఉగ్రవాదులు ఆశ్రయం పొందారు. ఆ సమయంలో వారి వద్ద ఆయుధాలు కనిపించాయి. ఉర్దూ, పంజాబీ కలగలిసిన భాష మాట్లాడారు. లష్కరే తయిబా అగ్ర కమాండర్, ప్రధాన నిందితుడు సాజిత్ జాట్ అలియాస్ అలీభాయ్ గురించి వారు మాట్లాడుకున్నారు. తమ ప్రాంతంలో దాడి జరగడం ఖాయమని వారి మాటల్ని బట్టి అర్థమైనా పోలీసులను అప్రమత్తం చేయకుండా మౌనంగా ఉండిపోయారని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఐదు గంటలపాటు వారి వద్ద ఆశ్రయం పొందిన ఆ ముగ్గురు ఉగ్రవాదులు అక్కడే తినేసి వెళ్లిపోయారు.అందుకోసం రూ.3 వేలు ఇచ్చారు. తర్వాత ఏప్రిల్ 22న దాడి జరగడానికి కొన్ని గంటల ముందు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఆ ఉగ్రవాదులు బైసరన్ లోయలోని ఒక కంచె వెనకాల దాక్కొన్నారు. ఆ విషయాన్ని పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌లు గుర్తించారు. అప్పుడు కూడా పోలీసులకుగానీ, స్థానిక టూరిస్ట్ ఆపరేటర్లకుగానీ వారు సమా చారం ఇవ్వలేదని వెల్లడైంది. ఆ ఇద్దరూ తమ గుర్రాలు ఎక్కడానికి పర్యాటకులు ఎవరైనా వస్తారా అని మాత్రమే చూసుకున్నారు. మధ్యా హ్నం ఒంటిగంటన్నర సమయంలో కొందరు రాగానే వారిని పహల్గాంలోని బైసరన్‌లోయకు తీసుకెళ్లారు. ఆ తర్వాత కొన్ని గంటలకు అక్కడ కాల్పుల మోత వినిపించడం, ఆవాతావరణ మంతా రక్తసిక్తమవడాన్ని చూశారు. ఆ తర్వాత తమకేం సంబంధం లేదన్నట్టుగా నిశ్శబ్దంగా అక్క డినుంచి జారుకున్నారని తెలిసింది. దర్యాప్తులో భాగంగా ఎన్ఐఏ ఆ ఇద్దరినీ గత ఏడాది జూన్ 22న అరెస్టు చేసింది. డిసెంబర్‌లో ఫైల్ చేసిన ఛార్జ్‌షీట్‌లో సాజిత్ జాట్ పేరుతోపాటు ఆ స్థానికుల పేర్లను చేర్చింది.

మాలేగావ్ పేలుళ్లకేసులో నలుగురు నిందితులపై కేసు కొట్టివేత

ముంబయి, ఏప్రిల్ 22: మాలేగావ్‌లో జరిగిన పేలుళ్ల ఘటనతో లింకున్న కేసులో నలుగురు నిందితులపై నమోదయిన అభియోగాలను కొట్టివేసింది. బాంబే హైకోర్టు బుధవారం ఆ కేసు నుంచి డిశ్చార్జ్ చేసింది. ఆ నలుగురిపై స్పెషల్ కోర్టు నమోదు చేసిన అభియోగాలను హైకోర్టు కొట్టివేసింది. చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేకర్, జస్టిస్ శ్యామ్ చందక్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. రాజేంద్ర చౌదరీ, ధాన్ సింగ్, మనోహర్ రామ్ సింగ్ నర్వారియా, లోకేశ్ శర్మలు దాఖలు చేసిన అప్పీళ్లను హైకోర్టు స్వీకరించింది. ఈ కేసులో కోర్టు ఆదేశాలకు చెందిన పూర్తి కాపీ ఇంకా అందాల్సి ఉన్నది. మాలేగావ్ పేలుళ్ల ఘటనలో నలుగురిపై ఐపీసీ, యూఏపీఏ సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. 2006 సెప్టెంబర్ 8వ తేదీన నాసిక్ జిల్లాలోని మాలేగావ్ పట్టణంలో నాలుగు చోట్ల బాంబు పేలుళ్ల చోటు చేసుకున్నాయి. శుక్రవారం ప్రార్థనలు ముగిసిన సమయంలో హామిదియా మజీద్, బడా ఖబరస్తాన్ ప్రాంతాల్లో పేలుళ్లు జరిగాయి. ముషావరత్ చౌక్ వద్ద కూడా పేలుడు జరిగింది. ఆ పేలుళ్లలో మొత్తం 31 మంది మృతిచెందగా, మరో 312 మంది గాయపడ్డారు. మహారాష్ట్ర ఏటీఎస్ పోలీసులు ఈ కేసును విచారించారు. ఈ కేసుతో లింకున్న 9 మంది ముస్లింలను అరెస్టు చేశారు. ఆ తర్వాత ఈ కేసును ఎన్ఐఏ తన ఆధీనంలోకి తీసుకున్నది. బ్లాస్ట్ వెనుక అతివాద తీవ్రవాదులు ఉన్నట్లు ఎన్ఐఏ ఆరోపించింది. దానిలో భాగంగా నలుగుర్ని అరెస్టు చేశారు.స్పెషల్ కోర్టు తన ఆదేశాల్లో 9 మంది ముస్లింలను కేసు నుంచి రిలీజ్ చేసింది. ఇక గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ నలుగురిపై అభియోగాలు నమోదు చేసింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ వాళ్లు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్ఐఏ తన దర్యాప్తులో తమపై ఎటువంటి ఆధారాలను చూపలేదని నిందితులు పేర్కొన్నారు.

అంగారక గ్రహంపై జీవకారక సేంద్రియ అణువుల గుర్తింపు

న్యూయార్కు, ఏప్రిల్ 22: అంగారక గ్రహంపై జీవం ఉనికి గురించి దశాబ్దాలుగా సాగుతున్న అన్వేషణలో నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ మరో కీలక ముందడుగు వేసింది. అరుణ గ్రహం ఉపరితలంపై జరిపిన సరికొత్త రసాయన ప్రయోగంలో జీవానికి మూలమైన సేంద్రియ అణువులను గుర్తించింది. భూమి మీద జీవానికి ప్రాథమిక నిర్మాణ ఇటుకలుగా పరిగణించే ఈ రసాయనాల గుర్తింపు, మార్స్ అధ్యయనంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. క్యూరియాసిటీ రోవర్ అంగారకుడి భూమధ్యరేఖకు సమీపంలో ఒకప్పుడు సరస్సుగా ఉండి ఎండిపోయిన ప్రాంతంలో ఈ పరిశోధన జరిపింది. ఇక్కడ ఏడు వేర్వేరు సేంద్రియ సమ్మేళనాలను రోవర్ గుర్తించగా, వాటిలో ఐదింటిని మార్స్‌పై కనుగొనడం ఇదే తొలిసారి. ఈ సేంద్రియ పదార్థాలు పురాతన జీవుల నుంచి వచ్చాయా, ఉల్కల ద్వారా గ్రహానికి చేరాయా, లేక భౌగోళిక ప్రక్రియల వల్ల ఏర్పడ్డాయా అన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఒకవేళ అంగారకుడిపై జీవం ఉండి ఉంటే, దానికి సంబంధించిన రసాయన ఆనవాళ్లు ఇప్పటికీ భద్రంగా ఉండే అవకాశం ఉందని ఈ ఆవిష్కరణ సూచిస్తోంది. ఈ ప్రయోగానికి నేతృత్వం వహించిన ఫ్లోరిడా యూనివర్సిటీ ఆస్ట్రోబయాలజిస్ట్ ప్రొఫెసర్ అమీ విలియమ్స్ మాట్లాడుతూ.. మేము 350 కోట్ల సంవత్సరాల క్రితం అంగారకుడిపై భద్రపరచబడిన సేంద్రియ పదార్థాలను చూస్తున్నామని భావిస్తున్నాం. అయితే ఇది జీవానికి సంబంధించినదేనా అన్నది ప్రస్తుత సమాచారంతో చెప్పలేమనిఅన్నారు. కొన్ని వందల కోట్ల ఏళ్ల కిందట మార్స్‌పై జీవం వృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉండేదని, కానీ నేడు తీవ్రమైన రేడియేషన్, అతి శీతల పరిస్థితులు ఉన్నాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గుర్తించిన సమ్మేళనాల్లో డీఎన్ఏ నిర్మాణంలో పాలుపంచుకునే నైట్రోజన్ సమ్మేళనం వంటి నిర్మాణం ఒకటి ఉన్నప్పటికీ, అవి కేవలం ఇటుకలు మాత్రమే, ఇల్లు కాదని ఆమె స్పష్టం చేశారు. ఈ ఆవిష్కరణలతో 2028లో ప్రయోగించనున్న యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రోసలిండ్ ఫ్రాంక్లిన్ రోవర్‌పై అంచనాలు పెరిగాయి. ఈ రోవర్ ఉపరితలం కింద రెండు మీటర్ల లోతు వరకు డ్రిల్ చేసి, రేడియేషన్ నుంచి మరింత సురక్షితంగా ఉన్న నమూనాలను అధ్యయనంచేసే సామర్థ్యం ఉంటుంది.

భారత్‌నౌకతోపాటు మరో రెండు నౌకలు ఐఆర్‌జిసి స్వాధీనం

మరికొన్నింటిపై గన్‌బోట్స్ కాల్పులు

టెహ్రాన్, ఏప్రిల్ 22: భారత్‌కు వస్తున్న కార్గో షిప్‌తో పాటు మరో నౌకను ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నౌకాదళం స్వాధీనం చేసుకున్నది. హార్ముజ్ జలసంధి దాటేందుకు ప్రయత్నించిన ఆ రెండు వాణిజ్య నౌకలను ఇరాన్ తీరానికి తరలించింది బుధ వారం ఉదయం హార్ముజ్ జలసంధిలో నిబంధ నలను ఉల్లంఘించిన రెండు నౌకలను ఐఆర్‌జీసీ నౌకాదళం గుర్తించి నిలిపివేసింది. ఆ రెండు నౌకలను ఐఆర్‌జీసీ నౌకాదళం స్వాధీనం చేసుకుని ఇరాన్ తీరానికి మళ్లించిందని ఐఆర్‌జీసీ ప్రకటించింది. ఐఆర్‌జీసీ స్వాధీనం చేసుకున్న రెండు నౌకలను ఎంఎస్‌సి ఫ్రాన్సెస్కా, ఎపామి నోండాస్‌గా గుర్తించారు. మెరైన్ ట్రాఫిక్ వెబ్ సైట్ ప్రకారం ఎపామినోండాస్ నౌక దుబాయ్‌లోని జెబెల్ అలీ నుంచి గుజరాత్‌కు వెళ్తోంది. మరోవైపు బుధవారం ఉదయం హోర్ముజ్ జల సంధిలో మూడు కంటైనర్ నౌకలపై ఐఆర్‌జీసీ నౌకాదళం దాడి చేసింది. ఒమన్‌కు ఈశాన్యంగా సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో ఒక కంటైనర్ నౌకపై ఐఆర్‌జీసీ గన్‌బోట్ కాల్పులు జరిపినట్లు యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ (యూకేఎంటీఓ) తెలిపింది. గ్రీక్ కంపెనీకి చెందిన ఎపామినోండాస్ నౌకలోని బ్రిడ్జికి నష్టం వాటిల్లినట్లు పేర్కొంది. ఇరాన్‌కు పశ్చిమాన సుమారు ఎనిమిది నాటికల్ మైళ్ల దూరంలో యూఏఈకి చెందిన సంస్థ యాజ మాన్యంలోని పనామా జెండా కలిగిన యూఫోరియా నౌకపై కూడా ఐఆర్‌జీసీ నౌకా దళం దాడి చేసింది. నౌక సిబ్బంది సురక్షితంగా ఉన్నారని, నౌకకు ఎలాంటి నష్టం జరగలేదని యూకేఎంటీఓ తెలిపింది. ఇరాన్ తీరానికి సుమారు ఆరు నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న పనామా జెండా కలిగిన ఎంఎస్‌సి ఫ్రాన్సెస్కా నౌకను కూడా ఐఆర్‌జీసీ నౌకాదళం లక్ష్యంగా చేసుకున్నది. హార్ముజ్ జలసంధి నుంచి దక్షిణంగా ఒమన్ గల్ఫ్‌లోకి ప్రయాణిస్తుండగా దాడి చేసింది. ఆ నౌక బాడీ, వసతి సౌకర్యాలకు నష్టం వాటిల్లినట్లు సముద్ర నిఘా సంస్థ వాన్‌గార్డ్ వెల్లడించింది.



నడిరోడ్డుపై బిజెపి ఆందోళనపట్ల ముంబయి మహిళ ఫైర్

ముంబయి, ఏప్రిల్ 22: ముంబైలో ఓ రాజకీయ ర్యాలీ కారణంగా తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్న ఓ మహిళ, ఏకంగా మంత్రిని, పోలీసులనుకూడా నడిరోడ్డుపై నిలదీశారు. మహారాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి గిరీశ్ మహాజన్ కాన్వాయ్‌ను అడ్డుకుని ఆమె చేసిన వాగ్వివాదం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముంబైలోని వర్లీ ప్రాంతంలో బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుతి కూటమి ఓ నిరసన ప్రదర్శన చేపట్టింది. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఇతర విపక్షాలపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు జంబోరీ మైదాన్ నుంచి ప్రారంభం కావాల్సిన ఈ ర్యాలీ ఆలస్యం కావడంతో ఆ ప్రాంతమంతా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. అదే సమయంలో స్కూల్ నుంచి తన బిడ్డను తీసుకొచ్చేందుకు వెళ్తున్న ఓ మహిళ, గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. దీంతో సహనం కోల్పోయిన ఆమె కారు దిగి నేరుగా ర్యాలీ మధ్యలోకి వెళ్లి మంత్రి గిరీశ్ మహాజన్‌తో వాగ్వివాదానికి దిగారు. వందలాది మంది ఇక్కడ ఇబ్బంది పడుతున్నారు. అక్కడ ఖాళీ గ్రౌండ్ ఉందిగా అక్కడికి వెళ్లి చేసుకోండి. ఇక్కడి నుంచి వెళ్లిపోండి అంటూ నిరసనకారులపై గట్టిగా అరిచారు. పోలీసులు జోక్యం చేసుకోబోగా, వారిపైనా ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ అధికారులతో మాట్లాడాలని పట్టుబట్టారు. చివరికి పోలీసులు ఆమెను పక్కకు తీసుకెళ్లి సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేశారు.

ఇడి దర్యాప్తులో మీ జోక్యమేంటి?

ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో నెట్టేలా చర్యలు

మమతాబెనర్జీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

ఐప్యాక్ ఆఫీసుల్లో ఇడి సోదాలపై విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐప్యాక్ కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) నిర్వహించిన సోదాల సందర్భంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడ్డుపడ్డారన్న ఆరోపణలపై బుధవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఒక ముఖ్యమంత్రి విచారణలో జోక్యం చేసుకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. 'ఇది కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఉన్న వివాదం కాదు. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా ఒక విచారణ లేదా దర్యాప్తు మధ్యలో హఠాత్తుగా అడుగుపెట్టి, ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టి, ఆ తర్వాత ఇది కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఉన్న వివాదం అని అంటారు' అని జస్టిస్‌లు ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఇడి జరుపుతున్న విచారణ మధ్యలోకి ముఖ్య మంత్రి చొరబడి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేయడం సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక ఉన్నతా ధికారి తరఫున కోర్టులో హాజరైన సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి, ఈ వివాదం ప్రధానంగా కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఉందని పేర్కొంటూ, ఇడి పిటిషన్ స్వీకార్యతను ప్రశ్నించిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. "ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి మొత్తం వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేస్తూ చేసిన చర్య" అని జస్టిస్ మిశ్రా వ్యాఖ్యానించారు. రాజ్యాంగం 'ప్రాథమిక స్వరూప సిద్ధాంతాన్ని" నిర్దేశించిన 1973 నాటి చారిత్రాత్మక కేశవానంద భారతి తీర్పుతో సహా అనేక తీర్పులను తమ ముందు ఉదహరించారని ధర్మాసనం పేర్కొంది. 'కానీ ఈ దేశంలో ఒకరోజు పదవిలో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయంలోకి అడుగుపెడతారని వారిలో ఎవరూ ఊహించి ఉండరు' అని జస్టిస్ మిశ్రా అన్నారు. సీనియర్ న్యాయవాది గురుస్వామి మాట్లాడుతూ, 'కేసు విచారణకు యోగ్యమైనదేనా అనే దానిపై ఉన్నాను... ఎటువంటి దుష్ప్రవర్తన జరగలేదు, ఏ అధికారిని బెదిరించడం జరగలేదు' అని అన్నారు. ఈ విషయంలో లేవనెత్తిన ప్రశ్నలను విస్తృత ధర్మాసనానికి నివేదించాలన్న వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. 'ఆర్టికల్ 32 పిటిషన్ విచారణకు యోగ్యమైనదా కాదా అని తాము నిర్ణయిస్తాము. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం పరిశీలించాల్సినంత ముఖ్యమైన చట్టపరమైన ప్రశ్న ఏమిటి?' అని అది ప్రశ్నించింది. తాము అప్పీల్‌ను విచారించడం లేదని గమనిస్తూనే, తమ ముందు దాఖలైన అన్ని పిటిషన్లలోనూ కొన్ని చట్టపరమైన ప్రశ్నలు ఉంటాయని, అయితే అంతమాత్రాన ప్రతి ఆర్టికల్ 32 పిటిషన్‌ను ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి నివేదించాలని అర్థం కాదని ధర్మాసనం పేర్కొంది. ప్రతివాదులలో ఒకరి తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, మమతా బెనర్జీ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించగా, తదుపరి విచారణ గురువారానికి ధర్మాసనం వాయిదా వేసింది.

నేపాల్ హోంమంత్రి రాజీనామా

ఖాట్మండు, ఏప్రిల్ 22: నేపాల్ హోంమంత్రి సూడాన్ గురుంగ్ తన మంత్రిపదవికి రాజీనామా చేసారు. వ్యాపారవేత్త దీపక్‌భట్టాతో తనకు లింకులున్నాయని వచ్చిన ఆరోపణలపై జరుగుతున్న దర్యాప్తునకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసినట్లు వెల్లడించారు. దీపక్ భట్టా ప్రస్తుతం మనీలాండరింగ్ ఆరోపణలపై విచారణ ఎదుర్కొంటున్నారు. దీపక్‌భట్టాకు చెందిన కంపెనీల్లో హోంమంత్రికి షేర్లు ఉన్నాయని ప్రభుత్వ ఆస్తుల ప్రకటనపరంగా ఆర్థిక సమాచారం అందించారన్న ఆరోపణలున్నాయి. గురుంగ్ రాజీనామాపై నేపాలి కాంగ్రెస్ ప్రకటన జారీచేసింది. ప్రజాస్వామ్యానికి పారదర్శకత, అంకితభావం మూల స్తంభాలుగా ఉంటాయని గురుంగ్‌పై వచ్చిన ఆరోపణలపై వాస్తవిక అంశాల ఆధారంగా నిజనిర్ధారణతో నిష్పాక్షిక విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఆయన సొంతపార్టీ రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీనుంచి కూడా గురుంగ్ రాజీనామాచేయాలని ఒత్తిడి తెచ్చారు. రాజకీయ ఒత్తిళ్లతోపాటు నైతికంగా కూడా తనకు కొ న సా గ డ ం ఇష్టంలేదని అందుకే బుధవారం తన రాజీనామాను అందచేసినట్లు గురుంగ్ ప్రకటించారు. ఆయన షేర్లతో పాటు ఆయన ఇటీవల కొనసాగించిన పెట్టుబ డులపైనా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తనవరకూ తనకు నైతిక నియమావళి ముఖ్యమని అందుకే రాజీనామ చేసినట్లు తెలిపారు. ప్రజల్లో విశ్వాసం చూరగొనేందుకే తాను రాజీనామా చేసానన్నారు. సుపరిపాలన, పారదర్శకత, చిత్తశుద్ధితో కూడిన పాలన కావాలనే జెన్‌జడ్ ఆందోళన నడిచిందని ఇపుడు తన రాజీనామా కూడా అదే సందేశం ఇస్తుందని అన్నారు. కనీసం నెలరోజులు కూడా నిర్వహించలేకపోయిన హోంమంత్రి పదవినుంచి ఆయన దిగిపోయారు. అంతకుముందు ఇదేనెలలోనే ప్రధాని బాలేన్‌షా కార్మిక మంత్రి దీపక్ కుమార్‌షాను తొలగించారు.

మంటల్లో పశ్చిమాసియా

కంటైనర్ నౌకపై ఐఆర్‌జిసి కాల్పులు



లండన్, ఏప్రిల్ 22: పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగా జరగాల్సిన కాల్పుల విరమణ చర్చలు వాయిదాపడిన క్రమంలో ఇరాన్ హర్మూజ్ జలసంధిలో ఒక కంటైనర్ నౌకపై కాల్పులు జరిపి పరిస్థితిని మరింత తీవ్రం చేసింది. టెహ్రాన్ నుండి ఏకీకృత ప్రతిపాదన కోసం ఎదురు చూస్తూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణను పొడిగించారు. ట్రంప్ ప్రకటన వెలువడిన కొన్ని గంటల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) హార్మూజ్ జలసంధిలో ఒక కంటైనర్ నౌకపై కాల్పులకు పాల్పడిందని యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ తెలిపింది. కాల్పులకు ముందు గన్‌బోట్ నౌకకు ఎలాంటి హెచ్చరికలు చేయలేదని తెలిపింది. కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేసింది. ఇరాన్ మీడియా కూడా ఈ దాడిని ధ్రువీకరించింది. కాల్పులకు గల కారణాలు వెల్లడించలేదు. ఇరాన్‌కు చెందిన వాణిజ్య నౌకను అమెరికా దళాలు ఇటీవల స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దాడి జరగడం ఉద్రిక్తతలను మరోసారి పెంచింది. అమెరికాతో చర్చలపై ఇరాన్ స్పందించింది. ఐక్యరాజ్య సమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ మాట్లాడుతూ, అమెరికాతో రెండో విడత చర్చలకు తాము సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో హార్మూజ్ జలసంధిలో తమ నౌకలపై కొనసాగుతోన్న దిగ్బంధాన్ని ఎత్తివేయాలని షరతు విధించారు. తమ నౌకలను దిగ్బంధించడంతో పాటు, అమెరికా కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించారు.

కాల్పుల విరమణ పొడిగింపు ఓటమి అంగీకరించడమే

ఇరాన్ స్పీకర్ సలహాదారు మహదీ మహ్మదీ

టెహ్రాన్; ఏప్రిల్ 22: అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. శాంతి చర్చల కోసం ఇరాన్‌తో కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా, ఈ ప్రతిపాదనను ఇరాన్ తీవ్రంగా తిరస్కరించింది. ట్రంప్ నిర్ణయం అర్థరహితమని, ఓడిపోయిన పక్షం షరతులు విధించలేదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బఘేర్ ఘలీబాఫ్ సీనియర్ సలహాదారు మహదీ మొహమ్మదీ ఎద్దేవా చేశారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో శాంతి చర్చలకు మరింత సమయం ఇచ్చేందుకే కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ట్రంప్ తనట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇరాన్ నాయకత్వంలో తీవ్రమైన భేదాభిప్రాయాలు ఉన్నాయని, ఒక ఏకీకృత ప్రతిపాదనతో ముందుకు వచ్చేందుకు వారికి సమయం ఇస్తున్నామని అన్నారు. హార్మూజ్ జలసంధిలోని ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ ప్రకటనపై మహదీ మొహ మ్మదీ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ కాల్పుల విరమణ పొడిగింపునకు అర్థం లేదు. ఓడిపోయిన పక్షం షరతులు పెట్టలేదు. దిగ్బంధనాన్ని కొనసాగించడం కూడా బాంబు దాడులతో సమానం. దీనికి సైనిక చర్యతోనే బదులివ్వాలి. ఆకస్మిక దాడికి పాల్పడేందుకు సమయం సంపాదించే కుట్రలో భాగమే ఈ కాల్పుల విరమణ. ఇక ఇరాన్ చొరవ తీసుకునే సమయం ఆసన్నమైందని ఆయన ఎక్స్ వేదికగా హెచ్చరించారు. మరోవైపు ఇరాన్ ఆర్థికంగా కుప్పకూలుతోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. వారు వెంటనే హార్మూజ్ జలసంధిని తెరవాలని కోరుకుంటున్నారు. నగదు కోసం ఆకలితో ఉన్నారు. రోజుకు 500 మిలియన్ డాలర్లు నష్టపోతున్నారు. సైన్యం, పోలీసులకు జీతాలు అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో జరగాల్సిన రెండో విడత శాంతి చర్చల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇరాన్ నుంచి ప్రతిపాదన వచ్చే వరకు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పాకిస్థాన్‌కు వెళ్లరని వైట్ హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. దీంతో ఇరు దేశాల మధ్య శాంతి ప్రయత్నాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

23-4Pg6exHMNWJQE.qxd:23-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1

పిఠాపురంలో ప్రొటోకాల్ వివాదం
సిఎం చంద్రబాబు అసహనం

- మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహరించిన తీరు సరికాదని వ్యాఖ్య

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: పిఠాపురంలో ప్రొటోకాల్ అంశంపై జరిగిన వివాదం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు చేరింది. ఆయన ఈ ఘటనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో సీఎం మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ నేతలు ప్రొటోకాల్ పేరుతో, ఫ్లెక్సీల్లో ఫొటోల ప్రాధాన్యం కోసం ఘర్షణ పడటం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు టీడీపీ నేతలకు కొన్ని కీలక సూచనలు చేశారు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ పెద్దలకు లేదా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా గొడవలు పడటం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇలాంటి ఘటనలు కేడర్‌కు తప్పుడు సంకేతాలు పంపుతాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హుకుం జారీ చేశారు. ఈ వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే వర్మకు తగిన సూచనలు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. పార్టీ అంతర్గత క్రమశిక్షణను కాపాడాలని, నేతలు వ్యక్తిగత ప్రాధాన్యం కోసం పోటీ పడకూడదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలో ఐక్యత, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని.. వ్యక్తిగత ఘర్షణలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని సీఎం హెచ్చరించారు. పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) సమావేశం సందర్భంగా జరిగిన ఈ వివాదంలో మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహరించిన తీరు సరికాదని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పార్టీ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సంఘటనలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని ఆయన పేర్కొన్నారు. వర్మ ప్రతి సందర్భంలో కూటమి ఐక్యతకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం అంత ఉపేక్షించదగిన విషయం కాదని చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు సమాచారం.

వ్యవసాయానికి ప్రభుత్వ ప్రోత్సాహం

- తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని వ్యవసాయ రంగానికి గట్టి ప్రోత్సాహం అందిస్తున్నదని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన రైతులతో సమావేశమై ప్రభుత్వ పథకాలపై పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో జ్వాలా మాట్లాడుతూ, రైతుల ఆర్థిక భారం తగ్గించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని స్పష్టం చేశారు. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వారి అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు సహకారంతో కృషి చేస్తున్న సౌమ్య పాత్ర ప్రశంసనీయమన్నారు. గత ప్రభుత్వ కాలంలో వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురైందని, వ్యవసాయ పరికరాలపై సరైన సబ్సిడీలు అందలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు గణనీయమైన సబ్సిడీలు అందిస్తూ వ్యవసాయ రంగానికి నూతన ఊపిరి పోస్తోందన్నారు. ప్రస్తుతం ట్రాక్టర్లపై సుమారు రూ.3 లక్షల వరకు, పవర్ టిల్లర్లపై రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు, రోటావేటర్లు మరియు కల్టివేటర్లపై రూ.50,000 నుంచి రూ.1.5 లక్షల వరకు, స్ప్రేయర్లపై రూ. 10,000 నుంచి రూ.50,000 వరకు సబ్సిడీ లభిస్తున్నట్లు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ సిస్టమ్స్‌పై రూ.30,000 నుంచి రూ.1.5 లక్షల వరకు, హార్వెస్టర్లపై రూ.3 లక్షల నుంచి రూ. 8 లక్షల వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సబ్సిడీలు రైతులకు ఆర్థికంగా ఉపశమనం కలిగించడమే కాకుండా, ఆధునిక వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అమలు చేసేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమీప వ్యవసాయ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చంద్రన్న ప్రభుత్వ పథకాలను ప్రతి రైతు పూర్తిగా ఉపయోగించుకోవాలని జ్వాలా ప్రసాద్ కోరారు.

పిల్లలకు ఆధ్యాత్మిక, యోగా తరగతులు

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: రామకృష్ణా మిషన్ ఆధ్వర్యంలో ఆత్మవికాస్ 2026, సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఈ నెల 27నుంచి మే 9వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నారు. నగరంలోని గాంధీనగర్‌లో రామకృష్ణా మిషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వివేకానంద సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్‌లో 12రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. 4వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న పిల్లలకు ధ్యానం, యోగాసనాలు, వేద పఠనం, భజనలు, లీడర్‌షిప్ స్కిల్స్, చరిత్ర నిర్మాణం వంటివి ఇక్కడ నేర్పనున్నారు.

పసి పిల్లలను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్న
ముఠా సభ్యుల అరెస్ట్

- ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడి

విజయవాడ. ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో పసి పిల్లలను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్న ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల విజయవాడలో 10నెలల బాలుడిని కిడ్నాప్ చేసి మచిలీపట్నంలో విక్రయించిన కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు ఈరోజు మరో ముగ్గురు మహిళలను అరెస్ట్ చేశారు. వీరి విచారణలో పది నెలల బాలుడు కిడ్నాప్, విక్రయానికి ముందే ఈ ముగ్గురు మహిళలు ఏడాది వయస్సు ఉన్న మరో బాలుడిని కిడ్నాప్ చేసి కర్ణాటకకు చెందిన దంపతులకు విక్రయించారని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. తాము మోసపోయామన్న విషయం తెలుసుకున్న కర్ణాటక దంపతులు బాలుడిని తీసుకువచ్చి అప్పగించారన్నారు. అయితే ఆ బాలుడి తల్లి వివరాలను తెలియాల్సి ఉందని, సీసీ ఫుటేజ్ ఆధారంగా తల్లి ఆచూకీ గుర్తించే ప్రయత్నం చేస్తున్నట్టు వివరించారు. అరెస్ట్ అయిన ముగ్గురు మహిళలు విజయవాడ రాజేశ్వరరావుపేట, అయ్యప్పనగర్‌కు చెందిన వాళ్లని అన్నారు. ఈ కేసును మరింత లోతుగా విచారించి కిడ్నాప్, విక్రయాల వెనుక ఉన్న ప్రధాన నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ విద్యాసాగర్ తెలిపారు. బేరాలు ఎలా వస్తున్నాయ్? పిల్లల కోసం ఫలానా దంపతులు చూస్తున్నారనీ, ఇస్తే డబ్బులిస్తారని ఈ ముఠాకు బేరాలు తెస్తున్నవారెవరు. నిందితులపై ఇది వరకేమైనా కేసులు ఉన్నాయా ఎంత మందికి అమ్మారు.? కన్నవారు ఎవరు.? వీరి వద్ద నుంచి పిల్లలను కొనుకున్నవారు పెంచుకునేందుకే తీసుకున్నారా? వారిపై గతంలో ఎలాంటి కేసులు ఉన్నాయి? ఎంతమంది కన్నవారికి పిల్లలను దూరం చేశారు. తదితర వివరాలన్నీ ప్రధాన నిందితురాలి విచారణతో బయటకు రానున్నాయి. ఈ ముఠాకు ఇతర గ్యాంగులతో సంబంధాలు, సరోజిని, ఉత్తరాది గ్రూప్‌లతో లింకులు వీరి నెట్‌వర్క్ ఎక్కడెక్కడ ఉంది? తప్పించుకొని బయట తిరుగుతున్న వారెవరు? తదితర వివరాలపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. త్వరలో కొందరు నిందితులను అరెస్టు చేసి. తాజాగా పట్టుబడిన పసికందును తల్లిదండ్రులకు అప్పగించనున్నాం. ఈ ముఠా పెద్దసంఖ్యలోనే పిల్లలను ఎత్తుకెళ్లారనీ కొందరు కన్నవారికి డబ్బు ఆశ చూపి తీసుకెళ్లి పలు ప్రాంతాల్లో విక్రయించినట్లు అనుమానిస్తున్నారు. ఎక్కడెక్కడ ఎందరిని విక్రయించారు. జిల్లాలో కనిపించకుండా పోయిన పిల్లలను వీరే తీసుకెళ్లి ఉంటారనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. మరికొందరు పిల్లలు, కిడ్నాప్ ముఠాలోని మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

సంక్షోభాల నుంచి పరిష్కారాలు అన్వేషించాలి

- అవకాశాలుగా మలచుకుంటూ రాణించాలి
- ఒడిశా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కె.హరిబాబు

విశాఖపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: సంక్షోభాల నుంచి పరిష్కారాలను అన్వేషించాలని, వాటినే అవకాశాలుగా మలచుకుంటూ యువతరం ముందుకు సాగాలని ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కె.హరి బాబు అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా శతాబ్ధి వారోత్సవాలలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల, మహిళా ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న కళాశాల స్థాయి వేడుకలను ఆయన ముఖ్య అతిధిగా హాజరై బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నషాముక్త్ క్యాంపస్‌లుగా విశ్వవిద్యాలయాలు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా యువతలో చైతన్యం నింపాలని సూచించారు. దేశ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మానవ వనరులను తయారు చేయడంతో పాటు ప్రపంచ అవసరాలకు అనుగుణంగా యువతను సన్నద్ధం చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయం నిరంత ప్రగతి సాధించడం, అంతర్జాతీయ ప్రమాణాలను పాటించడం ఎంతో ప్రధానమన్నారు. అవకాశాలు అపారమని, వాటిని అందిపుచ్చుకునే దిశగా మనం అడుగులు వేయాలన్నారు. ముఖ్యంగా భారత్‌కు క్రూడ్ ఆయిల్ దిగుమతులు, రక్షణ రంగ ఆయుధాలు, వంటనూనెలు అధికంగా దిగుమతి అవుతున్నాయని, వీటిని తగ్గించుకోవడం ద్వారా దేశ సంపద విదేశాలకు వెళ్లకుండా నియంత్రించడం సాధ్యపడుతుందన్నారు. ఏకాగ్రత, క్రమశిక్షణ, స్థిరమైన కృషి కలిగి ఉండే నిర్దిష్ట లక్ష్యాలను సాధించడం వీలవుతుందన్నారు. పుస్తకాలను దాటి అభ్యసనం జరగాల్సిన అవసరం ఉందన్నారు. నూతన ఆలోచనలను సృజించడం ప్రధానమన్నారు. ఆచార్యులు విద్యార్థులకు మార్గదర్శకం చేయడం, యువ మస్తిష్కాలకు తగిన చోదకశక్తిగా నిలవడం అవసరమన్నారు. అవకాశాలతో సమానంగా సవాళ్లు ఉన్నాయని, పరమిత వనరులతో మనం ఏమి సాధించగలము అని ఆలోచన చేయాలన్నారు. తాను రాజకీయ ఓనమాలను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నేర్చుకున్నానన్నారు. నేడు తాను ఉన్న స్థితికి చేరుకోవడానికి ఏయూ కారణమన్నారు. వందేళ్ల ఏయూ ప్రయాణం పరిశీలిస్తే జ్ఞానము, నైతిక విలువలు, సేవ అనే మూడు సూత్రాలపై సాగిందని స్పష్టమవుతుందన్నారు. కళాశాల శతాబ్ధి ప్రత్యేక సంచికను వేదికపై గవర్నర్ విడుదల చేశారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలకు ప్రిన్సిపాల్స్‌గా, ఆచార్యులుగా సేవలందించి పదవీ విరమణ చేసిన వారిని, పలువురు పూర్వ విద్యార్థులను వేదికపై సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ఆచార్య కె.మధు మూర్తి మాట్లాడుతూ విలువలతో ఎదగడం, సమాజానికి ఉపయుక్తగా నిలవడం ఏయూను చూస్తే అర్థమవుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం మానవ వనరులతో తయారు చేయడంతో పాటు, నాయకత్వాన్ని సైతం పెంపొందించిందన్నారు. అనంత అవకాశాలను అందించే శక్తి ఏయూకు ఉందన్నారు. ఎన్‌టియూ ప్రెసిడెంట్స్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఉపద్రష్ట రామమూర్తి మాట్లాడుతూ తాను ఏయూలో చదువుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర, దేశ ఆర్థిక ప్రగతికి విశ్వవిద్యాలయాలు చోదక శక్తిగా నిలుస్తాయన్నారు. ఏయూ వీసీ ఆచార్ జి.పి రాజశేఖర్ ప్రసంగాన్ని రెక్టార్ ఆచార్య పి.కింగ్ చదివి వినిపించారు. విద్యార్థులే భవిష్యత్ ఆవిష్కర్తలన్నారు. సమాజానికి అర్థవంతమైన సహకారం అందించాలన్నారు. మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులను సిద్ధం చేస్తున్న ఆచార్యుల కృషి అభిలషనీయమన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.శశి కళాశాల స్థాపన నుంచి సాధించిన ప్రగతి, విద్యార్థులను మలచే దిశగా జరుగుతున్న ప్రయత్నాలను వివరించారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.పద్మశ్రీ కళాశాల ప్రగతి, వికాసాన్ని తెలియజేశారు. 2010లో ప్రారంభమైన మహిళా ఇంజనీరింగ్ కళాశాల మహిళా శక్తికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఆచార్య జి.వి.ఆర్ శ్రీనివాస రావు, ఆచార్య ఎన్.చిట్టిబాబు, ఆచార్య డి.లలిత భాస్కరిం, ఆచార్య బి.ప్రజు, ఆచార్య పి.స్వప్న తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

జెఇఇ మెయిన్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన నారాయణ

ఆలిండియా ఆల్ కేటగిరీల్లో 1, 6, 7, 9, 10 టాప్ ర్యాంకులు

హైదరాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: జెఇఇ మెయిన్-2026 ఫలితాలలో టాప్ ర్యాంకులతో నారాయణ విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10, 14, 17, 19, 21, 23, 24, 25 వంటి 10 లోపు 1, 25 లోపు 8, 100 లోపు 27 అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి, సింధూరనారాయణ, సి. శరణినారాయణ, రమా నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో తమ్మిన గిరీష్ ఆలిండియా 10వ ర్యాంకు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10, 14, 17, 19, 21, 23, 24, 25, 27, 27, 29, 32, 37, 40, 40, 44,48, 55, 56, 57, 61, 64, 66, 73, 74, 76, 97 4 100 5 27 2 1000 5 174 విజయ ప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించినట్లు తెలిపారు. వారిలో అత్యధికులు నారాయణ స్కూల్ విద్యార్థులే కావటం గమనార్హమన్నారు.

ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 6, 7, 9, 10 వంటి 10 లోపు 6 ర్యాంకులతో పాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100 లోపు 48 ర్యాంకులు, 1000 లోపు 750 ర్యాంకులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమా నారాయణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాల్లో ఓపెన్ కేటగిరీలో 3 సార్లు (2020, 2021, 2025) ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ కమిట్‌మెంట్‌కి ఈ రికార్డులే నిదర్శనమన్నారు. అలాగే దేశవ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన వారు 26 మంది ఉండగా, వారిలో 7 మంది (27శాతం) నారాయణ విద్యార్థులు కావటం గమనించదగ్గ విషయమన్నారు. 8 రాష్ట్రాల్లో నారాయణ విద్యార్థులే టాపర్స్‌గా నిలిచారన్నారు. ఆలిండియా బాలికల విభాగంలోనూ నారాయణ విద్యార్థిని మల్లవరపు అస్నా ఫస్ట్ ర్యాంకు సాధించిందని పేర్కొన్నారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ ఈ మెయిన్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా సుమారు 14.75 లక్షల మంది విద్యార్థులు జెఇఇ మెయిన్ పరీక్ష రాయగా, వారిలో సామాజిక వర్గాల వారీగా, రిజర్వేషన్లకు అనుగుణంగా కేవలం 2.50 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత కల్పిస్తారని తెలిపారు.

ఈ పరీక్షా ఫలితాలలో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. డైరెక్టర్ శరణ్ నారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 8 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, గోవా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్) నారాయణ విద్యార్థులే టాపర్స్ నిలవటం నారాయణ ఘనతకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఓపెన్ కేటగిరీలో 1000 లోపు ర్యాంకుల్లో 174 కిపైగా ఉంటారని, దాదాపు 16 శాతంనారాయణ విద్యార్థులే కైవశం చేసుకోవటం గమనార్హమన్నారు.

మెరుగైన విద్యుత్తు అందించడమే ప్రభుత్వ ప్రధాన అజెండా

తూకివాకం నందు 132/33 కె.వి సబ్‌స్టేషన్ ప్రారంభం



రేణిగుంట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: వినియోగదారులకు మెరుగైన హెచ్చుతగ్గులు లేని విద్యుత్ అందించడమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ తూకివాకం నందు 132/33 కె.వి సబ్ స్టేషన్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో బుధవారం ప్రారంభించారు. ముందుగా సబ్‌స్టేషన్ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ నందు భాగంగా మొక్కలను నాటారు. అనంతరం లాంఛనంగా సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. అందులో భాగమే అమరావతి రాజధాని నగరం కావడం అన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నవ్యాంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావడం అదృష్టం అన్నారు. చాణిక్య తెలివి తేటలతో అన్ని పార్టీలను ఏకం చేసి రాజధానిగా అమరావతి బిల్లును ఆమోదింప చేసుకోవడం అభినందనీయమన్నారు. సుస్థిర పాలన అందించడంలో ఆయనకు ఉపముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేష్ బాసటగా ఉన్నారన్నారు. మంచి దూర దృష్టి గల నాయకునిగా చంద్రబాబు నాయుడుని అభివర్ణించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ చంద్రశేఖర రావు, ఈఈ గంగాధర్ రావు, ఎంపీడీవో రవిచంద్ర, రేణిగుంట అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు, ఏఈ అర్బన్ పుణ్యకోటి, ఏఈ రూరల్ మల్లికార్జున్, తిరుపతి పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, తూకివాకం మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్, శ్రీకాళహస్తి మార్కెటింగ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, కన్నలి మోహన్ రెడ్డి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి, రేణిగుంట క్లస్టర్ ఇంచార్జి డి పుష్ప నాదం, అన్నాసంపల్లి భాస్కర్ రెడ్డి, కన్నన్ రెడ్డి, జి పాలెం రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

జెఇఇ మెయిన్‌లో రెసోనెన్స్ అద్భుత ప్రతిభ

హైదరాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: జెఇఇ మెయిన్ 2026 ఫలితాల్లో రెసోనెన్స్ అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆల్ ఇండియా 12వ ర్యాంకుతోపాటు అనేక మంది విద్యార్థులు టాప్ 1000లో చోటు సాధించారు. 99 పర్సంటైల్‌లో అధిక సంఖ్యలో విద్యార్థులు నిలిచారు. ఫిజిక్స్, కెమిస్ట్రి, మ్యాథమెటిక్స్ ఈ మూడు సబ్జెక్టుల్లో విద్యార్థులు సమానంగా ప్రతిభ చూపారు. విద్యార్థుల అద్భుత విజయాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని అశ్రయ కన్వెన్షన్స్‌లో బుధవారం వేడుకలు నిర్వహించారు. మెరుగైన ర్యాంకు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు, అధ్యాపకుల సమక్షంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఫిజిక్స్‌లో 100 పర్సంటైల్ సాధించిన సాకేత్‌రెడ్డికి రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్ పూర్ణచందర్‌రావు చేతుల మీదుగా లక్ష నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఈఈ మెయిన్ వంటి పరీక్షల్లో విజయం సాధించాలంటే నిరంతర శ్రమతోపాటు ప్రాథమిక అంశాలపై అవగాహన అవసరమన్నారు. తమ విద్యార్థులు ఈ రెండింటిపై దృష్టి పెట్టారన్నారు. రెసోనెన్స్‌లో ఫలితాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో బలమైన విద్యా పునాది ఏర్పడేలా కృషి చేస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో ధైర్యంగా పోటీ చేసే స్థాయికి వారిని తీర్చిదిద్దడం తమ లక్ష్యమన్నారు. ఈ ఏడాది ఫలితాలు గత ఏడాదితో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయన్నారు. రెండు సంవత్సరాల సమగ్ర ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ద్వారా ఇంటర్, జేఈఈని సమన్వయం చేయడం ఈ విజయానికి ముఖ్య కారణమన్నారు. విద్యార్థుల అంకితభావం, అధ్యాపకులు వినూత్న బోధన పద్ధతులు ఈ విజయాల వెనుక ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. థింక్ రిజల్ట్స్, థింక్ రెసోనెన్స్ అనే తమ నినాదానికి ఈ ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు. కాగా.. జెఇఇ మెయిన్ 2026 ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంక్ 12ను అభినవ్ చిత్తూరి సాధించారు. సాకేత్‌రెడ్డి ఫిజిక్స్‌లో 100 పర్సంటైల్ సాధించారు. 94 మంది విద్యార్థులు 99 పర్సంటైల్‌కు పైగా సాధించారు. 852 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో 99 పర్సంటైల్ సాధించారు. అదేవిధంగా ఆలిండియా ర్యాంకులను... బునేటి ఆదిత్యరెడ్డి 147 ర్యాంకు, శెట్టిపల్లి అన్వితరెడ్డి 155ర్యాంకు, జీ ప్రగ్నేష్ 184 ర్యాంకు, సమృద్ధ్ భట్టాచార్య 242 ర్యాంకును, రేవంత్ వంగాల 365ర్యాంకును, స్నితిక 476 ర్యాంకును, అమరేంద్రనాయక్ 508 ర్యాంకును, డీ వివస్వత్ 529 ర్యాంకును, రూపమ్ గాయెన్ 622 ర్యాంకును, మనస్విని 630 ర్యాంకు, డీ యశస్వివర్ధన్ 877 ర్యాంకును, కే. సాయి చరణ్‌రెడ్డి 943 ర్యాంకును సాధించారు. రెసోనెన్స్ హైదరాబాద్ అన్ని క్యాంపస్‌ల నుంచి ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయి.

జెఇఇ మెయిన్-2026 ఫలితాల్లో
శ్రీచైతన్య డబుల్ రికార్డు

ఇద్దరు విద్యార్థులకు 300కు 300 మార్కులు
ఓపెన్ కేటగిరిలో మొదటి ర్యాంకు

హైదరాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: జెఇఇ మెయిన్-2026 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థ సంచలన రికార్డు సృష్టించింది. ఇద్దరు విద్యార్థులు 300 మార్కులకు 300లు సాధించి డబుల్ రికార్డు సృష్టించారు. ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా మొదటి ర్యాంకులను బివిసి శేఖర్‌రెడ్డి, పాసాల మోహిత్ 300కు 300 మార్కులు సాధించి కైవసం చేసుకున్నారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 8వ ర్యాంకును ఆరూష్ సింఘాల్, 11వ ర్యాంకును యష్‌వర్ధన్, జెఆర్ మణిదీప్‌రెడ్డి 15వ ర్యాంకును సాధించారు. టాప్ 10లోపు మూడు ర్యాంకులతోపాటు 100లోపు , 1000లోపు ర్యాంకులను అత్యధికంగా శ్రీచైతన్య విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది గత సంవత్సరం కంటె అత్యధిక ర్యాంకులు సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు రికార్డు సృష్టించారు. అదేవిధంగా శ్రీచైతన్య అకాడమి బెంగళూరు విద్యార్థి నిశాంక్ వ్యాస్ ఎఐఆర్ 396 సాధించాడు. ఎఐఆర్ 98, 396, 826 తదితర ర్యాంకులను శ్రీచైతన్య సాధించింది. ఈ సందర్భంగా శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ సుష్మ బొప్పన మాట్లాడుతూ మూడేళ్లుగా జెఈఈ మెయిన్‌లో వరుసగా 300/300 మార్కులు సాధిస్తూ హ్యాట్రిక్ రికార్డు సృష్టించడం ఒక్క శ్రీచైతన్యకే సాధ్యమైందన్నారు. మైక్రో షెడ్యూల్స్, నిరంతర ఇంటర్నల్ ఎగ్జామ్స్, అత్యుత్తమ ఫ్యాకల్టీ, అధునాతన లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్ శ్రీచైతన్య విద్యార్థుల విజయానికి వెన్నెముకగా నిలిచాయన్నారు. తమ విజయాల్లో ఇన్ఫినిటి ఆన్‌లైన్ యాప్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని ఆమె అభినందించారు.

ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష

తిరుపతి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఆర్‌ఎస్ఎస్ ఏడీజే న్యాయమూర్తి నరసింహమూర్తి బుధవారం తీర్పు నిచ్చారు. కోర్టులో విచారణ దశలో ఉన్న ఎర్రచందనం అక్రమ రవాణా కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. 2020లో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ ఫారెస్ట్ బీట్ అటవీ పరిధిలోని చామల రేంజ్‌లో అరెస్టయ్యారు. తమిళనాడు, విల్లుపురం జిల్లా సాతానూరు గ్రామానికి చెందిన వెల్లి ఇలై రాజా, విల్లుపురం జిల్లా ఎరక్కమ్ పట్టు గ్రామానికి చెందిన పలని స్వామి. వీరిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, ఆరు లక్షలు రూపాయలు జరిమానా విధించారు.

నందిగామ మున్సిపల్ ఆఫీసులో ఎసిబి సోదాలు

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి సోదాలు జరిగాయి. అక్రమ గ్రావెల్ తరలింపు, మున్సిపల్ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదులు రావడంతో తనిఖీలు నిర్వహించారు. గతంలో పనిచేసిన ఇద్దరు మున్సిపల్ అధికారులను ఎసిబి అధికారులను ఇదే అంశంలో పిలిపించి ప్రశ్నిస్తున్నారు. అలాగే ఇద్దరు కౌన్సిలర్లు, 8 మంది సిబ్బందిని ఎసిబి అధికారులు ప్రశ్నించారు. పలు రికార్డులను సీజ్ చేయడంతో పాటు,వివిధ అంశాలకు సంబంధించి కీలక సమాచారాన్ని సంగ్రహించినట్లు సమాచారం.

మద్యం కేసు నిందితులకు రిమాండ్ పొడిగింపు

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: రిమాండ్‌లో ఉన్న మద్యం కేసు నిందితులను ఎసిబి అధికారులు కోర్టులో హాజరుపరిచారు. నిందితుల రిమాండ్ బుధవారంతో ముగియడంతో కోర్టులో హాజరుపరిచారు. ఈ క్రమంలో నిందితులు కోర్టుకు హాజరయ్యారు. రిమాండ్‌ను మే 6కు పొడిగిస్తూ ఎసిబి కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. నిందితుల్లో కొందరిని స్థానిక జైలు రిమాండ్‌కు పంపించారు. మరో నిందితుడు ప్రణయ్ ప్రకాష్‌ను గుంటూరు జైలుకు పోలీసులు తరలించారు.

శాంతి కస్టడీ పిటిషన్‌పై విచారణ పూర్తి

విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో అరెస్టై జుడీషియల్ రిమాండ్‌లో ఉన్న దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి కస్టడీ పిటిషన్‌పై విచారణ పూర్తి అయ్యింది. ఉత్తర్వులు రేపటికి ఎసిబి న్యాయస్థానం వాయిదా వేసింది. ఇప్పటికే శాంతిని అధికారులు రెండు రోజులు పాటు విచారించారు. విచారణలో సహకరించలేదని మరిన్ని అక్రమాసులకు సంబంధించిన విషయాలు రాబట్టేందుకు అధికారులు మరో 3 రోజులు కస్టడీ కోరారు.

రామానుజాచార్యుల గ్రంథ సంపదకు విశ్వఖ్యాతి

తిరుమల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: రామానుజాచార్యుల గ్రంథాలు ఆధ్యాత్మికత, తాత్వికతతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని డాక్టర్ చక్రవర్తి రంగనాథన్ తెలిపారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో మూడు రోజుల పాటు జరిగిన అవతార మహోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా రామానుజాచార్యులు భక్తి మార్గాన్ని ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకువచ్చిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన బోధనలు దేశవ్యాప్తంగా విస్తరించాయని తెలిపారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు రాజ్యలక్ష్మీ బృందం ఆలపించిన సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పురుషోత్తం, భక్తులు పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో భాష్యకారుల సాత్తుమొర

తిరుమల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో భాష్యకారులు (శ్రీ రామానుజాచార్యులు) సాత్తుమొర బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం భాష్యకారుల బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారిని భాష్యకారుల సన్నిధికి తీసుకువచ్చి ఆస్థానం నిర్వహించారు. రాత్రి స్వామి, భాష్యకారులు మాడవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ వి.ఆర్. శాంతి, ఎఇఒ నారాయణ చౌదరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్లను పరిశుభ్రంగా నిర్వహించాలి

తిరుపతి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నా క్యాంటీన్లను పరిశుభ్రంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను బుధవారం మధ్యాహ్నం ఇంచార్జి కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం తింటున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 23, ఏప్రిల్ 2026

విశాఖ పోర్టును సందర్శించిన నార్వే ప్రతినిధి బృందం

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

రాయల్ నార్వే ఎంబసీ ఇన్ ఇండియా కు చెందిన నార్వే ప్రతినిధి బృందం, భారతదేశంలోని నార్వే రాయబారి హెర్ ఎక్సలెన్సీ మే-ఎలిన్ స్టెనర్ నేతృత్వంలో బుధవారం విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ)ను సందర్శించింది. ఈ సందర్భంగా వీపీఏ ఉపాధ్యక్షురాలు రోష్ని అపరంజి కోరటి, విభాగాధిపతులు, సీనియర్ అధికారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. సందర్శనలో భాగంగా పోర్ట్‌లోని ఆధునిక మౌలిక సదుపాయాలు, సముద్ర వాణిజ్యంలో దీని వ్యూహాత్మక ప్రాధాన్యం గురించి సమగ్ర ప్రజెంటేషన్ అందించారు. కార్గో నిర్వహణ సామర్థ్యం, కొనసాగుతున్న 8వ పేజీలో

ఉక్కు ఉద్యోగుల జీవితాలతో యాజమాన్యం 'దొంగాట'

వీఆర్‌ఎస్ పేరిట బకాయిల ఎగవేత -రెండో విడత నిధులకే దిక్కులేదు.. మూడో విడతకు సన్నాహాలు! -సగానికి పైగా నిలిపివేత.. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కూ 'నో'

గాజువాక, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

సొంత గడ్డపై రక్తం చిందించి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారంలో ఇప్పుడు ఉద్యోగుల కన్నీటి గాథలు వినిపిస్తున్నాయి. ఆర్థిక సంక్షోభం సాకుతో యాజమాన్యం అమలు చేస్తున్న స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పథకం (వీఆర్‌ఎస్) కార్మికుల పాలిట శాపంగా మారింది. ఉన్న ఉద్యోగాన్ని వదిలేసి, వచ్చే కొద్దిపాటి సొమ్ముతో శేష జీవితాన్ని గడుపుదామనుకున్న వారికి నిరాశే ఎదురవుతోంది. రెండో విడత వీఆర్‌ఎస్ కింద విరమణ పొందిన వారికి సగానికి పైగా బకాయిలు చెల్లించకుండానే, ఇప్పుడు మూడో విడతకు సిద్ధమవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

బకాయిల వేట.. ఆర్థిక తిప్పలు

వర్కింగ్ క్యాపిటల్ ఇబ్బందుల పేరుతో వీఆర్‌ఎస్ పరిహారంలో 50 శాతాన్ని యాజమాన్యం నిలిపివేసింది. కేవలం పరిహారమే కాకుండా, సెలవు జీతం (లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్), గతంలో పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను కూడా చెల్లించకపోవడంతో విశ్రాంత ఉద్యోగులు వీధిన పడుతున్నారు. "కంపెనీ పరిస్థితి మెరుగుపడినప్పుడు చెల్లిస్తాం" అంటూ యాజమాన్యం ఇస్తున్న పొడిపొడి సమాధానాలు బాధితుల గాయాలపై ఉప్పు చల్లినట్లు ఉన్నాయి.

ఓ రిటైర్డ్ ఉద్యోగి ఆవేదన ఇది....

2025 సెప్టెంబరులో వీఆర్‌ఎస్-2 కింద విరమణ పొందిన ఓ ఉద్యోగి తన గోడును వెళ్లబోసుకున్నారు. "ముందస్తు సమాచారం లేకుండానే నా పరిహారంలో సగానికి కోత పెట్టారు. పెన్షన్ రావడానికి ఇంకా సమయం ఉంది. వచ్చే అరకొర సొమ్ముతో వడ్డీలు కట్టలేక, కుటుంబాన్ని పోషించలేక 8వ పేజీలో

సంక్షోభాల నుంచి పరిష్కారాలు అన్వేషించాలి

అవకాశాలుగా మలచుకుంటూ రాణించాలి -ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కె.హరిబాబు

విశాఖపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

సంక్షోభాల నుంచి పరిష్కారాలను అన్వేషించాలని, వాటినే అవకాశాలుగా మలచుకుంటూ యువతరం ముందుకు సాగాలని ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కె.హరిబాబు అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా శతాబ్ధి వారోత్సవాలలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల, మహిళా ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహి స్తున్న కళాశాల స్థాయి వేడుకలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నషాముక్త్ క్యాంపస్‌లుగా విశ్వవిద్యాలయాలు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా యువతలో చైతన్యం నింపాలని సూచించారు. దేశ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మానవ వనరులను తయారు చేయడంతో పాటు ప్రపంచ అవసరాలకు అనుగుణంగా యువతను సన్నద్ధం చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయం నిరంత ప్రగతి సాధించడం, అంతర్జాతీయ ప్రమాణాలను పాటించడం ఎంతో ప్రధానమన్నారు. అవకాశాలు అపారమని, వాటిని అందిపుచ్చుకునే దిశగా మనం అడుగులు వేయాలన్నారు. ముఖ్యంగా భారత్‌కు 8వ పేజీలో

మే 2న అనంతుని సన్నిధిలో చాగంటి ప్రవచనాలు

ఏర్పాట్లు పరిశీలించిన గంటా

8లో

ఈ నెల 27న ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలకు ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై జిల్లా అధికారులు, ఏయూ అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో సంయుక్తంగా సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీ విజయ్ మణికంఠ, ఏయూ రిజిస్ట్రార్ రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. (విశాఖపట్నం - ప్రభాతవార్త)

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి చందనోత్సవ వేడుక విజయవంతంగా నిర్వహించటంలో అన్ని విధాలుగా అండగా నిలిచి.. సహకారం అందించినందుకు గాను కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్‌ను బుధవారం తన ఛాంబర్లో సత్కరించి, జ్ఞాపిక అందజేస్తున్న సింహాచలం దేవస్థానం ఈవో వెంకటరావు ఇతర అధికారులు (విశాఖపట్నం-ప్రభాతవార్త)

పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం విశాఖలో జనసేన ప్రత్యేక హోమాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనారోగ్యంతో శస్త్ర చికిత్స పొందిన నేపథ్యంలో త్వరితగతిన కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ విశాఖ నగర జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ సంపత్ వినాయక టెంపుల్‌లో భక్తి శ్రద్ధలతో జరిగింది. విశాఖ నగర అధ్యక్షుడు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్ద సంఖ్యలో జనసేన శ్రేణులు ఆలయానికి చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. వేకువజామున నిర్వహించిన హోమ క్రతువులో పార్టీ సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి 108 కొబ్బరికాయలు సమర్పిస్తూ పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్టీ నాయకులు, మహిళా కోఆర్డినేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పర్యాటకానికి సరికొత్త చిరునామాగా త్రిశూల్

నిర్మాణ పనులను పరిశీలించిన విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్

8లో

పవన్ కళ్యాణ్ ఆరోగ్య ప్రాప్తికై వేద పాఠశాలలో

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక హోమాలు

8లో

పార్కుల్లో నడకపై పన్ను లేదు..

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

నగరంలోని పార్కుల్లో నడకపై పన్ను విధించారన్న ప్రచారం పూర్తిగా అసత్యమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ స్పష్టం చేశారు. "విశాఖపట్నంలో ఉన్న ఏ పార్కులోనూ వాకర్ల నుండి ఎలాంటి పన్నులు లేదా రుసుములు వసూలు చేయడం లేదు. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు," అని ఆయన తెలిపారు. "గత రెండేళ్లలో సుమారు రూ.35 కోట్లతో 45 పార్కులను అభివృద్ధి చేశాం. నగరంలోని సుమారు 180 పార్కులను జీవీఎంసీ లేదా నివాసితుల సంక్షేమ సంఘాలతో కలిసి నిర్వహిస్తున్నాం," అని పేర్కొన్నారు. "కేవలం శివాజీ పార్క్‌లో మాత్రమే గత 25 సంవత్సరాలుగా నెలకు రూ.75 స్వల్ప రుసుము వసూలు చేస్తున్నాం. అలాగే 8వ పేజీలో

గీతంకు ఫైర్ సేఫ్టీకి ఎక్సలెన్స్ అవార్డు

విశాఖపట్నం-ప్రభాతవార్త

జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ మరియు అగ్నిమాపక సేవా విభాగం నిర్వహించిన కార్యక్ర మంలోగీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి గోల్డ్ కేటగిరిలో విద్యాసంస్థల అక్యుపెన్సీ విభాగం క్రింద ఫైర్ సేఫ్టి ఎక్సలెన్స్ అవార్డు 8వ పేజీలో

విశాఖలో కాలుష్యం.. బాబోయ్!

ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో వక్తల ఆందోళన

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

విశాఖలో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోందని, ఢిల్లీని మించి వాయు కాలుష్యం ఆవరిస్తోందని వక్తలు ఆందోళన చెందారు. ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞాన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ప్రముఖ వైద్యులు, నిపుణులు, విశాఖ వాసులు హాజరై తమ 8వ పేజీలో

జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సింహాచలం దేవస్థానం ఈవో వెంకటరావు (విశాఖపట్నం-ప్రభాతవార్త)

మే 2న అనంతుని సన్నిధిలో చాగంటి ప్రవచనాలు

పద్మనాభం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

అనంత పద్మనాభ స్వామి దేవస్థానంలోని కుంతీ మాధవస్వామి ఆలయంలో మే 2వ తేదీన ప్రభుత్వ సలహాదారు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం జరుగుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. నిర్వహణ ఏర్పాట్ల కోసం బుధవారం పద్మనాభం వచ్చిన మీడియాతో మాట్లాడుతూ ఆ రోజు సాయంత్రం 6 గంటల నుంచి చాగంటి ప్రవచనాలు మొదలవుతాయని చెప్పారు. బయట దేవాలయాల్లో ప్రస్తుతం ప్రవచనాలు చెప్పడం లేదని, అయితే ఆయన సన్నిహితుడు మారుతి సత్యం ఆహ్వానంతో పద్మనాభ స్వామి ఆలయ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని వస్తున్నారన్నారు. చాగంటి ప్రవచనాలు వినడం కోసం ఎంతో మంది ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రవచనాలు వినడానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంత పద్మనాభస్వామి స్వయంభుగా వెలసిన ఏకైక పుణ్యక్షేత్రం పద్మనాభమని ఉద్ఘాటించారు. చాగంటి ప్రవచనాల తర్వాత ఆలయ ప్రతిష్ఠ విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. పూర్తి స్థాయిలో కోనేరు అభివృద్ధి.. దాని చుట్టూ వాకింగ్ ట్రాక్.. తాగునీటి సౌకర్యం.. కొండపైన ఆంజనేయ స్వామి వారి విగ్రహం.. దంపతులు కల్యాణానికి వీలుగా ఒక కళ్యాణమండపం నిర్మిస్తామని వివరించారు. ప్రభుత్వ నిధులు అందుబాటులో లేని పక్షంలో మిత్రుల సహాయ సహకారాలతో స్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను గంటా ఆదేశించారు. అనంత పద్మనాభస్వామి ఆలయాన్ని అభివృద్ధిలో ఒక మోడల్ ఆలయంగా తీర్చిదిద్దుతాన్నారు.

చందనోత్సవం దర్శనాన్ని వివాదం చేయొద్దు

చందనోత్సవంలో స్వామి వారి నిజరూప దర్శనానికి హాజరు కాలేదన్న అంశాన్ని వివాదాస్పదం చేయవద్దని గంటా శ్రీనివాసరావు కోరారు. చందనోత్సవానికి ఎందుకు హాజరు కాలేదన్న విలేకరుల ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంతో నాలుగైదు సార్లు మాత్రమే తెల్లవారుజామున నిజరూప దర్శనం చేసుకున్నానని తెలిపారు. వాస్తవానికి ఊర్లో లేనని.. దర్శనం చేసుకోలేని సందర్భాల్లో ఇంట్లో నుంచే స్వామి వారికి దణ్ణం పెట్టుకుంటానని చెప్పారు.

పొట్నూరు కాజ్ వేకు శంకుస్థాపన

రూ.50 లక్షలతో పొట్నూరులో ప్రతిపాదించిన కాజ్ వేకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల కోరిక మేరకు నిర్మిస్తున్న కాజ్ వేను నాణ్యతతో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఓ పి.ఎల్.ఎన్.రాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, గాడు వెంకటప్పడు, మొకర అప్పలనాయుడు, కురుమిన లీలావతి, మూర్తి, ఆవాల గంగరాజు, రామానాయుడు, రామరాజు, మజ్జి నందీష్, కాళ్ల సత్యనారాయణ, నారాయణమూర్తి, సత్య వరప్రసాద్, పావని, నందిని తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పోర్టును సందర్శించిన నార్వే ప్రతినిధి బృందం

7వ పేజీ తరువాయి ..

ఆధునీకరణ--యంత్రీకరణ పనులు, కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంచే కవర్డ్ స్టోరేజ్ సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణ దిశగా చేపట్టిన గ్రీన్ కార్యక్రమాలు కూడా ప్రతినిధి బృందానికి పరిచయం చేశారు. సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, కార్బన్ ఉద్గారాల తగ్గింపు చర్యలు, మలిన జల శుద్ధి కేంద్రం (ఎస్టీపీ), నీటి పునర్వినియోగ వ్యవస్థ ద్వారా పారిశ్రామిక అవసరాలకు నీటి వినియోగం వంటి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోర్ట్ కార్యకలాపాల్లో ఆధునిక సాంకేతికత వినియోగం, మౌలిక సదుపాయాల బలోపేతం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా నార్వే ప్రతినిధి బృందం అందించిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, వీపీఏ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పోర్టుకు చెందిన సీనియర్ అధికారులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

పర్యాటకానికి సరికొత్త చిరునామాగా త్రిశూల్

విశాఖపట్నం-ప్రభాతవార్త

విశాఖ పర్యాటకానికి సరికొత్త చిరునామాగా కైలాసగిరిపై నూతనంగా నిర్మించిన త్రిశూల్ ప్రాజెక్ట్ మారనుందని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం సాయంత్రం కైలాసగిరిపై నిర్మాణంలో ఉన్న త్రిశూల్ పనులను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. సుమారు 65 అడుగుల ఎత్తున దమరుకంతో కూడిన త్రిశూల్ పరిసరాలు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పచ్చదనం పెంపొందించాలని ఆదేశించారు. త్రిశూలం సమీపంలో డెకరేటెడ్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చెయ్యాలని సూచించారు. నిరంతరం త్రిశూల్ పరిసరాలు ఆధ్యాత్మికత వాతావరణం ఉట్టిపడేలా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఓంకార నాదం వినిపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సందర్శకులు సేదతీరే విధంగా బెంచీలను ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే వారంలో త్రిశూల్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రిశూల్ ప్రాజెక్టు గురించి విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ భవాని శంకర్, కార్యనిర్వాహక ఇంజనీర్ జెసిపి సింగ్, డిఎఫ్ఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ఆరోగ్య ప్రాప్తికై వేద పాఠశాలలో ..

ఎలమంచిలి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం స్థానిక గౌడ జోగమాంబ స్మారక వేద పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యుల సలహా మేరకు చికిత్స పొందుతున్న పవన్ కళ్యాణ్ క్షేమం కోరుతూ వేద పండితుల ఆధ్వర్యంలో రుద్ర హోమం, చండీ పారాయణ, ఆయుష్య హోమం, రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా జరిపించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా సేవ , రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ త్వరలోనే కోలుకుని మళ్ళీ ప్రజా జీవితంలోకి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఆయన మరింత ఉత్సాహంతో సేవలందించాలని, ఆయనకు దైవ ఆశీస్సులు లభించి త్వరగా అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని ఆయన కోరారు. జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బోద్దపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ గోపీ, జనసేన పార్టీ నాయకులు, వూటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, లాలం సోమనాయుడు, నియోజకవర్గ నాయకులు, వేద పండితులు ఇతర ముఖ్యులు పాల్గొని పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

పార్కుల్లో నడకపై పన్ను లేదు..

7వ పేజీ తరువాయి ..

స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహణ ఖర్చుల కోసం రోజుకు రూ.2 మాత్రమే వినియోగ రుసుము తీసుకుంటున్నాం. ఇవి పన్నులు కావు," అని కమిషనర్ స్పష్టం చేశారు. "కొంతమంది ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ప్రచారం చేసి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. ప్రజలు అలాంటి అసత్యాలను నమ్మకుండా నగర అభివృద్ధికి సహకరించాలి," అని ఆయన విజ్ఞప్తి చేశారు.

గీతంకు ఫైర్ సేఫ్టీకి ఎక్సలెన్స్ అవార్డు

7వ పేజీ తరువాయి ..

లభించిందని గీతం సెక్యూరిటి విభాగం డైరక్టర్ కె.మధు తెలిపారు. రాష్ట్ర హోమ్‌శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతులు మీదుగా ఈ అవార్డు అందుకున్నామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి తరచు అవగాహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అధునాతనమైన అగ్నిమాపక వ్యవస్థలను సకాలంలో నిర్వహించడం, అత్యవసర ప్రతిస్పందన కోసం మానవ వనరులకు శిక్షణ ఇవ్వడం ద్వారా రాజీ పడకుండా అన్ని గీతం జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ అవార్డు భద్రత విషయం లో తమ బాధ్యతను మరింతగా పెంచిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం సీనియర్ సేఫ్టీ అధికారి కె.పి.చక్రదర్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో కాలుష్యం.. బాబోయ్!

7వ పేజీ తరువాయి ..

అభిప్రాయాల్ని వెల్లడించారు. పారిశ్రామిక వ్యర్థాల విడుదల, విశాఖ పోర్టు కార్యకలాపాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, తీర ప్రాంత పర్యావరణ నష్టంపై చర్చించారు. నివారణా చర్యల్లో భాగంగా బొగ్గు వంటి పదార్థాల రవాణాను కవరింగ్ చేయాలని, డస్ట్-ఫ్రీ టెక్నాలజీని వినియోగించాలని, నీటి స్ప్రింక్లింగ్, నిరంతర పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు. విశాఖలోని సమస్యలు, పరిష్కారాల్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు నిర్ణయించారు. విశాఖలో పర్యావరణ కాలుష్యం అనేది బహుముఖ సమస్య అని, దీన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వ చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల భాగస్వామ్యం, కఠిన అమలు అవసరమని, సమగ్ర చర్యల ద్వారానే పర్యావరణాన్ని కాపాడుతూ, ప్రజారోగ్యాన్ని సంరక్షించుకోవచ్చంటూ వక్తలు నొక్కి చెప్పారు.

పోస్టర్ ఆవిష్కరణ

మేడే సందర్భంగా ఇక్కడ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ బాధ్యులు జి.ఎస్. రాజేశ్వరరావు, గురజాడ సాంస్కృతిక వేదిక కార్య దర్శి దండు నాగేశ్వరరావు, అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ సభ్యులు బుజ్జి, సతీష్, వైద్య ఆరోగ్య విభాగ బాధ్యులు టి. కామేశ్వరరావు హాజరై మాట్లాడారు. అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా మూడేళ్లగా మేడే పేరిట సాంస్కృతికోత్సవాల్ని ఘనంగా నిర్వహి స్తున్నామని, ఈ సారి కూడా ఈ నెల 25న మేడే సాంస్కృతికోత్సవం పేరిట పలు కార్య క్రమాల్ని నిర్వహిస్తున్నామని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

సంక్షోభాల నుంచి పరిష్కారాలు అన్వేషించాలి

7వ పేజీ తరువాయి ..

క్రూడ్ ఆయిల్ దిగుమతులు, రక్షణ రంగ ఆయుధాలు, వంటనూనెలు అధికంగా దిగుమతి అవుతున్నాయని, వీటిని తగ్గించుకోవడం ద్వారా దేశ సంపద విదేశాలకు వెళ్లకుండా నియంత్రించడం సాధ్యపడుతుందన్నారు. ఏకాగ్రత, క్రమశిక్షణ, స్థిరమైన కృషి కలిగి ఉండే నిర్దిష్ట లక్ష్యాలను సాధించడం వీలవుతుందన్నారు. పుస్తకాలను దాటి అభ్యసనం జరగాల్సిన అవసరం ఉందన్నారు. నూతన ఆలోచనలను సృజించడం ప్రధానమన్నారు. ఆచార్యులు విద్యార్థులకు మార్గదర్శకం చేయడం, యువ మస్తిష్కాలకు తగిన చోదకశక్తిగా నిలవడం అవసరమన్నారు. అవకాశాలతో సమానంగా సవాళ్లు ఉన్నాయని, పరిమిత వనరులతో మనం ఏమి సాధించగలము అని ఆలోచన చేయాలన్నారు. తాను రాజకీయ ఓనమాలను ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నేర్చుకున్నానన్నారు. నేడు తాను ఉన్న స్థితికి చేరుకోవడానికి ఏయూ కారణమన్నారు. వందేళ్ల ఏయూ ప్రయాణం పరిశీలిస్తే జ్ఞానము, నైతిక విలువలు, సేవ అనే మూడు సూత్రాలపై సాగిందని స్పష్టమవుతుందన్నారు. కళాశాల శతాబ్ది ప్రత్యేక సంచికను వేదికపై గవర్నర్ విడుదల చేశారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలకు ప్రిన్సిపాల్స్‌గా, ఆచార్యులుగా సేవలందించి పదవీ విరమణ చేసిన వారిని, పలువురు పూర్వ విద్యార్థులను వేదికపై సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.మధు మూర్తి మాట్లాడుతూ విలువలతో ఎదగడం, సమాజానికి ఉపయుక్తగా నిలవడం ఏయూను చూస్తే అర్థమవుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం మానవ వనరులతో తయారు చేయడంతో పాటు, నాయకత్వాన్ని సైతం పెంపొందించిందన్నారు. అనంత అవకాశాలను అందించే శక్తి ఏయూకు ఉందన్నారు. తాము చదువుకునే రోజుల్లో ఓపెన్ హౌస్ ఉండేదని, ప్రతీ విభాగంలో ఉన్న వసతులు ఇతర విభాగాల విద్యార్థులు తెలుసుకునేవారన్నారు. డిజిటల్ టెక్నాలజీ, విద్య రంగాలలో పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. విశ్వవిద్యాలయాలలో బోధన వసతులను బలోపేతం చేస్తామని, త్వరలో నియామక ప్రక్రియ జరుపుతామన్నారు. నూతన అవకాశాలు, సంస్థలు రాష్ట్రంలో వస్తున్నాయని దీనికి అవసరమైన నూతన మానవ వనరులు, నైపుణ్యాలుకలిగిన యువత అవసరమన్నారు. కాలానుగుణంగా కరికులంలో మార్పు చేయడం ప్రధానమన్నారు. ఎన్‌టియూ ప్రెసిడెంట్స్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఉపద్రష్ట రామమూర్తి మాట్లాడుతూ తాను ఏయూలో చదువుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర, దేశ ఆర్థిక ప్రగతికి విశ్వవిద్యాలయాలు చోదక శక్తిగా నిలుస్తాయన్నారు. విశ్వవిద్యాలయాల మధ్య పోటీతత్వం పెరిగిందని, నూతన జ్ఞానాన్ని సృష్టించడం ఎంతో అవసరమన్నారు. ఏయూ ఘనమైన వారతస్వాన్ని కలిగి ఉందని, దీనిని మరింత పెంచేదిశగా పనిచేయాలన్నారు. విశ్వవిద్యాలయాలు స్వయం సంవృద్ధి సాధించాలని, దీనికి పూర్వవిద్యార్థులు, ప్రభుత్వం సహకారం ఎంతో అవసరమన్నారు. బాధ్యతాయుత పౌరులను పాఠశాలలు తయారు చేస్తాయని, దేశానికి అవసరమైన నాయకత్వాన్ని విశ్వవిద్యాలయాలు అందిస్తాయన్నారు. ఏయూ వీసీ ఆచార్ జి.పి రాజశేఖర్ ప్రసంగాన్ని రెక్టార్ ఆచార్య పి.కింగ్ చదివి వినిపించారు. విద్యార్థులే భవిష్యత్ ఆవిష్కర్తలన్నారు. సమాజానికి అర్థవంతమైన సహకారం అందించాలన్నారు. మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులను సిద్ధం చేస్తున్న ఆచార్యుల కృషి అభిలషనీయమన్నారు. పూర్వ విద్యార్థుల ప్రగతి విశ్వవిద్యాలయానికి స్ఫూర్తిని, ఖ్యాతిని అందిస్తాయన్నారు. ఆవిష్కరణలు, సమ్మిళితత్వంతో, దేశ నిర్మాణంలో మన నిబద్ధతను చాటాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.శశి కళాశాల స్థాపన నుంచి సాధించిన ప్రగతి, విద్యార్థులను మలచే దిశగా జరుగుతున్న ప్రయత్నాలను వివరించారు. కళాశాలలో అందిస్తున్న కోర్సుల వివరాలు తెలియజేశారు. పూర్వ విద్యార్థుల విజయాలు ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తున్నాయన్నారు. తాము ఎంపిక చేసుకున్న రంగంలో వారు అత్యుత్తమ స్థాయికి ఎదిగారన్నారు. సమాజానికి మరింత ఉపయుక్తంగా నిలచే విధంగా తమ జ్ఞానంతో సమాజాన్ని నడిపించే విధంగా యువతను తీర్చదిద్దడానికి నిబద్ధతతో సేవలు అందిస్తామన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.పద్మశ్రీ కళాశాల ప్రగతి, వికాసాన్ని తెలియజేశారు. 2010లో ప్రారంభమైన మహిళా ఇంజనీరింగ్ కళాశాల మహిళా శక్తికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. విశ్వవిద్యాలయం తరపున అతిథులను సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో ఆచార్య జి.వి.ఆర్ శ్రీనివాస రావు, ఆచార్య ఎన్.చిట్టిబాబు, ఆచార్య డి.లలిత భాస్కరిం, ఆచార్య బి.ప్రజ్ఞ, ఆచార్య పి.స్వప్న తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

ఉక్కు ఉద్యోగుల జీవితాలతో యాజమాన్యం 'దొంగాట'

7వ పేజీ తరువాయి ..

నెలకు రూ.30 వేలకు పైగా నష్టపోతున్నాను. ఆదుకోవాల్సిన సంస్థ ఇలా నడిరోడ్డుపై వదిలేయడం ధర్మమేనా?" అని ప్రశ్నిస్తున్నారు.

మరో పోరాటానికి సిద్ధం!...

రెండో విడత బాధితులకే దిక్కులేని స్థితిలో, మూడో విడత వీఆర్ఎస్ ప్రకటించడంపై ఉక్కు సంఘాలు మండిపడుతున్నాయి. ఉన్న నిధులతో పాత బాకీలు తీర్చకుండా, మరింత మందిని ఇంటికి పంపే ప్రయత్నం చేయవద్దని హెచ్చరిస్తున్నారు. యాజమాన్యం మొండివైఖరి వీడకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు.

వైభవంగా శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి జాతర ముహూర్తపు రాట ప్రతిష్ట

విశాఖపట్నం -ప్రభాతవార్త

మధురవాడ, స్వతంత్రనగర్‌లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ముహూర్తపు రాట ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వాసుపిల్లి బండియ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాలుపాత్రో దంపతులు స్వహస్తాలతో ముహూర్తపు రాటను ప్రతిష్ఠించారు. ఈసందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. మూడు రోజుల పాటు విశేష పూజలు జరగనున్నాయి. ?ఈసందర్భంగా వాసుపిల్లి బండియ్య మాట్లాడుతూ ఏప్రిల్23 (గురువారం)నుండి 25(శనివారం) వరకు మూడు రోజుల పాటు అమ్మవారికి పంచామృత అభిషేకాలు,పుష్పార్చనలు, కుంకుమార్చనలు,గాయత్రీ హోమం నిర్వహిస్తారు. భక్తులను అలరించేందుకు ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా పురవీధుల్లో ఊరేగిస్తారు. ఆదివారం ఏప్రిల్ 26 మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుంది. ఆలయ వార్షికోత్సవం, జాతర మహోత్సవాలను విజయవంతం చేసేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని ఆయన తెలిపారు.స్థానిక ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొత్తల శ్రీనివాస్, దాది గౌరీ శంకర్,దాది శ్రీనివాసరావు (దిబ్బ శ్రీను), కూన రమేష్, బావిశెట్టి జగన్నాథం,అనుపోజు నాగరాజు, గ్రామ పెద్దలు కరకాని ఈశ్వరరావు,జోగేశ్వరపాత్రో,సునీల్ కుమార్ పోలిమాటి,అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాలిసెట్-2026 ఉచిత కోచింగ్ తరగతులు విజయవంతంగా ముగింపు

విశాఖపట్నం -ప్రభాతవార్త

విశాఖపట్నం, ఏప్రిల్ 22, 2026: ప్రభుత్వ పాలిటెక్నిక్, కంచరపాలెంలో నిర్వహిస్తున్న పాలీసెట్-2026 ఉచిత కోచింగ్ తరగతులు ఈరోజు (22.04.2026) విజయవంతంగా ముగిశాయని ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ తెలిపారు. ఈ కోచింగ్ కార్యక్రమం ఏప్రిల్ 4, 2026న ప్రారంభమై, సెలవు దినాల్లో కూడా నిరంతరంగా మూడు బ్యాచ్‌లలో నిర్వహించబడింది. సుమారు 380 మంది విద్యార్థులు (బాలురు మరియు బాలికలు) ఇందులో పాల్గొన్నారు. విద్యార్థుల సిద్ధతకు అవసరమైన అధ్యయన సామగ్రిని కూడా అందించారని ఆయన తెలిపారు. జనరల్ సెక్షన్ హెడ్, కోచింగ్ సమన్వయకర్త డా.పి.ఎం.బాషా మాట్లాడుతూ, ముగింపు రోజున నమూనా ఓఎంఆర్ షీట్‌తో మోడల్ గ్రాండ్ టెస్ట్ నిర్వహించామని చెప్పారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరై మంచి ప్రదర్శన కనబరిచారని తెలిపారు. ఈనెల 25న జరగనున్న పాలీసెట్-2026 పరీక్షలో వీరు మంచి ర్యాంకులు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

శిల్పారామంలో సమ్మర్ కోచింగ్ క్యాంపు

విశాఖపట్నం -ప్రభాతవార్త

విశాఖపట్నం శిల్పారామంలో ప్రతి సంవత్సరమీ నిర్వహించు సమ్మర్ క్యాంపులో భాగంగా 01 నుండి 30 మే వరకు కూచిపూడి, జానపద, కోలాటం నృత్యంలు, సంగీతం నేర్పించబడునని ఆసక్తి గల చిన్నారులు శిల్పరామం కార్యాలయంలో సంప్రదించగలరని రమేష్ రెడ్డి, పరిపాలన అధికారి, శిల్పారామం, విశాఖపట్నం తెలిపారు.

ముడసర్లోవలో పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

భవనం అభివృద్ధి దిశగా ఆదాయ మార్గాలను అన్వేషించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

విశాఖ నగరం లోగల ముడసర్లోవ సమీపంలో గల పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని అభివృద్ధిపరిచి జీవీఎంసీ కి ఆదాయ మార్గాలను అన్వేషించాలని అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మకు, ప్రధాన ఇంజనీర్ పీవీ సత్యనారాయణ రాజు, ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాదు లకు కమిషనర్ ఆదేశించారు. బుధవారం ఆయనముడసర్లోవ సమీపంలో గల పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని, పరిసరాలను క్షుణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ కి అతిపెద్ద ఆస్తిగా పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రదేశం ఉందని, ఆ భవనాన్ని అభివృద్ధి పరిచి జీవీఎంసీ కి ఆదాయ మార్గంగా చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతమంతా కలియతిరిగి భవనం యొక్క పూర్తి వివరాలను , విస్తీర్ణం, భవనాల కొలతలు, ఇదివరకు నెలకు అద్దె రూపంలో ఎంత ఆదాయం జీవీఎంసీ కి సమకూరిందని జోనల్ కమిషనర్ కె. శివ ప్రసాద్ ను అడిగి తెలుసుకుని , భవనంలో,భవనం చుట్టూ వ్యర్థాలు, తుప్పలు పేరుకుపోయి ఉన్నందున వెంటనే వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఆ భవనాలలో నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ ,సివరేజ్, శానిటేషన్, టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాల పై కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. 33 వేల చదరపు అడుగులు గల భవనాలను అద్దెకు ఇవ్వడం ద్వారా జీవీఎంసీ కి ఆర్థిక లబ్ధి చేకూరుతుందని ఆ దిశగా పరిశ్రమలకు గాని, ఐటీ, కార్పొరేట్ సంస్థలకు గాని అద్దెకు ఇచ్చేదా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ కొరకు ఆసక్తిదారులను ఆహ్వానించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ వర్మకు, ప్రధాన ఇంజనీర్ కు, జోనల్ కమిషనర్ కే శివప్రసాద్ కు కమిషనర్ ఆదేశించారు. అలాగే ఆ ప్రాంగణంలో ఏ ఏ కార్యాలయాలు నిర్వహిస్తే జీవీఎంసీకి లాభదాయకంగా ఉంటుందని తగు సూచనలను అందించవలసిందిగా వారికి కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ శాంతిరాజ్, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్, రెవెన్యూ అధికారి ఏ అప్పలరాజు, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీలో 15 మందికి కారుణ్య నియామకం పత్రాలు అందించిన కమిషనర్

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

జివిఎంసిలో కారుణ్య నియామకంలో ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ తమ సంస్థ కొరకు నిబద్ధతతో విధులు నిర్వహించి జివిఎంసికి మంచి గుర్తింపు తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో జీవీఎంసీలో విధులు నిర్వహిస్తూ మరణించిన 15 మంది కుటుంబ సభ్యులకు 4వ తరగతి ఉద్యోగులుగా నియామక పత్రాలను జీవీఎంసీ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణితో కలిసి అందించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో ఉద్యోగం చేస్తూ మరణం పొందిన కుటుంబ సభ్యులకు 15 మందికి జివిఎంసిలో నాలుగో తరగతి ఉద్యోగులుగా నీయామాపకం పత్రాలను అందించామని తెలిపారు. ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ సంస్థ కొరకు నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. జీవీఎంసీ అంటే ప్రజలకు సర్వీసులు అందించే సంస్థని, నిత్యం ప్రజా సేవ కొరకు అధికారులు చెప్పిన ప్రతి పనిని సకాలంలో పూర్తిచేసి సంస్థకు, అధికారులకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో ప్రత్యేక నైపుణ్యతను పెంపొందించుకోవాలని కమీషనర్ వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి. పద్మజ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించి, జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి.నారాయణ మూర్తి, ఉప ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.రాజ్‌కుమార్ హాజరై సంబంధిత శాఖల అధికారులకు పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వేసవి పరిస్థితుల దృష్ట్యా ప్రజా ఆరోగ్యం, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులపై ప్రత్యేకంగా చర్చించారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం, ఔషధాల కొరతపై ఆందోళన వ్యక్తం చేస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. విద్యాశాఖపై చర్చలో పాఠశాలల భద్రత, మిడ్‌డే మీల్స్ నాణ్యతపై దృష్టి సారించారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, పాఠశాల ఆస్తుల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉపాధి హామీ పథకం అమలుపై చర్చిస్తూ కార్మికులకు వేసవిలో తాగునీరు, ఓఆర్ఎస్, ఫస్ట్ ఎయిడ్ వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సివిల్ సప్లైస్‌లో రేషన్ సరుకుల నాణ్యత, సరఫరాలో లోపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సామాజిక సంక్షేమ పథకాల కింద రుణాలు, సబ్సిడీ విడుదలలో జాప్యాన్ని నివారించాలని, హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. సమావేశం ముగింపులో పెండింగ్ పనులను గడువులోగా పూర్తిచేసి, శాఖల మధ్య సమన్వయాన్ని పెంచాలని చైర్పర్సన్ ఆదేశించారు.

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నిందితులకు మూడేళ్లు జైలు

-రూ. 10వేలు చొప్పున జరిమానా

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నిందితులకు కోర్టు జరిమానా విధించినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. క్రైమ్ నం.311/2014 కింద నమోదైన ఈ కేసులో ఐపీసీ, అటవీ, జీవ వైవిధ్య చట్టాల ప్రకారం విచారణ జరిగింది. కోర్టు తీర్పు ప్రకారం నిందితులైన మజ్జి శివరెడ్డి, సుబ్రహ్మణ్య గోవిందరాజు, కొల్లి వెంకటేశ్వరరావులకు ఒక్కొక్కరికి మూడేళ్లు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 చొప్పున జరిమానా విధించగా, మరొక నిందితుడు మరణించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు చేసి న్యాయస్థానంలో రుజువు చేయడంలో కీలకంగా పనిచేసిన పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక విశ్రాంతి గదులు -వాల్టేర్ రైల్వే డివిజన్ చర్యలు

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మహిళా ఉద్యోగుల కోసం సౌకర్య వంతమైన, గౌరవప్రద మైన పని వాతావరణాన్ని కల్పించే దిశగా వాల్టేర్ రైల్వే డివిజన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లలో మహిళలకు ప్రత్యేక విశ్రాంతి గదులను ఏర్పాటు చేశారు. మొదటి దశలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, సింహాచలం, పార్వతీపురం స్టేషన్లలో ఈ సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. భవిష్యత్తులో మరిన్ని స్టేషన్లలో కూడా ఈ సౌకర్యాలను విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విశ్రాంతి గదుల్లో కూర్చునే సదుపాయాలు, పడకలు, మరుగుదొడ్లు, వాష్‌రూమ్‌లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో మహిళా ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మహిళా శక్తిని ప్రోత్సహిస్తూ ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఇండియన్ బ్యాంక్ | పెందుర్తి శాఖ
డో.నెం.13-3, లక్ష్మీ నరసాయమ్మ వీధి, సుజాత నగర్, పెందుర్తి - 530051, ఫోన్.0891- 2549504

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : 1) శ్రీ జనపాల వెంకట రామకృష్ణ (ఋణగ్రహీత), తండ్రి: అర్జునరావు, డి.నెం.2-129/9/4, సాయిబుల వీధి, పులగాలిపాలెం గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం-531173, 2) శ్రీమతి సలుపు జ్యోతి (సహ-దరఖాస్తుదారు), భర్త: జనపాల వెంకట రామకృష్ణ, డి.నెం.2-129/9/4, సాయిబుల వీధి, పులగాలిపాలెం గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం-531173

డియర్ సర్ / మేడమ్

విషయం : మీ లోన్ అక్కౌంట్ నెంలు. Home లోన్ ఖాతా నెం.6583658542 మరియు సరళ్ లోన్ ఖాతా నెం.7469163938 ఇండియన్ బ్యాంక్, పెందుర్తి బ్రాంచ్

వ. నెం.	సౌకర్యం యొక్క స్వభావం	అక్కౌంట్ నెం	పరిమితి (రూ.లక్షలలో)	తేది:09-04-2026 నాటికి బకాయి
1	Home Loan	6583658542	రూ.23.00 లక్షలు	రూ.27,02,053/-
2	Saral Loan	7469163938	రూ.3.50 లక్షలు	

మీలో చెల్లించవలసిన బకాయి తేది:09-04-2026 నాటికి రూ.27,02,053/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల రెండు వేల యాభై మూడు రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై తేది:09-04-2026 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:09-04-2026 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:09-04-2026 నాటికి రూ.27,02,053/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల రెండు వేల యాభై మూడు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు తేది.09.04.2026న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినసూ మాకు తిరిగి వచ్చినది. తేది:09.04.2026 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది: 09-04-2026 నాటికి రూ.27,02,053/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల రెండు వేల యాభై మూడు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులలోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

తనఖా ఆస్తులు: విశాఖపట్నం జిల్లా, పెందుర్తి యస్ఆర్‌ఓ పరిధిలో, జివియంసి, విశాఖపట్నం పరిధిలో, పులగాలిపాలెం గ్రామం, సర్వే నెం.108/10లోని 120.00 చ॥గ॥లు లేదా 100.335 చ॥మీ॥ల విస్తీర్ణంలో 702 చ॥అ॥ల విస్తీర్ణంతో ఆర్‌సిసి స్లాబ్ నివాస ఇల్లు యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** లోకానం పద్మావతి గారి స్థలం, **దక్షిణం :** మేడిశెట్టి పెదతాత గారి స్థలం, **పడమర :** మేడిశెట్టి కనకరాజు & ఇతరుల స్థలం, **ఉత్తరం :** 30 అ॥ల రోడ్డు.

తేది : 09-04-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్

నాయకత్వ లక్షణాలకు మాక్ పార్లమెంట్లు దోహదం

గాజువాక,ఏప్రిల్ 22,ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే చట్టసభల పనితీరుపై అవగాహన పెంచుకోవాలని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా సూచించారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన ఖిమాక్ పార్లమెంటుఖికు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మహిళా రిజర్వేషన్ బిల్లుపై చేపట్టిన చర్చ, ప్రశ్నోత్తరాల సమయం రసవత్తరంగా సాగింది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్ ప్రేమకుమారి, అధ్యాపకులు అనసూయ దేవి, నయిజ్, తులసి పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

జీవీఎంసీ కార్మికుల సమస్యలు తీర్చకుంటే సమ్మె

గాజువాక, ఏప్రిల్ 22,ప్రభాతవార్త

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే మే నెలలో సమ్మెకు వెళ్తామని సీఐటీయూ జోన్ కార్యదర్శి గొలగాని అప్పారావు హెచ్చరించారు. బుధవారం వికాస్‌నగర్‌లో 64, 65 వార్డుల కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్లాప్ ఆటో లోడర్లకు 3 నెలలు, డైలీ వేజ్ కార్మికులకు 8 నెలల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారసత్వ ఉద్యోగాల కల్పనతో పాటు ఇతర విభాగాలకు వెళ్లిన పారిశుధ్య కార్మికులను తిరిగి రప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి, చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం దేవస్థానంలో కారుణ్య నియామకాలు

సింహాచలం, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఖాళీగా ఉన్న పోస్టులను కారుణ్య నియామకాల కింద భర్తీ చేస్తూ దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లెపల్లి వెంకట్రావు ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానంలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో, నిబంధనల ప్రకారం అర్హులైన ఇద్దరికి మాలి కేటగిరీలో నియామక పత్రాలను అందజేశారు. ముగ్గు యోగి ఎస్. రూప దేవి ఈ నియామకాలకు సంబంధించి ఈఓ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కారుణ్య నియామకం పొందిన అభ్యర్థులు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను విధిగా పోషించవలసి ఉంటుంది. ఒకవేళ కుటుంబ సభ్యులను నిర్లక్ష్యం చేసినట్లు రుజువైతే, వారి నియామకాన్ని రద్దు చేయడం జరుగుతుంది.అభ్యర్థులు హిందూ ధర్మాన్ని మరియు సంప్రదాయాలను పాటిస్తామని నోటరీ చేసిన అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది అన్నారు.

నడకపై పన్ను రద్దు చేయాలి: సిపిఎం డిమాండ్

విశాఖపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర కూటమి ప్రభుత్వం గ్రేటర్ విశాఖలో నడకపై పన్ను విధించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది. తక్షణమే ఈ పన్నును రద్దుచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేసారు. వాకర్స్ పైన, క్రీడాకారుల పైన పన్నులు వేయడాన్ని నిరశిస్తూ బుధవారం ఉదయం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఎదుట సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ పాలన తుగ్లక్ పాలనను మించిపోతుందని ఎద్దేవాచేశారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకొని వాకర్స్పై పన్ను వేయడం సిగ్గుచేటన్నారు. స్మార్ట్ సిటీలో పేద, మధ్యతరగతి ప్రజలు ప్రతి సేవకు పన్నులు చెల్లించడమేనా అని ప్రశ్నించారు. నడిచే దానికి పన్నువేయడం దేశంలో ఎక్కడా లేదన్నారు. నగరంలో పార్కులు, ఇండోర్ స్టేడియంలు, కళ్యాణమండపాలన్నీ ప్రైవేట్ వ్యక్తులకు దారాధత్తం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్పొరేషన్ నడుపుతున్న పార్కుల్లోనూ, స్టేడియంలో యూజర్ ఛార్జీలు విధించి ప్రైవేట్ వారికి పిపిపి పేరుతో కట్టబెడుతున్నారు. ఇప్పటికే ప్రజలపైన విద్యుత్ చార్జీలు, ఇంటిపన్నులు, ఖాళీస్థలాల పన్నులు, నీటి మీటర్లు, విద్యుత్ స్మార్ట్ మీటర్లు వంటి వాటిపై భారాలు వేసి పేద, మధ్యతరగతి ప్రజల ముక్కిపిండి వసూలు చేస్తున్నారన్నారు. అదిచాలక చంద్రబాబు తమ ఆరోగ్యాల రక్షణకోసం ఉదయం, సాయంత్రం నడిచే వాకర్స్పైన పన్ను విధించడం సరైందికాదు. తక్షణమే ఈ యూజర్ భారాలు రద్దుచేయాలి. లేని పక్షంలో ప్రజాగ్రాహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి వి. కృష్ణారావు, నాయకులు కె. కుమార్, ఎల్.జె. నాయుడు, జె. ఆర్.నాయుడు, చంద్రమోళి, ఎన్.వి.రమణ, ఆర్ శ్రీను, హైమ, చలపతి, దండు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ఈ నెల 27న జరిగే ఏయూ శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలను, ప్రముఖుల పర్యటనలను సమష్టి కృషి.. సమన్వయం వహించి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, లోపాల్లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీవీఐపీ, వీఐపీ ప్రోటోకాల్ అంశాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, వేదికపై కూర్చోబోయే ప్రముఖుల జాబితాను ఖరారు చేయాలని, ప్రజాప్రతినిధుల వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉప రాష్ట్రపతి హాజరు విషయమై నిర్ధారణ వచ్చిన వెంటనే గార్డ్ ఆఫ్ హానర్ ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి రాక కోసం కోస్టల్ బ్యాటరీ హెలిప్యాడ్‌ను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. వీవీఐపీలకు లైజన్ అధికారులను నియమించి, సమన్వయం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కాఫీ టేబుల్ బుక్ విడుదల, ఎంఓయూల సంతకాలు, ప్రముఖుల సన్మాన కార్యక్రమాలను ప్రణాళికాయుతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేదిక అందంగా తీర్చిదిద్దడం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గ్రీన్ రూములు, లాంజ్ గదులు ఏర్పాటు, గ్యాలరీలకు సూచిక బోర్డులు ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పార్కింగ్, తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని, మధ్యాహ్నం 2 గంటలలోపు విద్యార్థులంతా వచ్చి కూర్చునేలా చర్యలు తీసుకోవాలని జి సూచించారు. అతిథుల స్వాగతం, ఇతర ప్రోటోకాల్ అంశాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పార్కింగ్ ప్రాంతంలో లైటింగ్, ఎల్.ఈ.డి. స్క్రీన్లు, ఏయూ కన్వెన్షన్ సెంటర్లో తల్లిదండ్రులు, సాధారణ పౌరుల కోసం ప్రత్యేక ఎల్.ఈ.డి.లు పెట్టాలని, ప్రధాన కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా ప్రసారం చేయాలని చెప్పారు. ఎయిర్ పోర్టులో రిసెప్షన్ డెస్క్ పెట్టాలని సూచించారు. శానిటేషన్,

పార్కింగ్ జోన్లు, హెలిప్యాడ్, వేదిక రెండు వైపులా మెడికల్ క్యాంపులు, ఏఎల్ఎస్ అంబులెన్స్, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా జనరేటర్లు, ఫైర్ సేఫ్టీ దృష్ట్యా అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగిన వసతి సౌకర్యాలు కల్పిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయ అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీ విజయ్ మణికంఠ, ఇన్చార్జి డీఆర్వో టి. గోవిందు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్ 2026 ఫలితాల్లో ఆకాశ్ ముందంజ

- 197 అల్ ఇండియా ర్యాంకు పొందిన బేత సాయి ఆశిక్

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

విశాఖ మరియు విజయవాడలోని ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ విద్యార్థులు జేఈఈ మెయిన్ 2026లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. కేంద్రాలన్నింటిలోనూ ఉన్నత స్థాయి అకడమిక్ స్థిరత్వం మరియు బలమైన సిద్ధత ఈ ఫలితాలకు కారణమైంది. జేఈఈ మెయిన్ 2026 (రెండవ సెషన్)లో విశాఖపట్నం మరియు విజయవాడలోని ఆకాశ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. అనేక మంది విద్యార్థులు 99 శాతాంకానికి పైగా స్కోర్లు సాధించారు. ఈ సమూహంలో బెత సాయి ఆశిక్ 99.99 శాతాంకంతో అద్భుతమైన ప్రతిభ కనబరిచి అఖిల భారత ర్యాంక్ 197ను సాధించి ప్రాంతంలో అగ్రస్థానంలో నిలిచారు. బెత సాయి ఆశిక్‌తో పాటు వేమూరి సాయిసందీప్ (99.91 శాతాంకం), ప్రవమ్ కుమార్ (99.69 శాతాంకం), సునిత్ సేన్ (99.68 శాతాంకం), ప్రగడ ఫాల్గుని మాన్య (99.65 శాతాంకం), బోరెడీ జగన్ మోహన్ రెడ్డి (99.56 శాతాంకం), సూర్య లోకేష్ కల్లూరి (99.24 శాతాంకం) తదితరులు కూడా అత్యుత్తమ శాతాంకాలు సాధించి మంచి ప్రతిభను చూపించారు. విశాఖ (ద్వారకానగర్, మధురవాడ, గాజువాక), విజయవాడ (బెంజ్ సర్కిల్), కాకినాడ మరియు తిరుపతి కేంద్రాల విద్యార్థులు ఈ బలమైన ఫలితాలకు తమ వంతు సహకారం అందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అంతటా ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ నిరంతర అకడమిక్ ఫలితాల స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తుంది. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఏ) 2026 ఏప్రిల్ 20న విడుదల చేసిన ఫలితాల ప్రకారం, విశాఖపట్నం మరియు విజయవాడలోని ఆకాశ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జేఈఈ మెయిన్ 2026 (రెండవ సెషన్)లో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఫలితాలపై స్టేట్ హెడ్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి ,మిస్టర్ ధీరజ్ కుమార్ మిశ్రా, చీఫ్ అకాడమిక్ బిజినెస్ హెడ్ తినిళీలి స్పందిస్తూ, ఇలా పేర్కొన్నారు:"దేశవ్యాప్తంగా మా విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణ మరియు ఆకాశ్ లెర్నింగ్ ఎకోసిస్టమ్ బలాన్ని ప్రతిబింబిస్తుంది. వారి నిరంతర కృషి, నిర్మితమైన అకాడమిక్ ప్రోగ్రామ్‌లు మరియు నిపుణుల మార్గదర్శకత్వం సహాయంతో వారు అత్యుత్తమ ఫలితాలను సాధించగలిగారు. మా విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము." విద్యార్థులు తమ విజయానికి నిరంతర సాధన, కఠినమైన శిక్షణ, సమయానుకూల మార్గదర్శకత్వం మరియు క్రమం తప్పని అంచనాలు ముఖ్య కారణాలుగా పేర్కొన్నారు. ఇవి వారి లోపాలను ముందుగానే గుర్తించడానికి మరియు స్థిరంగా పనితీరును మెరుగుపరుచుకోవడానికి సహాయపడ్డాయి. నిర్మితమైన పాఠ్యప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం మరియు రెగ్యులర్ మాక్ టెస్టుల సహాయంతో వారు తమ బేసిక్ కాన్సెప్ట్స్‌ను బలపరచుకుని, పరీక్షలకు మెరుగైన సిద్ధత సాధించారు. జాతీయ పరీక్షల సంస్థ నిర్వహించే జేఈఈ మెయిన్, ఎన్ఐటీలు, ఐఐఐటీలు మరియు ఇతర కేంద్ర సహాయంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశానికి ప్రధాన ద్వారంగా పనిచేస్తుంది. అలాగే, ఇది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించేందుకు మార్గంగా నిలుస్తుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ద్వారా భారత సాంకేతిక సంస్థల్లో (ఐఐటీలు) ప్రవేశం లభిస్తుంది.

వనితా వేవ్ నడకను విజయవంతం చేయాలి..

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ సెంటర్ ఆధ్వర్యంలో వనిత వేవ్ 100 పేరిట నిర్వహిస్తున్న నడక కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినిలు పాల్గొని విజయవంతం చేయాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు కోరారు. బుధవారం ఉదయం ఆయన ఛాంబర్ లో ఏయూ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ శ్రీమతి ఆచార్య పల్లవి గారు వనితా వేవ్ నడక లో పాల్గొనాలని ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 న (శుక్రవారం) ఉదయం ఆర్ కే బీచ్ కాళీమాత దేవాలయం నుంచి నడక సాగుతుందని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో ఎయు పరిధిలోని అనుబంధ కళాశాల ల కు చెందిన మహిళా సిబ్బంది, విద్యార్థినులు, వివిధ విభాగాల మహిళా ఉద్యోగినులు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆరోగ్యవంతమైన జీవనానికి నడక అవసరమని, నడక కు ఉన్న ప్రాధాన్యత ను దృష్టి లో ఉంచుకొని ఈ వనితా వేవ్ నడక కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ శ్రీమతి ఆచార్య పల్లవి పాల్గొన్నారు.

ఉక్కు భూముల ఆక్రమణపై ఎమ్మెల్యే పల్లా ఆగ్రహం

- డిప్యూటీ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన శ్రీనివాసరావు
- అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదేశం

గాజువాక, ఏప్రిల్ 22,ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు కొరాడ పరిధిలోని ఉక్కు భూముల్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో స్పందించారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురు బాధితులు ఆయనను కలిసి తమ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 2016 పరిధిలోని ప్లాట్లకు సంబంధించి ఆన్‌లైన్ రికార్డుల్లో తమ పేర్లు స్పష్టంగా ఉన్నాయని, అయినా కొందరు వ్యక్తులు బరితెగించి అక్కడ అక్రమంగా కట్టడాలు చేపడుతున్నారని దళిత బాధితులు ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గతంలోనే స్టీల్ ప్లాంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్డీసీ) దృష్టికి తీసుకెళ్లినా అధికారులు స్పందించకపోవడాన్ని పల్లా శ్రీనివాసరావు తప్పుపట్టారు. వెంటనే చర్యలు చేపట్టాలి.. బాధితుల విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. ఎస్డీసీతో ఫోన్‌లో మాట్లాడారు. వివాదాస్పద స్థలంలో జరుగుతున్న నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవి అక్రమమని తేలితే వెంటనే తొలగించాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతోనైనా అధికారులు కదులుతారా లేదా అన్నది వేచి చూడాలి.

మాజీ సైనికుల వైద్యసేవలకు షిప్‌యార్డు ఊతం

- ఈసీహెచ్ఎస్ పాలీక్లినిక్‌కు అంబులెన్స్ అందజేత

గాజువాక,ఏప్రిల్ 22,ప్రభాతవార్త

దేశ రక్షణలో సేవలందించిన మాజీ సైనికుల ఆరోగ్య సంరక్షణకు హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) తనవంతు తోడ్పాటు నందించింది. సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో కొనుగోలు చేసిన ఒక అత్యాధునిక అంబులెన్స్‌ను ఈసీహెచ్ఎస్ (మాజీ సైనికుల ఆరోగ్య పథకం) పాలీక్లినిక్‌కు అందజేసింది. సోమవారం జరిగిన కార్యక్రమంలో హెచ్ఎస్ఎల్ డైరెక్టర్ (కార్పొరేట్ ప్లానింగ్ అండ్ పర్సనల్) కమొడోర్ రాకేష్ ప్రసాద్ ఈ వాహనాన్ని ప్రారంభించి, అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు అత్యవసర సమయాల్లో వైద్య సేవలు మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో ఈ అంబులెన్స్‌ను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. సకాలంలో ఆసుపత్రులకు తరలించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఈసీహెచ్ఎస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ అధికారులు, సిబ్బంది, పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

10వ వార్డులో సర్వీస్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డులో బుధవారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డు మాజీ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జీవీఎంసీ నిధులతో సుమారు 1 కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ పైడిమాంబ అమ్మవారు గుడికి ఎదురుగా సర్వీస్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాదు అప్పలనాయుడు, వేమల వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్సు, కిల్లంపల్లి రమణి, ఎస్సి జి నగర్ సంగం,వివేకానంద నగర్ అధ్యక్షులు సన్యాసినాయుడు, ఆదర్శనగర్ సంఘం అధ్యక్షులు, నాయుడు ఇందిరానగర్ అధ్యక్షులు వెంకట్రావు, విశ్వేశ్వరరావు వివిధ గ్రామ సంఘాల పెద్దలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

ఎట్టకేలకు పొట్నూరు గ్రామ కాజువే నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన గంటా

పద్మనాభం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలో పొట్నూరు గ్రామ ప్రారంభంలో ఉన్న గెడ్డపై కాజువే నిర్మాణానికి బుదవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎట్టకేలకు శంఖుస్థాపన చేసారు.వర్షాకాలంలో కాజువేపై నీరు ప్రవహించి నపుడు రెండుముఇడు రోజులు రాకపోకలు నిలిచిపోవడమనే విషయం స్థానిక నాయకులు గంటా దృష్టికి తీసుకెళ్లడం వల్ల స్పందించి ఏభై లక్షల రూపాయలు మంజూరు చేయించారని ఆర్ అండ్ బి శాఖ అధికార్లు చెప్పారు.అయితే ఈ కాజువేను మూడు నెలలో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం కొవ్వడ గ్రామంలో పిత్రివియోగం చెందిన కోన శ్రీనును గంటా శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రమణ, నాయకులు దాము,నందీష్, డిఈఈ గంగరాజు, అధికారులు చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, పి ఎల్ ఎన్ రాజు పాల్గొన్నారు.

మే నెల రెండున అనంతపద్మనాభస్వామి సన్నిధికి రానున్న చాగంటి

పద్మనాభం,ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి సన్నిధికి మే నెల రెండువ తేదీన ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో రానున్నారు. అదే రోజున సాయంత్రం కుంతీమాధవస్వామి ఆలయ పాంగణంలో ఏర్పాటు చేయనున్న ఆధ్యాత్మిక సభలో చాగంటి ప్రవచనాలు చెప్పనున్నారని గంటా శ్రీనివాసరావు చెప్పారు.ఈ మేరకు గంటా బుధవారం అనంతుని ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పూజలు చేసారు. అనంతరం కొండపైన,కొండ దిగువున ఉన్న కుంతీమాధవస్వామి ఆలయ ప్రాంగణాలను సభలు ఏర్పాటుకు పరిశీలించి చివరికి కుంతీమాధవస్వామి ఆలయ ప్రాంగణంను ఎంపిక చేసినట్లు చెప్పారు. కొండపైన దంపతులు కళ్యాణం జరుపుకోవడానికి కళ్యాణమండపంను,ఘాట్ రోడ్డు మార్గం మధ్యలో ఆంజనేయస్వామి విగ్రహం, కన్నయయ కోనేరు అభివృద్ధి,ఘాట్ రోడ్డు ప్రారంభంలో ముఖద్వారం ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కె.రమణ,డైరెక్టర్లు లీలావతి, నందిని, డి ఎల్ డి ఎ చైర్మెన్ వెంకటప్పడు, నాయకులు దాము, రామరాజు,ఎర్రినాయుడు, పావని, సత్యనారాయణ, పైడినాయుడు, మహంతి రమణ, బుచ్చిపంతులు,మహేష్,చైర్మెన్లు శ్రీను, అన్నమయ్య,గణేష్, పాల్గొన్నారు.

ముడసర్లోవలో పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ ..

- భవనం అభివృద్ధి దిశగా ఆదాయ మార్గాలను అన్వేషించండి..
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

ఆరిలోవ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

విశాఖ నగరం లోగల ముడసర్లోవ సమీపంలో గల పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని అభివృద్ధి పరిచి జీవీఎంసీకి ఆదాయ మార్గాలను అన్వేషించాలని అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మకు, ప్రధాన ఇంజనీర్ పీవీ సత్యనారాయణ రాజు, ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్ లకు కమిషనర్ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన ముడసర్లోవ సమీపంలో గల పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని , పరిసరాలను క్షుణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ కి అతిపెద్ద ఆస్తిగా పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రదేశం ఉందని, ఆ భవనాన్ని అభివృద్ధి పరిచి జీవీఎంసీకి ఆదాయ మార్గంగా చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతమంతా కలియ తిరిగి భవనం యొక్క పూర్తి వివరాలను, విస్తీర్ణం, భవనాల కొలతలు, ఇదివరకు నెలకు అద్దె రూపంలో ఎంత ఆదాయం జీవీఎంసీకి సమకూరిందని జోనల్ కమిషనర్ కె. శివ ప్రసాద్ ను అడిగి తెలుసుకుని, భవనంలో, భవనం చుట్టూ వ్యర్థాలు, తుప్పలు పేరుకుపోయి ఉన్నందున వెంటనే వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఆ భవనాలలో నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ ,సివరేజ్, శానిటేషన్, టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాల పై కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. 33 వేల చదరపు అడుగులు గల భవనాలను అద్దెకు ఇవ్వడం ద్వారా జీవీఎంసీకి ఆర్థిక లబ్ధి చేకూరుతుందని ఆ దిశగా పరిశ్రమలకు గాని, ఐటీ, కార్పొరేట్ సంస్థలకు గాని అద్దెకు ఇచ్చేదా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ కొరకు ఆసక్తిదారులను ఆహ్వానించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ఆ ప్రాంగణంలో ఏ ఏ కార్యాలయాలు నిర్వహిస్తే జీవీఎంసీకి లాభదాయకంగా ఉంటుందని తగు సూచనలను అందించవలసిందిగా వారికి కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ శాంతిరాజ్, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్, రెవెన్యూ అధికారి ఏ అప్పలరాజు, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కోన తాతారావును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఏప్రిల్ 22,ప్రభాతవార్త

:అస్వస్థతతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డీసీసీబీ చైర్మన్, జనసేన గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోన తాతారావును బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పరామర్శించారు. గాజువాకలోని ఆర్కే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాతారావును కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు కృష్ణమూర్తి, చైతన్యలతో మాట్లాడి తాతారావుకు అందుతున్న వైద్య సేవలను పల్లా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేదపాఠశాల ఆవరణలో గోశాల నిర్మాణానికి ఎమ్మెల్యే సుందరపు భూమిపూజ

ఎలమంచిలి, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త)

స్థానిక గౌడ జగ్గిమాంబ స్మారక వేద పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం భూమి పూజ నిర్వహించారు. శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆయన కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ, మన సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, వేద విద్య నేర్చుకునే విద్యార్థుల మధ్య గోశాల ఏర్పాటు చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే రోజుల్లో ఈ గోశాల ద్వారా ఉత్తమ సేవలందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ

కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, బొద్దపు శ్రీను, ఊటకూరి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు,పిట్టా శ్రీనివాస్ ,పాఠశాల గౌరవ అధ్యక్షులు సోమేశ్వరరావు, సెక్రటరీ పెద్దింటి మూర్తి, రావికొండ శ్రీను, భాగవతుల సాయి, అనిశెట్టి శ్రీనివాస్, ఆకొండి సాయి, కాలనాథభట్ల వెంకటేష్, కూటమి నాయకులు పాల్గొని గోశాల నిర్మాణానికి తమ మద్దతు ప్రకటించారు. భూమి పూజ అనంతరం వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు.

ముఖాలు కడగండి వాహనాలు నడపండి

- కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు

కసింకోట, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త)

ముఖాలు కడగండి వాహనాలు నడపండి అనే వినూత్న రీతిలో కసింకోట అల్లు స్వామి నాయుడు కార్యక్రమం చేపట్టారు. అర్ధరాత్రి వేళ లారీల బస్సుల డ్రైవర్లు నిద్ర మత్తులో వాహనాలు నడపకుండా ఒకసారి ఆగి ముఖాలు కడుక్కొని తిరిగి వాహనాలు నడపాలని సిఐ స్వామి నాయుడు డ్రైవర్లకు నీటితో ముఖాలు కడిగించారు. అనంతరం వాహనాలు నడపాలని డ్రైవర్లకు సీఐ సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారణ చేయంగా తన సిబ్బందినీ బృందాలుగా చేసి మండల పరిధిలో జాతీయ రహదారి పొడవున లారీలు, బస్సుల కార్లు, ఆటోల డ్రైవర్లకు ముఖాలు కడిగించి వాహనాలను నడపాలన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లతో సిఐ స్వామి నాయుడు మాట్లాడుతూ రెప్పపాటు సమయంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయన్నారు. డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు చోటు చేసుకోవన్నారు. డ్రైవర్ల యొక్క కుటుంబ సభ్యులు వీరిపైనే ఆధారపడి ఉంటారని, కుటుంబ సభ్యుల ను కూడా దృష్టిలో ఉంచుకొని డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. సీఐ స్వామి నాయుడు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వాహన డ్రైవర్లు శభాష్ సిఐ గారు అని ప్రశంసించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి డిఎస్పి ఎం శ్రావణి ఆదేశాల మేరకు డ్రైవర్లకు "ఫేస్ వాష్" కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిఐ స్వామి నాయుడు తెలిపారు.

ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించండి ఉపాధ్యాయులు ఇంటింట ప్రచారం

కసింకోట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం బయ్యవరం, రామన్నపాలెం, విస్సన్నపేట తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. అందువలన ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలన్నారు. పిల్లల తల్లిదండ్రులకు ఎటువంటి ఖర్చు లేకుండా పిల్లల చదువుకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, అచ్చు పుస్తకాలు, నోటు పుస్తకాలు, బూట్లు ప్రభుత్వం ఇస్తుందని తల్లిదండ్రులకు తెలిపారు. తల్లిదండ్రులు సహకరించి ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు మల్ల రామానాయుడు, నాగలక్ష్మి, కుమారి, డి. శ్రీదేవి, వీరమనీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు సభను విజయవంతం చేయాలి

అనకాపల్లి ఏప్రిల్ 22 ; (ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నూతనంగా ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి రాంబిల్లి కు విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్

భీమరశెట్టి రామ్కి సూచనల మేరకు ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయడానికి కూటమి నాయకులుతో బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గానికి సీఎం సభకు ఏర్పాట్లు విజయవంతం చేయడానికి నియమించిన ఇంచార్జ్, చీపురుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు కిమిడి కళావెంకట్రావు కుమారుడు కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు ప్రజలను తరలించే తరుణంలో కలుగు ఇబ్బందులు గురించి వివరించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మల్లిక్ నాయుడు మాట్లాడుతూ రాంబిల్లి లో జరుగు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు. నాయకులు చెప్పిన ఇబ్బందుల గురించి సానుకూలంగా స్పందించి అధిష్టానానికి తెలియజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి కసింకోట మండలం, అనకాపల్లి పట్టణ వార్డుల ఇన్చార్జులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎస్ రాయవరంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

(ఎస్ రాయవరం ఏప్రిల్ 22 ప్రభాతవార్త)

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామ పంచాయితీ హెల్త్ క్లినిక్ సెంటర్లో బుధవారం సర్వసిద్ధి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిణి ఆర్. సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయుష్ శాఖ డైరెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు నెలకు 10 గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరంలు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో గ్రామాల్లో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు, గ్యాస్టిక్ చర్మ వ్యాధులు,దగ్గు,జ్వరం అన్ని రకాల వ్యాధులకు మా డిస్పెన్సరీ సర్వసిద్ధి హాస్పిటల్లో సుమారు 10 లక్షల రూపాయల మందులు వరకు అందుబాటులో ఉన్నాయన్నారు.వ్యాధుల బారిని పడకుండా ముందుగా తగు జాగ్రత్తలు తీసుకోని మందులు వాడి వ్యాదులు రాకుండా ఉండవచ్చని ఆమె తెలియజేశారు.

పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్

అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 22 (ప్రభాతవార్త)

ఏ ఎం ఏ వి ఎం రోటరీ కంటి హాస్పిటల్ నందు బుధవారం ఆరుగురికి ఐఓ ఎల్ కంటి ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్‌నీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ఆపరేషన్ తర్వాత మందులను రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా సెక్రెటరీ బాబి, రోటరీ హాస్పిటల్ చైర్మన్ రమణాజీ బుద్ధ ,కో చైర్మన్ కే సతీష్ ,సానా త్రినాథ్ ,సోమ సుందర్ రాజేశ్వరి ప్రసాద్, గౌరీపతి ,గోస్ హాస్పిటల్ సెక్రటరీ చిన్న రాము, అచ్యుతరామయ్య, బుద్ధ సత్యనారాయణ, సర్వారం వెంకటరాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దోమలపై యుద్ధం.. రాజయ్యపేటలో దోమల మందు పిచికారీ..!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలం లోని రాజయ్య పేట గ్రామంలో రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మాత్యులు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు దోమల నివారణకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు గ్రామం అంతా దోమల మందు మందు పిచికారీ చేశారు. పాయకరావుపేట నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ల నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి నక్కపల్లి మండల తహసిల్దార్ బి. చిన్ని కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కాకర సత్యం పర్యవేక్షణలో, రాజయ్యపేట కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలో దోమల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అన్ని వీధుల్లో దోమల మందు పిచికారీ చేసి పారిశుధ్యం నిర్మూలనపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్య లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని నాయకులు పిక్కి గంగరాజు ,సత్తయ్య, కోదండ రావులు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు హోం మంత్రి అనిత ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, శ్రీను, అప్పలరాజు తదితరు పాల్గొన్నారు.

వేర్వేరు సంఘటనలలో ముగ్గురు మృతి.! ఒకనికి తీవ్ర గాయాలు..

(నక్కపల్లి రూరల్/ అడ్డు రోడ్డు,ప్రభాతవార్త)

మండలంలోని వేర్వేరు ప్రమాదాల్లో మంగళవారం ముగ్గురు మృతి చెంది ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన..! నక్కపల్లి మండలం ఉద్దండ పురం రహదారిపై మంగళవారం ఉదయం రోడ్డు దాటుతుండగా ఒక వృద్ధురాలని ప్రైవేట్ ట్రావెల్స్ బస్ అదుపు తప్పి ఢీకొట్టడంతో మృతి చెందింది. ఉద్దండ పురం గ్రామానికి చెందిన అర్సి నూకరాజు (74) ,తుని ఆసుపత్రికి వెళ్లి తిరిగి ఉద్దండపురం గ్రామానికి వచ్చేందుకు ఆటోలో వచ్చి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా తుని నుంచి విశాఖపట్నం వైపు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో వృద్ధురాలు నూకరాజు అక్కడికక్కడ మృతి చెందింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా మండలంలోని వేంపాడు జాతీయ రహదారిపై మండలంలోని నెల్లిపూడి గ్రామానికి చెందిన పెదపూడి ఆచారి (46)గ్రామంలో పని చేసుకుని రోడ్డు దాటుతుండగా అతి వేగంగా కాకినాడ జిల్లా తుని నుంచి అనకాపల్లి వైపు వస్తున్న పల్సర్ బైక్ ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పల్సర్ బైక్ తో ఢీ కొట్టిన కాకినాడ జిల్లా గొల్లప్రోలు కు చెందిన శేఖర్ తీవ్రంగా గాయపడ్డాడు. మృతులు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సోదరుడు మృతితో మనస్థాపానికి గురైన అన్నయ్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన.. మండలంలోని రమణయ్యపేట గ్రామానికి చెందిన

కర్రీ నరేంద్ర సోదరుడు కుమార్ నాలుగు రోజుల క్రితం అప్పుల బాధ తాళలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన విషయం తెలిసినదే.! ఈ బాధ నుండి కుటుంబం దుఃఖంలో ఉండగా సోదరుడు మృతి పట్ల మనస్థాపాన గురై ఆదివారం అన్నయ్య నరేంద్ర (40) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన వెంటనే బంధువులు కాకినాడ జిల్లా తుని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కెజిహెచ్ కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారని సిఐ జూరెడ్డి మురళి తెలిపారు. జరిగిన సంఘటనల విషయమై సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వడ్డాదిలో ప్రభుత్వ భూముల రక్షణకు వినతిపత్రం

బుచ్చయ్య పేట ఏప్రిల్ 22 ప్రభాతవార్త

వడ్డాది గ్రామములో గల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ బుచ్చయ్యపేట మండలం తహసిల్దార్ లక్ష్మీ, ఎండిఓ కార్యాలయ ఏవోకి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతి పత్రాన్ని వడ్డాది పిఎసిఎస్ చైర్మన్ మరియు టిడిపి టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే భూములు రక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డాది టిడిపి టౌన్ ఉపాధ్యక్షులు ముత్యాల సూరిబాబు, టిడిపి సీనియర్ నాయకులు కోరుకొండ గురుమూర్తి, తలారి శంకర్, దండి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

సీఎం పర్యటన వేళ పూడిమడకలో శాంతియుత నిరసనకు సిద్ధం..

- మత్స్యకారుల సమస్యల పరిష్కారం డిమాండ్"

(అచ్చుతాపురం ఏప్రిల్ 22 ప్రభాతవార్త)

అచ్యుతాపురం పూడిమడక గ్రామంలో మత్స్యకారులు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాంబిల్లి మండలంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో మత్స్యకారులు శాంతియుత నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారు. గజిరెడ్డిపాలెం సమీపంలో"రెన్యూ" సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న సౌర విద్యుత్ ప్రాజెక్టు భూమి పూజకు సీఎం విచ్చేయనున్న నేపథ్యంలో, తమ గ్రామానికి సంబంధించిన ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లేందుకు మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద మత్స్యకార గ్రామంగా గుర్తింపు పొందిన పూడిమడకలో అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామ సమీపంలో ఏర్పాటు చేయనున్న"బ్లూజెట్" ఫార్మా కంపెనీని రద్దు చేయాలని, పూడిమడక ఫిషింగ్ హార్బర్ పనులను పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా వేట నిషేధ కాలంలో ప్రభుత్వం ప్రకటించిన ..20,000 భృతిని అర్హులందరికీ సకాలంలో అందించాలని కోరుతున్నారు. డీజిల్ ధరల పెరుగుదలతో వేట కష్టతరమైందని, డీజిల్ సబ్సిడీని పెంచాలని, ఏపీఐఐసీ-బ్రాండిక్స్ పెండింగ్ ప్యాకేజీలను వెంటనే విడుదల చేయాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. సెజ్ పరిశ్రమల వల్ల ఉత్పన్నమవుతున్న కాలుష్యంతో మత్స్య సంపద దెబ్బతింటోందని, దీనికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలని కోరుతున్నారు. అలాగే స్థానిక నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఫార్మా కంపెనీల నుంచి వెలువడుతున్న వాయు, జల కాలుష్యం నుంచి తమ ప్రాణాలను రక్షించాలని, ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. ఉప్పు టేరు కాలుష్యానికి పాల్పడుతున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు, వాసుపల్లి శ్రీనివాసరావు, ఉమ్మిడి జగన్, ఉమ్మిడి అప్పారావు, మేరుగు అప్పలరాజు, ఎరిపిల్లి పైడియ్య, ఎరిపిల్లి భాను, గణగాళ్ల దేవుడు, చోడిపల్లి అచ్చయ్య, ఉమ్మిడి సత్తిబాబు, కొండల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఎండీఎస్ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి లచ్చన్న

కశింకోట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పీఎండీఎస్ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా ప్రకృతి వ్యవసాయ వనరుల అధికారి లచ్చన్న అన్నారు. బుధవారం మండలంలోని సుందరయ్యపేట గ్రామంలో బి.అర్.సి సెంటర్ పీఎండీఎస్ విత్తనాల కిట్టులను లచ్చన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్కు ముందు వేసవిలో విత్తుకునే ప్రీ మాన్సూన్ సోయింగ్ (పీఎండీఎస్) విధానం రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. గతంలో భూసారం పెంపునకు మాత్రమే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగు, పిల్లి పెసర, జనుము వంటివి సాగు చేసేవారనీ, ప్రస్తుతం అందుకు భిన్నంగా రుతుపవనాల రాకకు ముందు పీఎండీఎస్ వ్యవసాయాన్ని కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అందు కోసం ప్రత్యేకంగా తయారు చేసిన విత్తనాలు పంపిణీ చేస్తోందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, పెట్టుబడి వ్యయాన్ని తగ్గించి ఆదాయం పెంచే దిశగా ప్రణాళికలు రూపొందించిందన్నారు. సాధారణంగా రైతులు పంటలను వర్షాలు పడిన తర్వాత అదను సమయంలో విత్తనాలు నాటుతారన్నారు. అయితే పీఎండీఎస్ విధానం అందుకు భిన్నంగా వర్షాలకు ముందే విత్తనాలు వేస్తారన్నారు. వేసవి దుక్కులతో పొలాలు సిద్ధం చేసి నవధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, అపరాలు, చిరుధాన్యాలు, నూనె గింజలు వంటి విత్తనాలు వానకాలానికి ముందే భూమిలో చల్లాలన్నారు. వేసవిలో కురిసే అకాల వర్షాలకు అవి మొలకెత్తుతాయన్నారు. తొలుత ఆకుకూరలు, తర్వాత కూరగాయలు కోతకు వస్తాయనీ. చివరగా చిరుధాన్యాలు, అపరాలు పండుతాయన్నారు. ఇలా అన్నింటిని విక్రయిస్తే రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు.సుందరయ్యపేట బి.అర్.సీ సెంటర్ పరిధిలో 250 కిట్లు సిద్ధంగా చేశామని చెప్పారు. కార్యక్రమంలో బి.అర్.సి సెంటర్ ఓనర్ కుంద్రాపు అరుణ,మండల ప్రకృతి వ్యవసాయ ఇంచార్జ్ డి.రమణ,ఐ.సి.అర్.పి చిన్నతల్లి ఉన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత"

బుచ్చయ్యపేట ఏప్రిల్ 22 ప్రభాతవార్త

బుచ్చయ్యపేట సెక్షన్ పరిధిలోని రాజం సబ్ స్టేషన్‌కు చెందిన 11 కేవీ పెద్ద మదన పేట ఫీడర్ మరియు పోలేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని దిబ్బిడి ఫీడర్ కింద వచ్చే పలు గ్రామాలలో తేది (2304 2026) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు నర్సీపట్నం డివిజన్ ఏపీ ఈపిడిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ తెలిపారు. చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లకు అడ్డంకిగా మారకుండా తొలగింపు పనులు చేపడుతున్న నేపథ్యంలో, ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు.ఈ విద్యుత్ నిలిపివేత కారణంగా పెద్ద మదిన,చిన మదిన, ఐతం పూడి, కే పి అగ్రహారం, పైడం పేట కొండ పాలెం గ్రామాలు ప్రభావిత మవుతాయి. అలాగే పోలేపల్లి సబ్ స్టేషన్ శ్రీ రామాపురం, గోన్నావనిపాలెం గ్రామాల్లో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.విద్యుత్ లైన్ల భద్రత, నిరంతర సరఫరా కోసం ఈ పనులు అత్యవసరమని అధికారులు తెలిపారు.ప్రజలు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని కోరారు.

అనకాపల్లిలో మానసిక వికలాంగుల కోసం మనోవికాస కేంద్రం

అనకాపల్లి ఏప్రిల్ 22 : (ప్రభాతవార్త)

శారద నగర్ ఏడో వీధిలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేకంగా శ్రేయ మనోవికాస కేంద్రం ప్రారంభమైంది. నాగవరపు శేషవల్లి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని బుధవారం జిల్లా విశ్రాంత ఉప విద్యాశాఖాధికారి కె.వి గౌరీపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి ప్రాంతంలో మానసిక వికలాంగుల కోసం విద్యాసంస్థలు, వసతిగృహాలు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారన్నారు. వికలాంగులకు వారిలో ఉన్న వైఖల్యం ఆధారంగా విద్యాబోధన చేయడం సులభం అయిందన్నారు. కానీ మానసిక వికలాంగులకు విద్యాబోధన, నివాసం ఏర్పాటు చేయడం చాలా కష్టసాధ్య అన్నారు. వీరికి జీవితాంతం బోధన, వసతి అవసరం అవుతుం దన్నారు. అనకాపల్లి ప్రాంతంలో సేవా భావంతో ఇటువంటి విద్యాసంస్థను ప్రారంభించడం అభినందనీయమన్నారు. శ్రేయ మనోవికాస కేంద్రం జిల్లాతో పాటు, గతంలో అనకాపల్లిలో కూడా సుదీర్ఘ కాలం పాటు మానసిక వికలాంగులకు సేవలందించిన చరిత్ర కూడా ఉందన్నారు. ట్రస్ట్ బాధ్యుడు వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ తన భార్య దివంగత నాగవరపు శేష వల్లి పేరిట ఫస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా మానసిక వికలాంగుల కోసం నిస్వార్థంగా తమ వంతు సహాయాన్ని అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు

వచ్చామన్నారు. ట్రస్ట్ బాధ్యులు డాక్టర్ పి ఉషాదేవి, డాక్టర్ కేయూ గిరిధర్ లు మాట్లాడుతూ తల్లిదండ్రుల నుంచి పలు సంస్థల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు అనకాపల్లిలో మరలా శ్రేయ మనోవికాస కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. అందుకు అనుగుణంగా మంచి సదుపాయలతో కూడిన భవనం కూడా అందుబాటులోకి వచ్చింది అన్నారు. తమకు ఇప్పటికే పెందుర్తి, విశాఖపట్నంలో మానసిక వికాస కేంద్రాలు విజయవంతంగా నడుస్తున్నాయి అన్నారు. అదే స్ఫూర్తితో జిల్లాకేంద్రం అనకాపల్లిలో కేంద్రాన్ని మరలా ప్రారంభించామన్నారు. మానసిక వికలాంగులకు ఇతర వికలాంగులకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. వీరికి జీవితాంతం వసతి, శిక్షణ అవసరం అవుతుందన్నారు.అలాగే వీరిని ఎలా చూసుకోవాలో తల్లిదండ్రులకు కూడా తరచూ మేము శిక్షణలు ఇస్తామన్నారు. వీరికి సహకరించడానికి కేంద్ర ప్రభుత్వం కూడా కృషి చేస్తోందన్నారు. త్వరలోనే స్పెషల్ ఎడ్యుకేషన్ శిక్షణ కేంద్రాన్ని కూడా ఏర్పాటుచేసి ఆసక్తి ఉన్న అభ్యర్థులకు ఉపాధ్యాయులుగా శిక్షణ అందిస్తామన్నారు. మానసిక వికలాంగుల సంరక్షణ కు వీరు ఉపయోగపడతారన్నారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రభు వరప్రసాద్ మాట్లాడుతూ శ్రేయ మనోవికాస కేంద్రాన్ని మానసిక వికలాంగుల విద్యార్థులకు ఒక ఆలయంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. మానసిక వికలాంగులకు వారి దిన చర్యలు వారు నిర్వహించుకునే విధంగా శిక్షణ అందిస్తామన్నారు. అలాగే వారి తల్లిదండ్రులు మనోధైర్యాన్ని నింపడానికి కృషి చేస్తామన్నారు. అనకాపల్లి ప్రాంతంలో మానసిక వికలాంగుల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మనోవికాస కేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనియమని డాక్టర్ బుద్ధ సోమేశ్వరరావు అన్నారు. సాయి శర్మ, సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లమ్మతల్లి గృహ జాతర పోస్టర్స్ ఆవిష్కరణ

డుంబ్రిగుడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండలంలోని సాగర పంచాయతీ అడపవలస గ్రామంలోగల శ్రీశ్రీశ్రీ మల్లమ్మ తల్లి గృహ జాతర పోస్టర్‌ను బుధవారం ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడపవలస గ్రామ సమీపంలో కొండ మధ్యలో వెలసిన గిరిజన ప్రాంత ఆరాధ్య దైవం భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ మల్లమ్మ తల్లి గృహ జాతర ఈనెల 29న బుధ వారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని వారు చెప్పారు. యావన్మంది ప్రజాలు భక్తులు అమ్మవారి దర్శన తీర్థప్రసాదాలతో పాటు ఆ తల్లి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సలహాదారులు, బి.సాయిమూర్తి, అధ్యక్ష, కార్యదర్శులు తామర్ల సూర్యనారాయణ, బురిడి మోహన్ రావు, కొర్ర తిరుపతి, తామర్ల వెను బురిడి నుకరాజు, వంతల సురేష్ కుమార్, పాలకి శ్రీకాంత్, చెడ్డ శివకుమార్ చెడ్డ మశదేవ్ తామర్ల పాపారావు చెడ్డ కమేశ్వరవు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నారీ శక్తి వందన్ అభినయంపై అవగాహన

అరకులోయ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బుధవా రం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే నారీశక్తి వందన్ అభినయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ ఇండియా కూటమి తీరును భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మట్టం శాంతకుమారి, మహిళా యువ మోర్చా అధ్యక్షురాలు కేజీయ రాణి, యువ మోర్చా అధ్యక్షులు గోపాల్ పాత్రుడు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామచందర్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి మోనిక , లైకోన్, కృష్ణ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చేరుకుని మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రాము ఖ్యతను వివరించారు. అదే విధంగా మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ ఇండియా కూట మి తీరును వివరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ అభినయం)ను కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అడ్డుకోవడం తగదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అంటే మహిళల అభివృద్ధిని అడ్డుకోవడమేనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరిని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. మహిళల సాధికారతకు దేశ ప్రధాని మోదీ ఒకవైపు కృషి చేస్తుంటే, మరొక వైపు కాంగ్రెస్ పార్టీ దాన్ని అడ్డుకుని మహిళలకు అన్యాయం చేసిందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో మహిళలు తమ ఓటుతో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. మహిళా ఓటర్ల ఆగ్రహానికి కాంగ్రెస్ గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటే కుటుంబ పాలన అని విమర్శించారు. అనంతరం మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల కాంగ్రెస్, ఇండి యా కూటమి వ్యవహరించిన తీరును నిరసిస్తూ బిజెపి నాయకులు నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని, మూడు దశాబ్దాల మహిళా రిజర్వేషన్ కలను చెరిపే వేసిన ప్రతిపక్షం, మహిళా సమాజానికి రాజకీయ పక్షాలు క్షమాపణ చెప్పాలి, మహిళా బిల్లును అడ్డుకోవడం మహిళలకు ద్రోహం అనే ప్లే కార్డులను విద్యార్థినిలతో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రదర్శించారు.

25 లోగా హౌసింగ్ లబ్ధిదారులంతా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల హౌసింగ్ లబ్ధిదారులంతా ఈనెల 25 శనివారంలోగా హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ముంచంగిపుట్టు మండల హౌసింగ్ ఏఈ సిహెచ్ కృష్ణారావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం ద్వారా ముంచంగిపుట్టు మండలంలో 6 వేల 130 మంది సర్వే ద్వారా హౌసింగ్ లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. వీరిలో ఇప్పటివరకు 48 90 మంది లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారని మిగిలిన వారు 1240 మంది ఇంకా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉందని వీరంతా ఈనెల 25 శనివారంలోగా హౌసింగ్ లబ్ధిదారులంతా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని లేకుంటే పథకం రద్దు అవుతుందని ఆయన అన్నారు. లబ్ధిదారులంతా సంబంధిత పూర్తి పత్రాలతో హౌసింగ్ కార్యాలయానికి వచ్చి వారి పత్రాలను సమర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సిహెచ్ కృష్ణారావుతో పాటు వర్క్ ఇన్స్పెక్టర్ కిముడు. కృష్ణారావు, డీఈవో ఆర్. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అరకు పి.నరినిని సందర్శించిన రాష్ట్ర అటవీ శాఖ పీసీసీఎఫ్

డుంబ్రిగుడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండలంలోని అరకు పీనరిని రాష్ట్ర అటవీ శాఖ పిసిసిఎఫ్ డాక్టర్ పి.వి చలపతిరావు బుధవారం సందర్శించి తనిఖీ చేశారు. ఆయనతోపాటు విశాఖ పట్నం సర్కిల్ సిసిఎఫ్ బిఎం థివాన్ మైధీన్, అల్లూరి జిల్లా డిఎఫ్ఓ కే ఉమామహేశ్వరి, విశాఖ సర్కిల్ ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ సునీల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ప్రాంతం అరకు పినరీని సందర్శించి పరిశీలించారు. పర్యాటకులకు కావలసిన సౌకర్యాలు, ఆకర్షితమైన, ఆహ్లాదకరమైన విజ్ఞానాన్ని పెంపొందించే వాటి రూపకల్పన వంటి అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. పర్యాటకంగా ప్రఖ్యాతిగాంచిన ఈ అరకు పీ నరీనీ మరింత సౌకర్యవంతంగా అభివృద్ధి పరిచి పర్యాటకులకు ఆకర్షించే విధంగా రూపకల్పన చేయాలని, స్థానిక గ్రామస్తులతో పాటు మిగిలిన పరిసరాల గ్రామాల యువతకు కూడా ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు పిసిసిఎఫ్ చలపతిరావు ఆదేశించారు. కార్యక్రమంలో అరకు రేంజ్ అధికారి బి కోటీశ్వరావు, సెక్షన్ ఆఫీసర్ కృష్ణం నాయుడు, బీట్ ఆఫీసర్ పి ఉద్దంగి, అరకు, అనంతగిరి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది, శాంతినగర్ విఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు ముగిసిన శిక్షణ తరగతులు

అరకులోయ, ఏప్రిల్ 22, ప్రభాత వార్త: అరకులోయ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జనగణనపై ఇన్యూమేరేటర్, సూపర్వైజర్లకు జరుగుతున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిసాయి. ఈనెల 13వ తేదీన ప్రారంభమైన శిక్షణ తరగతులు మూడు విడతలుగా జరిగాయి. మొదటి బృందం ఈనెల 13 నుండి 15 వరకు శిక్షణ జరగగా రెండవ బృందం కు 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు, మూడవ బృందానికి ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు, తొమ్మిది రోజులపాటు శిక్షణ కొనసాగింది. ఈ శిక్షణ తరగతులలో ఎం పాల్, ప్రసాద్‌రావు మాస్టర్లు పాల్గొని శిక్షణ అందించారు. కాగా శిక్షణలో మూడు విడతలు గా 135 మంది శిక్షణ పొందారు . కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో ప్రసాద్, ఆర్ఐ శంకర్రావు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధంగా సూర్యనారాయణ ఆలయం

పాడేరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఈ నెల 27వ తేదీ పాడేరు మండలం డి.గొందూరు పంచాయితీ సుకూరుపుట్టు సూర్యనగరంల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శా ఖ సిజిఎఫ్ నిధులతో నిర్మించిన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం, శ్రీ గణపతి ఆలయం,శ్రీ సీతారామ ఆలయం, శ్రీ సరస్వతీదేవి ఆలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలు ప్రారంభోత్స వ కార్యక్రమాలు నిర్వహించనున్నామని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ ధర్మ కర్త కూడా రామకృష్ణ పరమహంస బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఆలయ ప్రారంభోత్స వాలు శ్రీ విద్యా రాజ హం సబ్రహ్మ శ్రీ శ్రీష్ణ శర్మ చేతుల మీదుగా ప్రారంభ. ఈగ్రహాలు పటిష్ట కార్యక్రమాలు నిర్వహించ నున్నామని ధర్మ కర్త రామకృష్ణ పరమ హంస తెలియజేసారు.కావునా ఆలయాలు ప్రారంభోత్స వంలో అధిక సంఖ్యలో ప్రజలు,హిందువులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మకర్త కూడా రామకృష్ణ పరమ హంస కోరారు.

ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

పాడేరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: అల్లూరు జిల్లా పాడేరు మండలం కందమామిడిలో ఏర్పాటుచేసిన ఫ్రీ సమ్మర్ వెకేషన్ హెల్త్ క్యాంపు నిర్వహణలో భాగంగా పాడేరు మండలం కందమామిడి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సౌకర్యాలను, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించి పిల్లలను విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు . ఈ తనిఖీలో భాగంగా హెల్త్ క్యాంపు పరిశీలించి వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరంలో పిల్లలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలపై, ఏ ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారూ.. వాటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలపై ఆరా తీశారు. వసతుల పరిస్థితిని పరిశీలించి,విద్యార్థినుల వసతి గృహాలు, మరుగుదొడ్ల పరిశుభ్రతను తనిఖీ చేసిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు. మెనూ ప్రకారం అమలుచేస్తున్నది, లేనిది ఆమె పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలిం చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌష్టికాహారం అందించాలని వార్డెన్‌కు సూచించారు. కలెక్టర్ విద్యార్థినులతో నేరుగా ముఖాముఖీగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని, యోగ కార్యక్రమం లో పాల్గొన్నట్లయితే ఆ రోజంతా ప్రశాంతంగా ఉంటారని విద్యార్థులకు సూచించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన వైద్యం, విద్య అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, హెల్త్ క్యాంపులను నిర్వహించి నప్పుడు పిల్లలు వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ, ఫుడ్ సేఫ్టీ, సర్వలెన్స్ శాఖలా సమన్వయంతో జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పిల్లలకు హైజానిక్ కిట్స్ సంబంధించి సక్రమంగా అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. స్కూల్ హెల్త్, స్పోర్ట్స్ లీడర్లను స్కూల్లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ యాక్టివిటీ పై, హెల్త్ కార్యక్రమాలపై ఆరా తీసారు. పిల్లలకు ప్రతిరోజు పెట్టే ఫుడ్ ను విధిగా చెక్ చేసిన తర్వాత అనంతరం పిల్లలకు పెట్టే ఏర్పాటు చేయాలని హాస్టల్ వార్డెన్ పద్మావతిని సూచించారు. స్కూల్ పిల్లలకు ప్రతిరోజు మీరు హాజరై యోగ కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఏదో ఒక రోజు నేను పార్టిసిపేట్ చేస్తానని జిల్లా కలెక్టర్ స్కూల్ విద్యార్థినులతో తెలిపారు. ఈ తనిఖీలో స్కూల్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి స్కూల్ ప్రధానోపాధ్యాయులు సంతకం రిజిస్టర్ లో లేనందున స్కూలుకు హాజరు కాకపోవడం పై సంబంధ సిబ్బందిని ప్రశ్నించగా, అధికారుల నుండి సరైన సమాధానం లేక విధులలో అలసత్వంపై అసహనం వ్యక్తం చేశారు. ఏటిడబ్ల్యుఓను, స్కూల్ హెచ్ఎం వెంకటలక్ష్మి పర్మిషన్ తీసుకున్నారా అని ప్రశ్నించగా వారి నుండి సరైన సమాధానం లేని కారణంగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఏటిడబ్ల్యూఓ పద్మావతిని స్కూల్ రికార్డ్స్ తో కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్ ని కలవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏటి డబ్ల్యూఓ అఖిల, వ్యవసాయ శాఖ అధికారి నందు, ఫుడ్ సేఫ్టీ అధికారి గ్రీస్మాశ్రీ, సర్వేలెన్సు అధికారి డాక్టర్ అఖిల్, సంబంధిత శాఖాధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కలెక్టర్ నిశాంతి

పాడేరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఎర్త్ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ సమతుల్యతతో ఉండే విధంగా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని ప్రకృతిని అందించడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యావరణ స్పృహ, భూతాపాన్ని తగ్గించడంలో పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారే వరకు వాటిని దత్తత మొక్క నాటిన అధికారి, వ్యక్తి శ్రద్ధ తీసుకొని మొక్కను సంరక్షించాలని, అధికారులను సిబ్బందిని ఆమె కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఎఫ్ ఏ సి) ఎంవీఎస్ లోకేశ్వరరావు, కెఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాద్ రావు, సిపిఓ ప్రసాదరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె వెంకటరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, గ్రీవెన్స్ సూపరింటెండెంట్ పోలరాజు, కలెక్టరేట్ సిబ్బంద, ఇతర శాఖల అధికారులు పాల్గొని మొక్కలు నాటారు.

వారం రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త): మండలంలో గల పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో వారం రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే మండల స్థాయిలో ఉద్యమం తప్పదనీ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎం శ్రీను, కె నర్సయ్య ప్రభుత్వాని హెచ్చరించారు. బుధవారం గ్రామంలో పర్యటించిన గిరిజన సంఘం నాయకులు పాత్రికేయులతో మాట్లాడుతూ.. కడుతులలో నీటి సమస్యపై వచ్చిన వివిధ పత్రిక కథనాలపై తెలుసుకొని గ్రామంలో పర్యటించమని, నీటి సమస్యపై గ్రామస్తులకు అడిగి తెలుసుకున్నమన్నారు. నీటి సమస్యపై గ్రామస్తులు గిరిజన సంఘం నాయకుడు ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల వైఫల్యం వల్లే లోవోల్టేజ్ సమస్య కారణంగా నీరు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, గ్రామంలో త్రాగునీరు అందించే విధంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పివిటీజి కుటుంబాలు నివసిస్తున్న గ్రామంలో పీఎం జన్మన్ పథకం ద్వారా మంచినీటి సౌకర్యం వర్తించదా? అని, గ్రామంలో నివసిస్తున్న ప్రజలు ఆదివాసి గిరిజనులు కారా అని ప్రభుత్వానికి ప్రశ్నించారు. పివిటీజీలకు మంచినీరు ఇవ్వకుండా ఇంత నిర్లక్ష్యమా! అనీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడుతుల గ్రామంలో గత గడచిన దశాబ్దాల కాలం నాటి నుండి మంచినీటి సమస్య పరిష్కారం కాలేదని, దీనికి ప్రధానకారణం అధికారులు ప్రజాప్రతినిధులు కారణమన్నారు. ప్రభుత్వాలు మారుతున్న, మండలంలో ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు మారుతున్న కనీసం విద్యుత్ అనుసంధానంతో శాశ్వతంగా సమస్య పరిష్కారానికి కృషి చేయట్లేదని విమర్శించారు. తక్షణమే స్పందించి వారం రోజుల్లో కడుతుల గ్రామంలో మంచి నీటి సమస్య పరిష్కారం చేయాలని, లేనిచో గ్రామంలో ఉన్న మహిళలందరినీ క్రోడీకరించి మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఆదివాసి గిరిజన సంఘం బృందం హెచ్చరించారు. అంతకుముందు గ్రామ మహిళలు గిరిజన సంఘ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో వాటర్ ట్యాంకు వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు జమున, సొన్నాయి, మొన్నీ, తరుణ్, దేవదాస్, కొమ్ములు, త్రినాథ్, రాజు, దశరథ్, రాజేష్, గజపతి, కుమార్‌తో పాటు గిరిజన మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి అభినందనలు

డుంబ్రిగుడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండలంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న గిరిజనన విద్యార్థి కిలో ప్రవీణ్ జేఈఈ మెయిన్స్లో జాతీయ స్థాయిలో 77.26 ర్యాంక్ రావడంతో మండలంలోని డుంబ్రిగుడ మండల ఎన్‌టిపి ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు కమ్మిడి సంజీవ రావు, ఉపాధ్యాయుడు ఎం. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు విద్యార్థి ప్రవీణ్కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గిరిజన బిడ్డ ఇప్పుడు ఉన్నటువంటి పోటీతత్వంలో జరిగే పోటీ పరీక్షలలో సత్తా చాటడం చాలా శుభపరిమాణం అన్నారు. విద్యా భవిష్యత్తులో ప్రవీణ్ మరెన్నో పోటీ పరీక్షల్లో తన ప్రతిభను కనబరచాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పాడేరు సబ్ కలెక్టర్‌గా ఆదిత్యవర్మ బాధ్యతల స్వీకరణ

పాడేరు,ఏప్రిల్22, ప్రభాతవార్త: పాడేరు సబ్ కలెక్టర్ సబ్ డివిజన్ మెజిస్ట్రేట్ పూర్తి అదనపు బాధ్యతగా ఐటీడీఏ పీఓ ఆదిత్య వర్మ మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం ఆదిత్య వర్మ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత పారదర్శకంగా, సత్వరమే అందించడమే తన ప్రధాన లక్ష్యం అని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం అలాగే డివిజన్లో శాంతిభద్రతలు పరిరక్షణకు మెజిస్ట్రేట్ బాధ్యతల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తానని ఆయన వెల్లడించారు. డివిజన్ పరిధిలో రెవెన్యూ అధికారులు తాసిల్దార్లు సబ్ కలెక్టర్ సిబ్బంది కొత్త సబ్ కలెక్టర్కు మర్యాదపూర్వకంగా అభినందన తెలియజేశారు.

మహిళలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి

అరకులోయ, ఏప్రిల్ 22, ప్రభాత వార్త : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, మహిళలకు అన్ని రంగాల్లో 33 శాతం రిజర్వేషన్ కు ప్రతి ఒక్కరూ ఆమోదం తెలపాలని తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. బుధవారం తన పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా నాయకులు మట్టం శాంతకుమారి, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు రాణి, ఆ పార్టీ నాయకుడు, జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాస్, యువ మోర్చా అధ్యక్షులు గోపాల్ పాత్రుడు , జిల్లా కార్యదర్శి రామచందర్, యువ మార్చా ప్రధాన కార్యదర్శి మోనిక, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏ ఎం సి చైర్మన్ బొరి బొరి లక్ష్మి, గంగ, విజయనిర్మల, జనసేన పార్టీ చిరంజీవి, ఆ పార్టీ వీర మహిళ నాయకురాలు దామర సింగ్ దివ్య తదితరులతో కలిసి నారీ శక్తి వందన్ అధినియం పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ పార్లమెంటులో మహిళలకు సంబంధించిన బిల్లును ప్రవేశ పెట్టినప్పుడు ప్రతిపక్షాలు వ్యతిరేకించడం బాధాకరమని చెప్పారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందిన నాడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉండాలని, ఆ దిశగా ఎన్ డి ఏ తోపాటు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, ఇండియా కూటమి కి భవిష్యత్తులో మహిళలు తమ ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అంటే మహిళల అభివృద్ధిని అడ్డుకోవడమేనని చెప్పారు. కాగా దేశ ప్రధాని మోదీ పై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను బిజెపి నాయకులు వంతల దేవదాస్ తీవ్రంగా ఖండించారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చందు పాడి, వెంకట్, బిజెపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

అరకులోయలో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

అరకులోయ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : అరకలోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో, కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు నేతృత్వంలో బోటనీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి.చలపతిరావు మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు వాతావరణ మార్పుల ప్రభావం గురించి తెలియజేయడానికి సహజ వనరులను సంరక్షించడానికి చెట్లు నాటడం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అదేవిధంగా మనం చేయగల చిన్న పనులు రోజూ నీటి వినియోగాన్ని తగ్గించడం ప్లాస్టిక్ బదులు పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, సంరక్షించడం వీటిని అనుసరించడం వలన మన పర్యావరణాన్ని కాపాడుకోగలం అని విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే. శశి కుమార్ మాట్లాడుతూ "నేను నా భూమిని కాపాడుతాను, పర్యావరణాన్ని సంరక్షిస్తాను, ప్రకృతిని ప్రేమిస్తాను." అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ.పీ. ఇట్కో వైస్ చైర్మన్ ఐ. శ్రీనివాసరావు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో మార్పులు సైకిల్ లేదా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉపయోగించడం నీటి వృథాను తగ్గించడం సౌరశక్తి వంటి పునరుత్పత్తి శక్తిని ఉపయోగించడం వాడేసి పారేసే ప్లాస్టిక్ వస్తువులను తగ్గించడం ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయన్నారు. దీని వలన వాతావరణ మార్పులు, ఉష్ణోగ్రతలు పెరగడం, ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువవుతున్నాయని తెలియజేశారు. అందుకని తప్పనిసరిగా అందరం పర్యావరణాన్ని కాపాడే పనులను చేపట్టాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బోటనీ అధ్యాపకులు (హెచ్. ఓ. డి.) డాక్టర్ సి.హెచ్. మురళీకృష్ణ మాట్లాడుతూ ధరిత్రి దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని చెప్పారు. ప్రధానంగా మన భూమిని రక్షించుకోవడం, పర్యావరణాన్ని కాపాడడం, అడవుల నరికివేత వలన జంతువులు తమ నివాసాలను కోల్పోతున్నాయన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం భూమిని మాత్రమే కాదు, సముద్ర జీవులను కూడా ప్రమాదంలో పడేస్తోందని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా బొటని అధ్యాపకురాలు ఎన్. శ్రావణి మాట్లాడుతూ మనము భూమిని రక్షిస్తే.. భూమి మనలను రక్షిస్తుందన్నారు. "మనం చెట్లను నరుకుతున్నామని, మనం నదులను కాలుష్యంతో నింపుతున్నామని, మనం ప్లాస్టిక్‌తో భూమిని కప్పేస్తున్నామని, మన భూమి మనకు గాలి, నీరు, ఆహారం అందిస్తుందన్నారు. .చిన్న మార్పులు పెద్ద ఫలితాలను ఇస్తాయని చెప్పారు. మనం తీసుకునే నిర్ణయాలు రేపటి భూమిని నిర్ణయిస్తాయన్నారు. పర్యావరణం మనందరి బాధ్యతని విద్యార్థులకు తెలియజేశారు. సి .ఎం .ఎస్. లేబరేటరీస్ అధినేత జగదీష్, ఎం నాగేశ్వరరావు గారు కే. బాలరాజు , బి. సుభాన్ , డాక్టర్. పి బలరాం, ఎం.రోజారాణి , జి సంధ్య , బి విద్యారాణి, ఎస్. లాలి కుమారి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మో... బొంతువలస ఘాట్ రోడ్డు

వరుస ప్రమాదాలు... పట్టించుకోని అధికారులు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) : మండలం బొంతువలస ఘాట్ రోడ్డు లో ఆటో బోల్తా పడింది. పెండ్లి సారే తీసుకువెళుతుండగా జరిగిన ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. స్థానికులు అందించిన వివరాల మేరకు జీకేవీధి మండలం పెదవలస గ్రామానికి చెందిన గిరిజనులు కొయ్యూరు తూరుమామిడి గ్రామంలో పెండ్లి ఇంటికి సారే తీసుకువెళ్లేందుకు మూడు ఆటోల్లో బయలుదేరారు. అయితే అందులో ఒక ఆటో బొంతువలస ఘాట్ రోడ్డు మలుపువద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో వేణుమూర్తి, సోములమ్మ, నాగమణి, సత్యారమణ, నూకరత్నం, హేమలత, రాములమ్మ, కాసులమ్మ గాయపడ్డారు. వీరిని పెదవలస ఫీడర్ అంబులెన్స్ ఈఎంటి జోరంగి గాంధీ సంఘటన స్థలానికి చేరుకుని పెదవలస ఆసుపత్రికి తరలించారు. అందులో వేణుమూర్తి, నాగమణి, సోములమ్మ కు తీవ్ర గాయాలు కావడంతో వారిని నర్సీపట్నం తరలించారు. ఈ ఘాట్ రోడ్డులో గత శుక్రవారం వ్యాన్ కొండకు ఢీకొట్టి పది మందికి గాయాలయ్యాయి. వారం రోజులు గడవకముందే ఆటో బోల్తా పడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘాట్ రోడ్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని సీఐ సుధాకర్ తెలిపారు.

రాంబిల్లిలో సోలార్ సెల్స్ తయారీ పరిశ్రమ



పాడేరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం జెడ్. చింతువ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయనున్న సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ భారీ పరిశ్రమకు.. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పరవాడ మండలంలో కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తూ ముఖ్య నాయకులతో సమన్వయం చేసుకుని కార్యక్రమానికి పెద్దఎత్తున జనసమీకరణ చేయాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే సోలార్ రంగంలో భారీ పెట్టుబడులతో ఈ పరిశ్రమ ఏర్పాటవుతోందని సుబ్బారావు తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా స్థానికంగా వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు టీడీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, శంకుస్థాపన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కొట్టగుల్లి సుబ్బారావు కోరారు.

జల్లిపల్లి రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ

పాడేరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: జి.ముంచంగిపుట్టు పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో గల ఎఫ్.పి రేషన్ దుకాణాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బుదవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును, బియ్యం పంపిణీ ప్రక్రియను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ నెలలో దుకాణానికి ఎంత కోటా బియ్యం అందింది, ప్రస్తుత నిల్వలు ఎంత ఉన్నాయి అనే వివరాలను డీలర్‌ను జే సి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు, ఇంకా ఎంతమందికి అందాల్సి ఉందనే గణాంకాలను రిజిస్టర్ల ద్వారా సరిచూశారు. ఆయా గ్రామాల లబ్ధిదారులతో రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అని అక్కడికి వచ్చిన లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.

ong-12_ong-12.qxd 4/22/2026 11:27 PM Page 1

విశాఖకు ఇరాన్ సుప్రీం లీడర్ దౌత్యవేత్త

నేడు అక్కయ్యపాలెం ఇదారాలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఇరాన్ సుప్రీం లీడర్ దౌత్యవేత్త ఆయతుల్లా డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ భారత దేశంలో నిర్వహించనున్న అమరవీరుల సంతాప సభలు జల్సఎయాద్ఎషోహదా కార్యక్రమంలో పాల్గొననున్నారు. తన పర్యటనలో భాగంగా ఆయన అక్కయ్యపాలెం అబిద్నగర్లోని షియా ముస్లింల ఇదారా ఏ ఇమామ్ రేజాలో గురువారం ఉదయం 9 గంటలకు జరిగే రహబర్ఎమొఅజ్జమ్ షహీద్ ఆయతుల్లా ఉల్ ఉజ్మా సయ్యద్ అలీ ఖామెనాయి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఇదారా ఏ ఇమామ్ రేజా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా.. అన్న క్యాంటీన్ల బలోపేతం

: రాష్ట్ర అన్నా క్యాంటీన్ల సీఈఓ పి. వంశీధర్

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమైన ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం అన్న క్యాంటీన్లను మరింత అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ అన్నా క్యాంటీన్ల సీఈఓ పి. వంశీధర్ తెలిపారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేదల ఆకలి తీర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి తక్కువ ధరలో ఆహారం అందించాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లను నిర్వహిస్తున్నామని, రోజూ లక్షల్లో ప్రభుత్వం ఖర్చు చేస్తోందని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, అన్న క్యాంటీన్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి ఈ సేవా కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి మాట్లాడుతూ, విశాఖ నగరంలో కూలీలు, చిన్న ఉద్యోగులు, ఆసుపత్రి అటెండర్లు అన్న క్యాంటీన్ల ద్వారా తక్కువ ధరలో భోజనం పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 90 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, మిగిలిన లోపాలను సరిదిద్ది పూర్తి స్థాయి సంతృప్తి సాధించాలన్నారు. సమావేశంలో క్యూ లైన్లు, పారిశుధ్యం, తాగునీరు వంటి సమస్యలను సభ్యులు ప్రస్తావించగా, వాటిని త్వరలో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, అక్షయపాత్ర ప్రతినిధులు, అన్న క్యాంటీన్ కమిటీ సభ్యులు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అలసత్వం వద్దు - కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరిక

విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

నగరంలో పారిశుధ్య పనులు, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరించారు. మధురవాడ జోన్లోని ఎండాడ ప్రాంతంలో పరిశీలన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్డు విస్తరణలో ఆక్రమణలు తొలగించాలని ఆదేశించిన కమిషనర్, కాలనీల్లో చెత్త నిర్వహణపై ప్రజలకు సూచనలు ఇచ్చారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం కారణంగా లైన్మన్ను సస్పెండ్ చేయగా, ప్లానింగ్ కార్యదర్శిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అధికారులు, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వేసవి సెలవులు సద్వినియోగంపై అవగాహన

(రాంబిల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం వాడనరసాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల లో స్కూల్ విద్యార్థులు తో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చింతకాయల ఎర్రయ్య మాట్లాడుతూ వేసవి సెలవులు విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా విజ్ఞానాన్ని పెంపొదించే విధంగా సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. సార్డ్స్ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. మంగమ్మ మాట్లాడుతూ మత్స్యకార గ్రామాలలో ఉన్న పిల్లలు కు సృజనాత్మక శక్తి, తెలివితేటలూ చాలా ఎక్కువగా ఉంటాయని దీనిని సక్రమంగా ఉపయోగించు కోవాలన్నారు. ప్రధాన ఉపాధ్యాయిని సావిత్రి మాట్లాడుతూ వేసవి సెలవులు లో ప్రతి విద్యార్ది ప్రణాళిక బద్దంగా చదువుకోవాలని తల్లిదండ్రులు చెప్పినట్లు పిల్లలు క్రమశిక్షణ తో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎంసి చైర్మన్ వాసపిల్లి తేజ,చింతకాయల కోదండరావు,చింతకాయల మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నక్కపల్లిలో హెటిరో మార్క్, అభివృద్ధి పనుల్లో ముందడుగు..!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టే విషయంలో రాజయ్య పేట వద్ద ఉన్న హెటిరో సంస్థ తన మార్కును చూపిస్తుంది. గ్రామాల అవసరాలను గుర్తించి ఆ పనులు పూర్తి చేసేందుకు ముందడుగులు వేస్తుంది. అందులో భాగంగా మండల కేంద్రంలోని రాష్ట్రంలోనే రెండు అతి వారపు సంతగా పేరున్న నక్కపల్లి వారపు సంత ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా బూడిద అయిన విషయం పాఠకులకు తెలిసిందే.! ఈ మేరకు ఈ సంతకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఉద్దేశంతో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆలోచనతో ఇటు హెట్టిరో మందులు పరిశ్రమ తో పాటు పాయకరావుపేట కేశవరం వద్ద ఉన్న దక్కన్ క్రామికల్స్ శాశ్వత భవనాలు నిర్మించేందుకు ముందుకొచ్చింది అందులో భాగంగా హెటిరో సంస్థ నిర్మాణాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న వారపు సంతలో సుమారు 50 లక్షల ఖర్చుపెట్టి పక్కా నిర్మాణాలను చేపట్టారు. ఈ నిర్మాణాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఇదే కాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నక్కపల్లి మండల కేంద్రంలో అన్ని అంగులతో కూడిన సర్కిల్ పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపట్టేందుకు హెటిరో సంస్థ ముందుకు వచ్చింది. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆలోచనకు చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ముందుకొచ్చి సర్కిల్ పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు సుమారు రెండు కోట్ల యాభై లక్షలు సీఎస్ఆర్ నిధుల నుంచి కేటాయించారు. జాతీయ రహదారి అనుకోని అత్యాధునికమైన అంగులతో నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం చురుగ్గా కొనసాగుతుంది. జాతీయ రహదారిని అనుకోని ఈ రెండు నిర్మాణాలు చూస్తున్న నక్కపల్లి వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక భాగం అయితే విద్యా వైద్యంతోపాటు నక్కపల్లి పట్నంలో డ్రైనేజీలు స్మశాన వాటిక అభివృద్ధి సీసీ రోడ్డు నిర్మాణం ఈ విధంగా ఎక్కడ చూసినా హెటిరో మార్క్ కనిపిస్తుంది ఇదే కాకుండా మండలంలోని ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటుతో స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తున్నారు. సిఎస్ఆర్ నిధుల్లో పాఠశాల ల అభివృద్ధితోపాటు ఊహించిన అభివృద్ధి గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. దేవాలయాల అభివృద్ధి విషయంలో మండలంలోని ఊహించిన విధంగా సహకారాన్ని అందిస్తూ సేవలు చేస్తున్నారు. ఈ విధంగా చెప్పాలంటే కోట్లాది రూపాయలు హెచ్చించి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్నలను పొందుతున్నారు. జాతీయ రహదారిపై ప్రత్యేకమైన బస్సు సెంటర్లు కూడా ప్రయాణికుల కోసం ఏర్పాటు చేశారు. నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి అభివృద్ధి తో పాటు భవిష్యత్తులో నక్కపల్లి కేంద్రంగా టెక్నికల్ కళాశాల తో పాటు ప్రత్యేకమైన ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈ విధంగా వారు మండలంలో వారు పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఊహించలేనివి ఆ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు .భవిష్యత్తులో మరి ఊహించిన విధంగా నక్కపల్లి మండలాన్ని మండల ప్రజల అవసరాలను గుర్తించి ఎటువంటి సి ఎస్ ఆర్ కార్యక్రమాలు చేపట్టనున్నారు వేచి చూడాల్సిందే.!

మీ సేవలతో మన ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చింది..

- మీ సేవలు మరువలేనివి: టిడిపి నేత "కొప్పిశెట్టి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని నిత్యము అందంగా ఉంచాలి ఎక్కడ చెత్తాచెదారం కనిపించకుండా వచ్చే అనారోగ్యంతో వచ్చే రోగులు సంపూర్ణమైన ఆరోగ్యం తో వెళ్లే విధంగా పారిశుధ్య విషయంలో పారిశుధ్య సిబ్బంది అందిస్తున్న సేవలు వలన రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందని, మీ సేవలు మరువలేనని టిడిపి నాయకుడి నియోజకవర్గ కన్వీనర్ ,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొప్పిశెట్టి వెంకటేష్ కొనియాడారు. కాయికల్ప ,మస్కాన్ కమిటీ ఇటీవల ఆసుపత్రిను పరిశీలించడానికి వచ్చిన సందర్భంలో ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్యం తోపాటు ఆసుపత్రి ఎదుట సెక్యూరిటీ సిబ్బంది అందిస్తున్న సేవలు చూసిన వారు సంతోషించారు. ఇదే కాకుండా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఆకస్మిక తనిఖీల్లో భాగంగా వారి సేవలను కళ్లారా చూసి అభినందించారని, ఆసుపత్రి నిర్వహణతో పాటు అప్పట్లో వైద్యులు అందించిన సేవలు నేరుగా చూసినా ఆయన ఆసుపత్రి అంటే ఈ విధంగా ఉండాలి అని కొనియాడిన సందర్భాలు అందరూ వలన వచ్చిన విషయం తెలిసినదే.! ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని రాష్ట్రస్థాయిలో నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి గుర్తింపు తీసుకురావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సభ్యులు శానిటేషన్ సిబ్బందితోపాటు సెక్యూరిటీ సిబ్బందిని అభినందిస్తూ వారితో కలిసి కొప్పిశెట్టి వెంకటేష్ ప్రేమ విందు చేసి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో వెంకటేష్ చేతుల మీదుగా బుధవారం వారందరినీ ఘనంగా సత్కరించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక దృష్టితో ఆసుపత్రి అభివృద్ధి జరుగుతుందని, ఇందులో ప్రధానంగా హెట్టిరో మందులు పరిశ్రమ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి పార్థసారధి రెడ్డి ఆసుపత్రి విషయంలో అందిస్తున్న సేవలను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తూ వైద్యులకు సహకరిస్తూ ముందడుగు వేస్తే జాతీయస్థాయిలో గుర్తింపు వస్తుందని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ఇమామ్, సెక్యూరిటీ నిర్వాహకులు ప్రసాద్ ,శివ, శ్రీనివాస్, వాసు, ఓపి కిరణ్, శానిటేషన్ నిర్వాహకులు మామిడి లక్ష్మి తదితరులున్నారు.

నేడు రాంబిల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన

: కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

(రాంబిల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం జిరాయితి చింతువా పంచాయతీ వెంకయ్యపాలెం, గజ రెడ్డిపాలెం గ్రామాలలో రెన్యూ ఫోటో వోల్టాయిక్స్ సంస్థ నిర్మిస్తున్న ప్లాంట్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేయనున్నారు, ప్రత్యేక ఆర్థిక మండలి రెండో విడతగా సేకరించిన భూముల్లో 175 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించింది, సుమారు నాలుగువేల కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్ నిర్మాణం జరుగుతుంది, ఈ నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు, గజ రెడ్డిపాలెం సమీపంలో 10 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభ వేదికను ఏర్పాటు చేశారు, సుమారు 15 వేల నుండి 20వేల జనాభా వస్తుందని అంచనా వేస్తున్నారు, ఈ సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు, భూమి పూజ నిర్వహించే ప్రాంతం, సభా ప్రాంగణాన్ని ఈరోజు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు, పార్కింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపి మార్గాలు, వేదిక భద్రత, ప్రజల రాకపోకలు వంటి అంశాలపై నిర్వాహకులతో చర్చించారు, ప్రముఖులు హాజరయ్యే ఈ కార్యక్రమానికి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు, అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు, ఈ పరిశీలనలో స్థానిక సీఐ సిహెచ్. నరసింగరావు, ఎస్సై బి. నాగేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

: మండల అధ్యక్షుడు లాలం భరత్ పిలుపు

(రాంబిల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం జిరాయితి చింతువా పంచాయతీలో రెన్యూ సోలార్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో రాంబిల్లి టిడిపి మండల అధ్యక్షుడు లాలం భరత్ అధ్యక్షతన పార్టీ నాయకులు కార్యకర్తలు లాలంకోడూరు గ్రామంలో తన నివాసములో సమావేశమయ్యారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పర్యటనకు మండల అబ్జర్వర్ గా నియమించిన బుద్ధ నాగ జగదీష్, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు, ముఖ్యమంత్రి పర్యటనను చారిత్రాత్మకంగా మార్చాలని పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు, ముఖ్యమంత్రి సభకు మండలం నుండి రికార్డు స్థాయిలో కార్యకర్తలు అభిమానులు ప్రజలు తరలివచ్చేలా ప్రణాళికలు రూపొందించారు, వాహనాల ఏర్పాటు భోజన సౌకర్యాలు మరియు సభా ప్రాంగణం వద్ద వాలంటీర్ల సేవలకు సంబంధించి గ్రామస్థాయి నాయకులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు, ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలుకుతూ మండలంలోని ప్రధాన కూడలి లో తోరణాలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు, ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ పర్యటన ఒకగొప్ప అవకాశం అని ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలిగి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని భరత్ కోరారు.

ప్రత్యేక ఆర్థిక మండలి నిర్వాసితులకు ప్యాకేజీ చెక్కులు అందజేత

(రాంబిల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం వీఆర్ అగ్రహారం గ్రామానికి చెందిన నిర్వాసితులకు ప్యాకేజీ నిధుల చెక్కులను బుధవారం ఆర్డీవో ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ పి. సత్యనారాయణ అందజేశారు, సెజ్ రెండో విడత భూ సేకరణలో నివాసాలు కోల్పోయిన కృష్ణం పాలెం శివారు దొరయ్య గారి కొంపలు, విఆర్ అగ్రహారం గ్రామాల్లో 65 మందిని పునరావాసానికి ఎంపిక చేశారు, దొరయ్యగారి కొంపలకు చెందిన 23 మందికి దిబ్బపాలెం సెజ్ కాలనీలో, విఆర్ అగ్రహారం నికి చెందిన 42 మందికి వేరేచోట స్థలం కేటాయిస్తామని ఎమ్మార్వో తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్తును వినియోగదారులకే మేలు

మాకవరపాలెం ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారుల శ్రేయస్సు కోరి మంజూరు చేస్తున్న సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ దాలినాయుడు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం మండలంలోని చామంతిపురంలో ప్రధానమంత్రి సూర్యగర్ పథకం సోలార్ విద్యుత్తు పై అవగాహన సదస్సు నిర్వహించారు.విద్యుత్ వినియోదారులను ఉద్దేశించి సబ్ ఇంజనీర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్తు వలన వినియోగదారులకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారుడు సోలార్ ఉత్పత్తి వినియోగించుకోగా మిగులు విద్యుత్తును ప్రభుత్వమే తీసుకొని, వినియోగదారులకు యూనిట్లు వారిగా నగదు చెల్లించడం జరుగుతుంది అన్నారు. సోలార్ విద్యుత్ వలన ప్రయోజనాలను కూలంకుశంగా అవగాహన చేసుకుని గృహ, వినియోగదారు లందరూ తూ,చా తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీతో మంజూరు చేసే సోలార్ విద్యుత్తు పథకం అవకాశం ఉన్నంత మేరకు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సబ్ ఇంజనీర్ దాలినాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వ సబ్సిడీతో పాటు బ్యాంకు రుణము పొందేలా శాఖాపరమైన వినియోగదారులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ మాణిక్యాలరావు, జూనియర్ లైన్మెన్ నాయుడు, చామంతిపురం పెద్దలు లాలం శ్రీనివాసరావు, యర్రా లవరాజు, బొడ్డు పెద్దినాయుడు, దుంగలనూకరాజు, యర్రా కుశరాజు, వంటాకుల పరదేశినాయుడు, పోతల రమేష్, మర్రి పెద్దినాయుడు,వంటాకుల చినబాబు పాల్గొన్నారు.

కట్టుబోలులో చలివేంద్రం ఏర్పాటుచేసిన మాజీ సర్పంచ్

(రాంబిల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం కట్టుబోలు గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు, బాల సన్యాసమ్మ ఆలయం దగ్గర మాజీ సర్పంచ్ డబ్బీరు కైలాసపతిరావు (శివ) బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు, అలాగే సర్పంచ్ భార్య స్వర్గీయ డబ్బీరు ఇందిరాదేవి జ్ఞాపకార్థం 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వేదుల్ల నూకినాయుడు, గ్రామ పెద్దలు కసిరెడ్డి కృష్ణ, కంఠం రెడ్డి రామారావు, డిపి. సన్యాసిరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాంబిల్లికి ముఖ్యమంత్రి రాక

- హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు

(రాంబిల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం జిరాయితి చింతువా గజరెడ్డిపాలెం గ్రామంలో నిర్మిస్తున్న రెన్యూ సోలార్ పరిశ్రమ శంకుస్థాపనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం వస్తున్న సందర్భముగా అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు, పర్యటనలో భాగంగా సీఎం ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం సిద్ధం చేసిన హెలిప్యాడ్ ను రోడ్లు, భవనాల శాఖ ఉన్నతాధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు, భద్రత నిబంధనల మేరకు హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ ఏర్పాటుచేసిన బారికేడ్లు, రన్ వే పటిష్టతను అధికారులు నిశ్చితంగా తనిఖీ చేశారు, ఈ తనిఖీల్లో (ఆర్ అండ్ బి) డిఈఈ ఎన్. నరసింగ మూర్తి, ఈఈ ఎన్. సాంబశివరావు, జెఇ.సత్యవేణి, ఏఇ సుందరపు పద్మిని మొదలగు అధికారులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో డ్రైవింగ్ పై అవగాహన పెంపొందించుకోవాలి

అనకాపల్లి ఏప్రిల్ 22 :(ప్రభాతవార్త)

అనకాపల్లి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ లో 13 వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం అనకాపల్లి డిపో అసిస్టెంట్ మేనేజరు గౌరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ క్రమశిక్షణ పాటిస్తూ డ్రైవింగ్ లో మెళకువలు నేర్చుకోవాలని,బ్యాచ్ కు 16 మంది చొప్పున 40 రోజులు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇది కాక ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్,మెకానికల్ ట్రైనింగ్ ఉంటుందని , ఆ తర్వాత ఉత్తమ డ్రైవర్స్ గా తయారు చేయడమే ఈ డ్రైవింగ్ స్కూల్ ముఖ్య ఉద్దేశ్యం అని, ఇలాంటి అవకాశాలను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం డ్రైవింగ్ సిగ్నల్ , థియరీ బుక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ అసిస్టెంట్ ఏ వి బాపు నాయుడు, ట్రైనింగ్ డ్రైవర్ జీవి రమణ పాల్గొన్నారు.

పాత హరిజన వాడ ఎంపిపి స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పట్టణంలోని చిత్రమందిర్ థియేటర్ వెనుక గల పాత హరిజన వాడ ఎంపిపి స్కూల్లో బుధవారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అహూతులను ఎంతగానో అలరించాయి. చిన్నారులు వేసిన డాన్స్ లకు తల్లిదండ్రులు, స్థానికులు కరతాల ధ్వనులతో అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఇఓలు కెవెన్ గాంధీ, జి రమేష్ బాబు, మెడికల్ షాప్ యజమాని యల్లపు వెంకట సతీష్, పటేల్ సా మిల్లు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివిఎల్ఎన్ దిలీప్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ గారా సత్యవేణి, పాఠశాల ఉపాధ్యాయులు డి కిరణ్ కుమార్, ఎం నాగరాజు, ఉపాధ్యాయినులు ఎస్ అనంత లక్ష్మీ, కె రమాదేవి, భవిత స్కూల్ ఉపాధ్యాయినులు క్రాంతి, వినీల, మిడ్డే మీల్ కుక్ సేవా శిరీష, హెల్పర్ సేవా చిన్నారి, విధ్యార్థినీ, విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

23skl13:23skl13.qxd 23-04-2026 00:33 Page 1

ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు 26వ బ్యాచ్ ప్రారంభం

శ్రీకాకుళం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : శ్రీకాకుళం ఆర్టీసీ ఆధ్వర్యంలో నడపబడుతున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించిన 26వ బ్యాచ్‌ను జిల్లా ప్రజా రవాణా అధికారి సీ.హెచ్.అప్పలనారాయణ ప్రారంభించారు. అనంతరం 27వ బ్యాచ్ నందు చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సీ.హెచ్.అప్పలనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సంవత్సరాలు నిండిన వారు ఈ హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్‌కు అర్హులు. మొత్తం శిక్షణ 40 రోజుల పాటు వుంటుంది. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని కోరారు. ఫీజు మరియు ఇతర వివరములకు 9390886033 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం 1వ డిపో మేనేజర్ హెచ్.అమరసింహుడు, అకౌంట్స్ ఆఫీసర్ సిహెచ్.రాజు, డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ పాల్గొన్నారు.

క్రికెట్ మైదానం కోసం జడ్పీటీసీ రూ.10 వేలు ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పాత మేఘవరం గ్రామ యువతకు క్రికెట్ క్రీడా మైదానం కోసం జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. క్రీడల పట్ల యువతకు ఉన్న ఆసక్తిని ప్రోత్సహం అందించాలనే సదుద్దేశంతో యువతకు సరైన క్రీడామైదానం లేకపోవడంతో చదును చేసుకోవడానికి నిధులు లేకపోవడంతో గ్రామ యువకులు ఇబ్బంది పడుతుం దేవారు. ఈ విషయం తెలుసుకున్న వసంత రెడ్డి వారిని పిలిపించి మైదానం బాగు చేయించు కోవాలని పది వేలు సాయం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత వ్యసనాలకు దూరంగా ఉండి, శారీరక దృఢత్వం కోసం క్రీడల్లో పాల్గొనడానికి ఇలాంటి ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయన్నారు. జడ్పీటీసీ వసంత రెడ్డి చేసిన ఈ సాయం పట్ల గ్రామ యువత, క్రీడాకారులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతిపై బాధ్యతగా నడుచుకుందాం

కంచిలి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మనిషి ప్రకృతిని ప్రేమిస్తే అది మమ్మల్ని పోషిస్తోంది. మనం దానిని శాసిస్తే అది మమ్మల్ని అంతం చేస్తుంది. కావున ప్రతి విద్యార్థి ప్రకృతి పట్ల బాధ్యతగా నడుచుకోవాలని ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముప్పన సోమేశ్వరరావు విద్యార్థులను కోరారు. కంచిలి మండలం బూరగాం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు పెరిగిపోతున్న భూతాపం వాతావరణ కాలుష్యంలో అల్లాడుతున్న భూమాతను కాపాడుకునే ప్రయత్నం విద్యార్థి దశ నుండే చేయాలని కోరింది. ఈ సందర్భంగా విద్యార్థులు వీడియోను వీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పెరిగినందున భూ కాలుష్యం పెరిగి అనర్థాలు జరుగుతున్నాయని ఫంక్షన్లలో వాడుతున్న ప్లాస్టిక్ ప్లేట్లు వాడకం అరికట్టి, అస్సలు ప్లాస్టిక్ గ్లాసులు వాడకుండా స్టీల్ గ్లాసులలో నీరు త్రాగాలని కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రోజా రాణి, చలపతి, నిరంజన్, కాంతారావు, ఎంవి రమణ, సోమేశ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 91 కొనసాగించాలి

కవిటి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: జీవో నెంబర్ 91 యధావిధిగా కొనసాగించాలంటూ ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ బుధవారం రామయ్యపుట్టుగ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఇటీవల ప్రభుత్వం ప్రవేశించిన జీవో నెంబర్ 60ని రద్దుచేసి జీవో నెంబర్ 91నే కొనసాగించాలంటూ వారంతా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌కు వినతిపత్రం అందిస్తూ ఏకరువు పెట్టారు. కొత్త జీవో వల్ల మాకు అన్యాయం జరుగుతుందని కాబట్టి పాత జీవో నెంబర్ 91నే కొనసాగించాలని వాపోయారు. దీంతో అశోక్ స్పందిస్తూ ఈ విషయాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్తా నని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను విడనాడండి

వీరఘట్టం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మాదకద్రవ్యాలను వినడానికి, తద్వారా బంగారు భవిష్యత్తును ఆస్వాదించాలని పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలని స్థానిక ఎస్సై షణ్ముఖరావు అన్నారు. బుధవారం మండలంలోని ఎస్.గోపాలపురం గిరిజన గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మైనర్ వివాహాలు, చైన్ స్నాచింగ్, రోడ్ సేఫ్టీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తూ ఉంటే అనుమానం కలిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ఆయన అన్నారు. మైనర్లు తీరని వ్యక్తులకు వాహనాలు ఇవ్వరాదని ఏమైనా ప్రమాదాలు జరిగితే వాహన యజమానిని నష్టం చేకూరుతుందని ఆయన అన్నారు. ఏది ఏమైనా అన్ని విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పోలీసులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జనగణనపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ

ఆముదాలవలస, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త) : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆముదాలవలస జాతీయ సేవా పథకం అధికారి మరియు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో బుధవారం కళాశాల నుండి ఆముదాలవలస రైల్వే స్టేషన్ వరకు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులతో జనగణనపై అవగాహన కల్పిస్తూ ఒక భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవిబాబు ప్రసంగిస్తూ జనగణన అంటే ఒక నిర్దిష్ట ప్రాంతంలో ప్రజల సంఖ్య లింగం విద్య వృత్తి మొదలగు వివరాలను క్రమ పద్ధతిలో సేకరించి విశ్లేషించే అధికారిక ప్రక్రియ ముఖ్య ఉద్దేశం ఏంటంటే ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకోవడం మరియు వనరుల పంపిణీకి ప్రణాళికలు రూపొందించడం మొదలగునవి పొందు పరిచి ఉంటాయని భారత ప్రభుత్వం ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సర్వే నిర్వహించడం చేస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఇందులో భాగమై వారి సహకారాలు అందించాలని తెలియజేశారు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, భాస్కరరావు, రాజారావు, సందీప్, శంకర్‌స్వామి, జగదీష్, సుబ్రహ్మణ్యం, రమణమూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డెలివరీ కమిషన్ తగ్గడంతో గిగ్ వర్కర్స్ నిరసన

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పార్సిల్ డెలివరీకి తగ్గ కమీషన్ (జీతం) అందివ్వాలని పట్టణ పరిధి ప్రభుత్వ సుపత్రి రోడ్డులో ఉన్న ఇన్నాకార్ట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో పని చేస్తున్న గిగ్ వర్కర్స్ డెలివరీ బాయ్స్ కంపెనీ యాజమాన్యానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కార్యాలయం వద్ద నిరసనలు తెలిపారు. గత 8 సంవత్సరాలుగా ఇన్నాకార్ట్ సర్వీస్ కంపెనీలో పని చేస్తున్నామని, ఒక్కో డెలివరీ పార్సల్‌కి మొదట 18 రూపాయలు ఇచ్చేవారని, తరువాత రాను రాను డెలివరీ చార్జీలు తగ్గించుకువచ్చారని, ఎందుకని అడిగితే సరైన సమాధానం చెప్పలేదన్నారు. దశల వారీగా ప్రస్తుతం 11 రూపాయలకు తగ్గించారని, ఏమైనా అడిగితే కంపెనీ నష్టాల్లో ఉంది కనుక కమీషన్ తగ్గిస్తున్నామని అంటున్నారని చెప్పారు. డెలివరీ బాయ్స్‌గా పని చేస్తున్నపుడు నేరుగా కస్టమర్ దగ్గరకు వెళ్లి డెలివరీ వస్తే వారమని, ప్రస్తుతం ఒక పార్సల్ కస్టమర్ దగ్గరకు తీసుకెళ్ళటంతో పాటు కస్టమర్ ముందు పార్సిల్ విప్పి వాటికి ఫోటో తీసి అప్లోడ్ చేస్తున్నామని, పని ఒత్తిడి ఎక్కువ కావటంతో పాటు పనికి తగ్గ కమీషన్ రాకపోవటంతో తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని బాధితులు కిరణ్ కుమార్ పట్నాయక్ వెంకటేష్, వెంకట్, వినోద్ బెహరా, సురేష్ గౌడ్ బుల్లుసాహు, తదితర బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు మొదట ఇచ్చినట్లు ఒక్కో పార్సిల్‌కి 18 రూపాయలు నుండి 15 రూపాయల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్కరికి లోకేషన్ బట్టి పార్సిల్‌కు కమీషన్ ఇచ్చేవారని, ప్రస్తుతం ఇచ్చిన కమీషన్‌లో ఒక్కొక్కరికి 3 నుండి 4 రూపాయల వరకు తగ్గించి కమీషన్ ఇస్తున్నారని, వారంకి ఒకసారి జీతం అందించేవారని, వాటిలో కూడా నెలకు రూ.200 చొప్పున కమీషన్ తగ్గించారని తెలిపారు.

కీచక అధ్యాపకులపై ఆర్జేడీ విచారణ

ఆమదాలవలస, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త): ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న ఇద్దరు అధ్యాపకులు విద్యార్థులను వేధిస్తున్నారని విద్యార్థులు జిల్లా కలెక్టర్‌కు, ఆర్‌జెడి, కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్‌జెడి పీవీ కృష్ణాజి బుధవారం డిగ్రీ కళాశాలలో పలువురు విద్యార్థులను విచారణ చేపట్టారు. డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా పని చేస్తోన్న అధ్యాపకుడు, పాలిటిక్స్ బోధిస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులు విద్యార్థులను దూషించడం, వేధించడం, పని లేకపోయినా క్లాసు రూమ్‌కి పని కట్టుకొని రావడం, వీటితో పాటు రెండు బెంచీలను ఒకటిగా చేసి వాటి మీద అధ్యాపకులు పడుకోవడం వంటి అంశాలపై 20 మంది విద్యార్థులు ఫిర్యాదులపై ఆర్‌జేడీ పీవీ కృష్ణాజి విద్యార్థులను విచారణ చేపట్టారు. విద్యార్థులకు ప్రశ్నావళి ఇచ్చి లిఖిత పూర్వకంగా దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ కృష్ణాజి మాట్లాడుతూ విద్యార్థుల నుండి లిఖిత పూర్వకంగా స్టేట్‌మెంట్‌లు నమోదు చేశామని వారిచ్చిన అంశాలను జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర కమిషనర్‌కు నివేదిక అందజేస్తామని, వారిచ్చిన ఆదేశాలపై తదుపరి చర్యలు చేపడతామని ఆర్‌జేడీ కృష్ణాజి తెలిపారు.

జనగణనకు సహకరించాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : 2027 భారత జనగణనను ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా తీసుకొని గృహ నమోదు కుటుంబ నమోదు కోసం వస్తున్న జనగణన అధికారులు, ఎన్యూమరేటర్స్‌కి సహకరించాలని మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొర్లాం శంతకుమారి తెలిపారు. బుధవారం అమె విద్యార్థులు, ఉపాధ్యాయులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఒక దేశ జనగణన తమ భవిష్యత్తు కార్యాచరణకు, ప్రవేశపెట్టబోయే కార్యకలాపాలకు, దేశ అభివృద్ధికి మార్గదర్శి అని పిల్లలు తమ బాధ్యతగా తమ కుటుంబ సభ్యులకు తెలిపి జనగణన సక్రమంగా జరగడానికి సహకరించాలని అమె సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

29న అసంతృప్తి అర్జీదారులతో ముఖాముఖి

వీరఘట్టం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : జిల్లాలోని రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో అసంతృప్తి చెందిన అర్జీదారులతో ఈనెల 29న ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 29వ తేదీ ఉదయం 10.00 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ క్లినిక్‌లో ముఖాముఖి కార్యక్రమం జరగనుందని అన్నారు. ఇందులో బాగంగా పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు, తహశీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసే అర్జీదారులు ఇంతకు ముందు సమర్పించిన గ్రీవెన్స్ రసీదు, దానిపై తహశీల్దారు, సబ్ కలెక్టర్ జారీచేసిన ఎండార్స్‌మెంట్ కాపీని తమతో పాటు తప్పక తీసుకురావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

నేటి నుంచి వైటీసీ భవనంలో కోర్టు విధులు

పాతపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: స్థానిక సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) కోర్టు విధులను గురువారం నుంచి వైటీసీ భవనంలో నిర్వహించనున్నట్లు జడ్జ్ ఎంఎస్ ఎం.రోషిణి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ కార్యాలయం (కరెంట్ ఆఫీస్) సమీపంలో ఉన్న వైటీసీ భవనంలోకి కోర్టు విధులను తాత్కాలికంగా మారుస్తున్నామని, న్యాయవాదులు, కక్షిదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

వాతావరణ మార్పులపై రైతులకు అవగాహన

కొత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : స్థానిక వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన వాతావరణ మార్పులు మరియు విపత్తుల ప్రమాదాలపై శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఏప్రిల్ 21, 22 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో వాతావరణ మార్పుల వల్ల కలిగే పరిణామాలు, గ్రీన్ హౌస్ ప్రభావం మరియు విపత్తుల వల్ల రైతులకు కలిగే నష్టాలపై నిపుణులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు బి.వెన్నెల మరియు కె.దాసు నాయుడు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ సాగు పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా అడవులను సంరక్షించడం, మిశ్రమ తోటల సాగును ప్రోత్సహించడం మరియు నీటి వనరులను వృద్ధి చేసుకోవడం ద్వారా విపత్తుల ప్రభావాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఐదు మండలాల నుండి విచ్చేసిన 32 మంది రైతులు ఈ శిక్షణలో పాల్గొని వాతావరణ మార్పులపై అవగాహన పెంపొందించుకున్నారు. వెలుగు అసోసియేషన్ ప్రతినిధులు ఎ.నాగరాజు, పి.నాగేశ్వరరావు, ఆర్.కార్తీక్, సంస్థ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

డయాలసిస్ బాధితులకు అన్నం కూడా పెట్టడం లేదు : వైసీపీ

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ప్రభుత్వం సామాజిక ఆసుపత్రి ఆవరణలో గల డయాలసిస్ సెంటర్‌లో కిడ్నీ రోగులకు కనీసం అన్నం కూడా పెట్టడం లేదని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆయన ఆసుపత్రి డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది పలు విభాగాలలో కొరత ఉందని అన్నారు. విభాగంలో ఒక డాక్టర్, జనరల్ సర్జన్, జనరల్ డాక్టర్, అనస్తియ డాక్టర్, నర్సింగ్ స్టాఫ్ ఇద్దరు, జనరల్ విభాగంలో ఇద్దరు స్టాఫ్ అవసరం ఉందని అన్నారు. రోగులకు ఆహారం ఇవ్వడంలేదని అన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంటర్నల్ రోడ్స్, డ్రైన్స్ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం కలదని, వర్షాకాలంలో లోతట్టు ప్రదేశంలో నీరు నిల్వ లేకుండా గ్రావెల్ ఫిల్లింగ్ చేపట్టాలని, డయాలసిస్ కేంద్రంలో రోగులకు సేవలు మెరుగ్గానే అందుతున్న, సరిపడా సిబ్బంది ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, డయాలైజర్ వాడకం పది విడతలకు మించి ఉపయోగించకుండా చూడాలని అన్నారు. వాటికి సంబందించిన రికార్డు పరిశీలన చేయడం జరిగిందని,కిడ్నీ రోగులకు మందులు అందుతున్నాయా లేదా అని వాకాబు చేయడం జరిగిందని, అదేవిదంగా పెన్షన్ గురించి అడిగి తెలుసుకోవటం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సుగ్గు ప్రేమ్ కుమార్, పిలక విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ గ్రౌండ్ కోసం దాసురాజు రూ. 5 వేలు ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండలంలోని పాత మేఘవరం గ్రామ యువతకు క్రికెట్ గ్రౌండ్ కోసం జిల్లా తెలుగు యువత కార్యదర్శి, మారువాడ సర్పంచ్ ప్రతినిధి సురాడ దాసురాజు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన పలువురు యువకులు క్రికెట్ గ్రౌండ్ కోసం దాసురాజు దృష్టికి తీసుకు రాగా అయన వెంటనే స్పందించి తన వంతు సాయంగా 5వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు క్రికెట్ గ్రౌండ్ కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళ కడుపులో 5 కేజీల కణితి తొలగింపు

సీతంపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ఎం.కె రాజపురంనకు చెందిన సువ్వన్న సుధారాణి కడుపు నొప్పితో బాధపడుతూ సీతంపేట ఏరియా ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం చేరగా వైద్యులు పరీక్షలు నిర్వహించగా కడుపులో కణితి ఉందని వైద్యులు ధృవీకరించారు. డా. ఉష సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ స్త్రీ వైద్య నిపుణులు డా. హరీష సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. జోయెల్ రత్నాకర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ అనస్థీషియా సమక్షంలో బుధవారం శస్త్ర చికిత్స చేసి 5 కేజీలు పరిమాణం ఉన్న రెండు కనితిలు తొలగించారు. మహిళకు శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో కుటుంబ సభ్యులు వైద్యులను అభినందించారు. ఆసుపత్రిలో వైద్య సేవలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలి : ప్రభుత్వ విప్

కవిటి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలంటూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. బుధవారం రామయ్యపుట్టుగ గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నాలుగు మండలాలకు చెందిన పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీల్లో సంపూర్ణ పారిశుధ్యంతో పాటు తాగునీటి సమస్యను అలానే అభివృద్ధి కార్యక్రమాలను యధావిధిగా ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలంటూ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు పంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కిమ్మిలో ఘనంగా ధరిత్రి దినోత్సవం

వీరఘట్టం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండలంలోని కిమ్మి మోడల్ ప్రైమరీ స్కూల్‌లో బుధవారం ధరిత్రి దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాజు పెంకులపై నడుస్తూ చిన్నారుల చిద్విలాసం చేశారు. మ్యాజిక్ షోను కూడా నిర్వహించారు. గాజు పెంకులపై నడిచారు. ఎటువంటి గాయాలు లేకుండా నడవడానికి గల శాస్త్రీయ కారణాలను జనవిజ్ఞాన వేదిక మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సార్తి మహేశ్వరరావు, కొండపల్లి గౌరునాయుడులు వివరించారు. వారు నిర్వహించిన మ్యాజిక్ షోను పిల్లల ఆసక్తిగా తిలకించడమే కాకుండా అనేక ప్రశ్నలను సందించారు. పిల్లలు ప్రశ్నించే గుణాన్ని అలవర్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని జనవిజ్ఞాన వేదిక నాయకులు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంకురు అప్పలనాయుడు, బోనంగి వాసుదేవరావు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : విద్యార్థులు మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా యాక్సిడెంట్లుకు గురై ఎంతోమంది చనిపోతున్నారని, అదే విధంగా గంజాయి, డ్రగ్స్ సేవించి చాలామంది యువత జైలు జీవితం గడుపుతున్నారని కాబట్టి వీలైనంతవరకు ఎవరూ వాటి జోలికి పోవద్దని చెప్పారు. బుధవారం వంశధార డిగ్రీ కాలేజ్, హెడ్ కానిస్టేబుల్ కె.గణేష్ మరియు ఈగల్ టీమ్ సభ్యులు కె.ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మీ ప్రాంతంలో ఏదైనా డ్రగ్ సంబంధిత సహాయానికైనా ఫిర్యాదుకైనా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి కాల్ చేయాలన్నారు. అలాగే ఆపరేషన్ ట్రైన్స్, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ వజ్ర ప్రహార్ గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేర రహిత గ్రామాలే లక్ష్యం : ఎస్ఐ వెంకటేష్

కొత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆకుల తంపర గ్రామంలో మాదక ద్రవ్యాల నిరోధం, సైబర్ నేరాలు మరియు అపరిచితుల సమాచారంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తూరు మండల ఎస్.ఐ. కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం సైబర్ నేరాల గురించి వివరిస్తూ, సాంకేతికత పెరిగిన తరుణంలో అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ మరియు మెసేజ్‌ల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా బ్యాంకు వివరాలు, ఓటీపీలు ఎవరికీ షేర్ చేయకూడదని, సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే గ్రామంలోకి వచ్చే కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువత మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నంలో ఈచ్ వన్ క్యాచ్ వన్

పాతపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, విద్యార్థి ఇంకొక విద్యార్థిని పాఠశాలలో చేర్పించాలని పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠ రావు అన్నారు. బుధవారం జరిగిన 'బడి పిలుస్తోంది రా' కార్యక్రమంలో పాతపట్నం వీధుల్లో ర్యాలీగా తిరుగుతూ ఈచ్ వన్ క్యాచ్ వన్ అని నినాదాలు చేస్తూ, ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. 'బడి మీది భరోసా మాది' అని ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, ఉచిత విద్య, రుచి, శుచి కలిగిన మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగు, బెల్టు, షూ, సాక్సులు, సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ లాబ్స్, వంటి సదుపాయాలు ఉన్నాయని, ప్రాథమిక స్థాయి నుంచే వృత్తి విద్య, ఉచిత ఐడెంటిటీ కార్డులు అందజేసి ఆటపాటలతో ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందిస్తామని తెలిపారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పైల బాబ్జీ, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, శాసనపురి మధుబాబు, జోగారావు, అక్కంధ్ర సన్యాసిరావు, ఎరకయ్య, పెద్దింటి శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు నల్ల తారక రామారావు, రావాడ రజనీకాంత్, హరినాథ్ రావు, ఉష, తేజ, విద్యా కమిటీ ఛైర్మన్ రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే

కోటబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : భూ సమస్యలు పరిష్కారానికే రీసర్వే కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ ఛైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. బుధవారం కోటబొమ్మాళి పంచాయతీ కార్యాలయం అవరణలో ఆంధ్రప్రదేవ్ రీసర్వే ప్రాజెక్టు గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న గ్రామ సభలో రెవెన్యూ సిబ్బంది తెలియజేయాలని ఆయన కోరారు. పంచాయతీ పరిధిలోని పలువురు రైతులు వారివారి సమస్యలను తహసీల్ధార్ సిహెచ్. ప్రసాద్‌రావు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలన్నింటిని పరిష్కారం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్. రాంకుమార్, కొత్తమ్మతల్లి పాలకమండలి అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, మంచాల వెంకటరావు, వీఆర్వో రంగస్వామి, మండల సర్వే క్రిష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి చింతాడ సన్యాసిరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నడిమింటి గీత ప్రతిభకు ప్రోత్సాహం

సరుబుజ్జిలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ఏప్రిల్ 15వ తేదీన విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సరుబుజ్జిలి మండలం రొట్టవలస హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన నడిమింటి గీత 911/1000 బైపిసి విభాగంలో ప్రథమ స్థానం సాధించినందుకు, ఎంపీసీ గ్రూపులో చిట్టి పల్లవి 898/1000 మార్కులతో ప్రథమ స్థానం సాధించినందుకు ప్రముఖ సామాజిక వేత్త రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రిటైర్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు బొంగు సత్యనారాయణ చెరొక 5000 ఐదు వేలు చొప్పున నగదు బహుమతిని చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువు తొత్తడి వెంకట రమణస్వామి, సరుబుజ్జిలి మండలం తెలుగు యువత అధ్యక్షులు తాడేల రాజారావు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తిరి రామకృష్ణ, హైస్కూల్ ప్లస్ సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

కవిటి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలంలోని పెద్ద కపాసుకుద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం ఎంతో ఉత్సాహంతో జరిగింది. విద్యార్థులు వివిధ ఆటపాటలతో, వేషధారణలతో, కోలాటాలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. అలాగే పాఠశాల ప్రగతిని గ్రామస్తుల సహకారంతో తీసుకోవాల్సిన చర్యలను గ్రామస్తులకు సభాముఖంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాయ దమయంతి భీమసేన్, కుల అధికారి బడే రామారావు, మాజీ ఎంపీటీసీ బడే రామకృష్ణ, ఉపాధ్యాయులు రాంబాబు, మహేశ్వర చౌదరి, తిరుపతరావు, భాస్కరరావు, నిషార్, నసిరుద్దీన్, ఢిల్లేశ్వరి, మేరీ ఎలిజిబెత్, కవిత, రాణి స్వాతి చాందిని, వనజాక్షి, ఈశ్వర్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

23-4-9th cheli.qxd:23-4-9th cheli.qxd 1/1/02 6:47 AM Page 1

ఫ్యాషన్.. ఫ్యాషన్

సంప్రదాయానికి తొలి మెట్టు

గాగ్రా చోళీ

ఒకనాడు సంచార జీవితం గడిపి నిత్య ప్రయాణికులుగా వలసలు పోతూ... లంబాడాలుగా చరిత్రలో పేరు గాంచిన బంజారాలు... మహిళలలో చిన్నలు, పెద్దలు సైతం ధరించే గాగ్రా అవిష్కర కర్తలు... అంటే ఆశ్చర్యం కలగవచ్చు గాక... కానీ ఇది నిజం. దుస్తుల్లో నూతన మార్పులకు కొలమానంగా ఫ్యాషన్‌ను చెప్పుకోవచ్చు. ఏది ధరించాలో వారి అభిరుచులను బట్టి ఎప్పటికప్పుడు మారిపోతా ఉంటుంది. గతకాలం నాటి దుస్తులకు కూడా కొత్త హంగులు అద్ది నేడు ఫ్యాషన్‌గా ధరించడం కనిపిస్తోంది. అటువంటి వాటిలో నాడు బంజారా (లంబాడా) మహిళలు ధరించిన గాగ్రా (ఫేటియా) కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు. ఈ గాగ్రా రోజు రోజుకు ఎంతో ఆదరణను పొందుతోందంటే అతిశయోక్తి కాదు. చిన్న పిల్లల నుంచి యువతులు, పెళ్లైన మహిళల వరకు దీన్ని ఇష్టపడని వారు లేరంటే ఇది ఎంతగా ప్రాచుర్యం పొందుతుందో అర్థమవుతోంది. అద్దాలు, అల్లికలను చేర్చుతూ అనేక రకాలుగా నేడు మార్కెట్‌లోకి వస్తున్న ఈ గాగ్రా మహిళలను, యువతను ఆకర్షిస్తోంది.

మార్కెట్‌లో ఉన్న గాగ్రా రకాలు

గాగ్రా (లేహంగా) ఫ్యాషన్ సాంప్రదాయ, ఆధునిక శైలుల కలయికతో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటుంది. ఏలైన్, మెర్మైడ్, స్ట్రెయిట్ కట్, వాల్యూమ్ డిజైన్లతో వెల్వెట్, సిల్క్, నెట్, కాంట్రాస్ట్ బార్డర్లు, భారీ మిర్రర్ వర్క్, ఫ్లోరల్ ప్రింట్లు వంటి దుస్తులలో ఇవి లభిస్తాయి. వివాహాలు, పండుగల కోసం మిర్రర్ వర్క్, జరీ, ఎంబ్రాయిడరీ పనులు చేసిన డిజైన్లు బాగా ప్రాచుర్యం పొందాయి.

సంప్రదాయ దుస్తులు: బంజారా (లంబాడీ) మహిళల సంప్రదాయ దుస్తులు రంగు రంగుల అద్దాల పనులు, ఎంబ్రాయిడరీ, కౌరీ గవ్వలతో కూడిన ప్రత్యేక కళారూపాలు. వాళ్ల ధరించే దుస్తుల్లో ప్రధానంగా పేటియా (గాగ్రా), కాంచళి (రవిక), టూక్రీ (ఓణీ) ప్రధానమైనవి. ఇవి పర్యావరణానికి అనుగుణంగా, కఠినమైన శీతోష్ణస్థితి నుండి రక్షణ కల్పించేలా స్వయంగా వారే తయారు చేసుకుంటారు.

బంజారా స్త్రీల సాంప్రదాయ్క వస్త్రధారణ వివరాలు:

పేటియా (గాగ్రా): రంగురంగుల దుస్తులతో, ముఖ్యంగా ఎరుపు, నారింజ రంగులలో కుచ్చులు, అద్దాలు ఎంబ్రాయిడరీ పనులతో కూడిన లంగా. ఇది మందపాటి నూలు వస్త్రంతో తయారు చేయబడుతుంది.

కాంచళి (రవిక): ఇది ముందు భాగంలో అద్దాలు, రంగుల దారాలతో కుట్టిన ఎంబ్రాయిడరీ, గవ్వలతో అలంకరించబడిన చిన్న రవిక. దీనికి చేతులు ఉండవు లేదా చాలా చిన్నగా ఉంటాయి.

టియా/ ఓణీ (దుపట్టా): లంగా, రవికపై ధరించే సాంప్రదాయ ఓణీ.

గుమ్‌టో/ టెటెరా (ముసుగు): వివాహిత మహిళలు తమ తల, ముఖం కప్పుకోవడానికి, గవ్వలు, అద్దాల పనితో అలంకరించబడిన ముసుగును (చీర/ఓణీ) ధరిస్తారు.

ఆభరణాలు: దుస్తులతో పాటు, భూరియా (వెండి దండలు), బిలియా (చేతి కడియాలు), అద్దాల పని ఉన్న ఆభరణాలు ధరిస్తారు. ఎలా తయారు చేసేవారు..

బంజారా మహిళలు స్వయంగా వారపు సంతకు వెళ్లి వారికి కావాల్సిన నూలు దారాలు, రంగురంగుల ముతక దుస్తులను కొనుక్కొని వస్తారు. వీటితో పాటు అద్దాలు, గవ్వలు కూడా తీసుకువస్తారు. రోజువారి వ్యవసాయ, ఇంటి పనులు చేసుకుంటూనే ఖాళీ సమయాల్లో ఈ గాగ్రాను తమకు కావాల్సిన విధంగా తయారు చేసుకుంటారు. గాగ్రాపై రకరకాల పూలు ఎంబ్రాయిడరీ వర్క్ చేసేవారు.

ఇక్కడ మనం చెప్పుకోవాల్సిన మరో విశేషం ఏమిటంటే పెళ్లి కుదిరిన యువతులు స్వతహాగా వారికి కావాల్సిన పెళ్లి గాగ్రాను తానే స్వయంగా తయారు చేసుకునేవారు.

– రామకృష్ణ ధర్మసోత్

రామ బాణం

వంటింటి నుంచి ఎరీనాకు చేరి రామ బాణంలా దూసుకు పోయే పరుగులబామ్మ గురించి తెలుసుకుందామా.

ఆంధ్రప్రదేశ్, నెల్లూరుకు చెందిన రామ సుబ్బమ్మ వయసు 80 ఏళ్లు. 2015లో పలు జాతీయ, రాష్ట్ర స్థాయి పరుగు పందాల్లో పాల్గొని 32 బంగారు, 14 సిల్వర్, 3 కాంస్య పతకాలు సాధించారు.

ప్రతి అనుభవమూ గురువే !

ఒకసారి ఒక యువకుడు జీవితం మీద విసుగుతో అరణ్యంలోకి వెళ్లాడు. "నిజమైన గురువు ఎవరూ? జీవిత సత్యం ఏమిటి?" అని ఆలోచిస్తూ తిరుగుతుండగా

అతనికి దత్తాత్రేయ స్వామి దర్శనమిచ్చారు.

యువకుడు నమస్కరిస్తూ ఇలా అడిగాడు.

'స్వామీ! ఈ జగతికి గురువు ఎవరు?'

దత్తాత్రేయ స్వామి చిద్విలాసంగా ....'నాకు ఒక్క గురువు కాదు, 24 మంది గురువులున్నారు.'

అదెలా అని ఆశ్చర్యపోయిన యువకునితో...మళ్ళీ స్వామి... ఇలా ....

'భూమి నాకు సహనం నేర్పింది. గాలి నాకు ఆసక్తి లేకుండా జీవించడం నేర్పింది. నీరు పరిశుద్ధత నేర్పింది. అగ్ని తపస్సు నేర్పింది. ఆకాశం విస్తారమైన మనస్సు నేర్పింది.'

'ప్రకృతిలో ప్రతి దానిలో నేర్చుకోవాల్సిన పాఠం ఉంది. మనసు తెరిచి చూస్తే, ప్రపంచం మొత్తం గురువే అవుతుంది.'

అది విని యువకుడికి జ్ఞానోదయం కలిగింది. అతను అర్థం చేసుకున్నాడు . 'నిజమైన గురువు బయట కాదు, ప్రతి అనుభవంలోనూ ఉందన్న విషయం అవగతమైంది.

అద్భుతమైన పండు 'లిచి'

మనకుసంప్రదాయపండ్లుఎన్ని ఉన్నా వేసవిలో లభించే 'లిచి' పండు తింటే అన్నీ ఆరోగ్యదాయకమే. తెలుపు, గులాబీ రంగులో ఉండే ఈపండు రుచినీ

ఆస్వాదిస్తే బోలెడంత అద్భుతంగా ఉంటుంది. ఇప్పుడు తయారయ్యే ఐస్క్రీంలు, జ్యూస్లు,ఇతర స్వీట్లలో 'లిచి' ని ఒక ప్రధాన ముడి పదార్థంగా ఉపయోగిస్తారు.ఎన్నోఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది కనుక ఈ పండును ఒకసారి తింటే మళ్ళీ మళ్ళీ తినాలని పిస్తుంది. ఇందులో విటమిన్ సీ, శక్తివంత మైనయాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే లక్షణాలు ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, ఫ్లూ, దగ్గు వంటి సామాన్య జ్వరాలను దారి చేరనీయదు. స్కర్వి వ్యాధి నివారిస్తుంది. విటమిన్ సీతో పాటు అధిక నీటి శాతాన్ని కలిగి ఉన్నందున లిచి చర్మ ఆరోగ్యానికి ఉత్తమంగా ఉంచుతుంది.

వృద్ధుల ఆరోగ్య రక్షణకు తోడ్పడుతుంది. లిచిలో ఉండే అధిక డైటరీ శరీరంలోని ఫైబర్ కొవ్వు పేరుకుపోవడాన్ని అరికట్టి, గుండె ఆరోగ్యాన్ని పదిలపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి విటమిన్ సీ రక్తపోటునుతగ్గిస్తుంది. లిచి క్యాన్సర్ నిరోధక ప్రభావాన్ని కలిగిస్తుంది. దీని వాడకంతో ప్రాణాం తక వ్యాధి సంభవించ కుండా నిరోధిస్తుంది. బరువు తగ్గించే ప్రణాళికలో ద్రవ సమతుల్యత కీలకం. ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుంది. తద్వారా శరీరంలోని ద్రవ స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. లిచిలో ఉండే పెక్టిన్ అనే డైటరీ ఫైబర్ ఆరోగ్య కరమైన ప్రేగు కదలికలకు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. దీనిలోని అధిక నీటి శాతం మలబద్ధకాన్ని నివారిస్తూ, పెద్దప్రేగు క్యాన్సర్, ఫైల్స్ వంటి అనారోగ్యాల నుంచి రక్షిస్తుంది.

బై పోలార్ కు ఔషధ సేవనం!

వ్యథ

ప్రశ్న: మా అక్క వయస్సు 38 సంవత్సరాలు. 25 ఏళ్ల వయస్సులో వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత 10 సంవత్సరాలుగా ఆమెకు బైపోలార్ డిసార్డర్ లక్షణాలు కనిపిస్తున్నాయి. కొన్నిసార్లు తీవ్ర కోపంతో వస్తువులు పగులగొడుతుంది. మరికొన్ని సార్లు తనకు ఎవరూ లేరని, చనిపోవాలని ఏడుస్తుంది. తర్వాత మళ్లీ సాధారణంగా ఉంటుంది.

పెళ్లి తర్వాత ఈ సమస్య గుర్తించారు. సైకియాట్రిస్ట్ చూపించినప్పటికీ ఆమె మందులు వాడలేదు. ప్రస్తుతం పరిస్థితి కష్టంగా మారడంతో ఒక సైకాలజిస్ట్‌ను సంప్రదించాము. ఆయన 8 నెలల్లో పూర్తిగా తగ్గిస్తానని, నెలకు రూ. 60,000 ఫీజు కావాలని కోరారు. ఇది సాధ్యమేనా? ఆయన మాట నమ్మవచ్చా?

– ఒక సోదరి, రాజమండ్రి

జవాబు: అమ్మా, బైపోలార్ డిసార్డర్ ఒక దీర్ఘకాలిక మానసిక రుగ్మత. ఇందులో మానియా (అతి ఉత్సాహం, కోపం) మరియు డిప్రెషన్ (నిరాశ, నిస్పృహ) లక్షణాలు మారుమారుగా కనిపిస్తాయి. ఇది పూర్తిగా "నయం" అవుతుందని చెప్పడం కంటే, సరైన చికిత్సతో నియంత్రణలో ఉంచవచ్చని చెప్పడం వైద్యపరంగా సరైనది.

ఇది మాటలతో మాత్రమే తగ్గదు, సరైన మందులు వాడితేనే నియంత్రణలో ఉంటుంది. చికిత్స, కౌన్సెలింగ్ కలిపి చేస్తే కొంత మెరుగైన ఫలితాలు ఉంటాయి.

మీ వివరణను బట్టి, ఈ సమస్య ఆమెకు చాలా కాలంగా ఉండే అవకాశం ఉంది. మన సమాజంలో ఇలాంటి లక్షణాలను సాధారణ ప్రవర్తనా లోపంగా భావించి నిర్లక్ష్యం చేయడం వల్ల ఆలస్యంగా గుర్తించబడుతుంది.

8 నెలల్లో పూర్తిగా నయం చేస్తాను" అనే హామీ వైద్యపరంగా విశ్వసనీయంగా లేదు. బైపోలార్ డిసార్డర్‌కు సాధారణంగా జీవితాంతం పర్యవేక్షణ మరియు నిర్వహణ అవసరం ఉంటుంది. ఈ పరిస్థితిలో తప్పనిసరిగా సైకియాట్రిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అవసరం. మందులు (మూడ్ స్టెబిలైజర్స్) చాలా కీలకం. సైకాలజిస్ట్ కౌన్సెలింగ్ సహాయకంగా ఉంటుంది కానీ మందులకు ప్రత్యామ్నాయం కాదు.

అలాగే నెలకు రూ. 60,000 ఫీజు చాలా అధికం. సాధారణంగా మంచి నిపుణుల వద్ద ఒక్క సెషన్‌కు రూ. 500–రూ. 3000 మధ్య ఖర్చవుతుంది.

మీరు ముందుగా ఒక అనుభవజ్ఞుడైన సైకియాట్రిస్ట్‌ను సంప్రదించండి. అవసరమైతే రెండో అభిప్రాయం తీసుకోండి. అసాధారణ హామీలను నమ్మకండి. శాస్త్రీయంగా నిరూపితమైన చికిత్సనే అనుసరించడం మంచిది.

డాక్టర్ ఎన్. బి. సుధాకర్ రెడ్డి
సైకాలజిస్ట్

చిట్కా : గాఢమైన ఆకుపచ్చ రంగులో, మురికి లేకుండా ఉన్న ఆకులు ఎంచుకుంటే వంటకు మంచి రుచి వస్తుంది. పుదీనా ఆకులను నీటిలో కొద్దిసేపు నానబెట్టి బాగా కడగాలి. పచ్చిమిర్చి, వెల్లుల్లి, కొద్దిగా నిమ్మరసం కలిపి గ్రైండ్ చేస్తే పుదీనా పేస్ట్ చట్నీలకు, కర్రీలకు బాగా సరిపోతుంది. పుదీనా ఆకులు బిర్యానీకి ప్రత్యేక సువాసన, రుచి ఇస్తాయి. చివర్లో కొద్దిగా వేసినా ఫ్రెష్ ఫ్లేవర్ వస్తుంది.



తెర

కేరళ సెన్సేషన్ వాలా 2 తెలుగులోకి..

మలయాళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టించి, ఏకంగా రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరిన యువ తరం సినిమా వాలా 2 ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఫైన్ స్ట్రీక్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 24న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన యంగ్ సూపర్ హీరో తేజ సజ్జా మాట్లాడుతూ, మలయాళ నటీనటులకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఘనస్వాగతం పలుకుతారని పేర్కొన్నారు. ఈ సినిమా ట్రైలర్‌లో ఎంత ఎనర్జీ ఉందో, చిత్ర బృందంలో కూడా అదే కనిపిస్తోంది. భాషా భేదం లేకుండా మంచి కథలను ఆదరించే తెలుగు ఆడియన్స్ మధ్య ఉండటం గర్వంగా ఉంది. నిర్మాత సాహు శంకర వరప్రసాదవంటి భారీ హిట్ తర్వాత ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను మన ముందుకు తెస్తున్నారు. ఇది కూడా ఇక్కడ పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను.. అని అన్నారు. దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, సినిమాలో బ్రదర్ సెంటిమెంట్ మరియు ఫ్రెండ్ షిప్ ఎమోషన్స్ అద్భుతంగా పండాయని ప్రశంసించారు. కేరళలో ఎటువంటి స్టార్ ఇమేజ్ లేని యువ నటులతో (హాషీర్, అలన్, అజిన్, వినాయక్) రూపొందిన ఈ సినిమా, అక్కడ ఇండస్ట్రీ హిట్ రేంజ్‌లో వసూళ్లు సాధించడం విశేషం.

కమెడియన్ కాదు కింగ్



టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ కమెడియన్ సత్య హీరోగా, విలక్షణ దర్శకుడు రితేష్ రానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ మూవీ జెట్లీ. క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మే 1న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న నేపథ్యంలో, చిత్ర బృందం బుధవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసింది. తాజాగా విడుదలైన ట్రైలర్‌ను గమనిస్తే.. సినిమా అంతా క్విర్కీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగనున్నట్లు తెలుస్తోంది. ఇందులో సత్య జ్ఞాపకశక్తి కోల్పోయిన ఒక వింత వ్యక్తిగా కనిపిస్తున్నారు. తనను తాను ఒక పవర్‌ఫుల్ యాక్షన్ హీరోగా, కడప కింగ్‌గా ఊహించుకుంటూ ఆయన చేసే రచ్చ ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. 15 వేల కోట్ల డీల్ చుట్టూ తిరిగే కథలో.. రియాలిటీకి, సత్య ఊహలకు మధ్య జరిగే కామెడీ యుద్ధమే ఈ జెట్లీ. సత్యకు తోడుగా వెన్నెల కిశోర్, వైవా హర్ష తమ మార్క్ కామెడీతో ట్రైలర్‌ను మరింత సందడిగా మార్చేశారు. హీరోయిన్ రియా సింగ్ గ్లామర్‌తో పాటు యాక్షన్ సీన్స్‌లోనూ ఆకట్టుకుంటోంది. రితేష్ రానా గత చిత్రాలైన మత్తు వదలరా, హ్యాపీ బర్త్‌డే తరహాలోనే ఈ సినిమాలో కూడా వైవిధ్యమైన స్క్రీన్ ప్లే ఉండబోతుందని ట్రైలర్ స్పష్టం చేస్తోంది.

ముంబైలో షూట్ షురూ

భారతీయ సినీ ఇండస్ట్రీలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ క్రేజీ కాంబినేషన్ పట్టాలెక్కింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్, టాలీవుడ్ నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం బుధవారం ముంబైలో ఘనంగా ప్రారంభమైంది. టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్, కుల్దీప్ రాథోడ్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటం విశేషం. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు పవర్ ఫుల్ యాక్షన్ డ్రామాగా ఈ కథను వంశీ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. షూటింగ్ ప్రారంభం సందర్భంగా మేకర్స్ ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ముంబైలో వేసిన భారీ సెట్‌లో సల్మాన్ ఖాన్ తనదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చారు. లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. జవాన్ వంటి భారీ విజయం తర్వాత నయనతార నటిస్తున్న మరో హిందీ ప్రాజెక్ట్ కావడంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సల్మాన్ ఖాన్, నయనతార (ప్రధాన పాత్రల్లో) నటిస్తుండగా వంశీ పైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (దిల్ రాజు, శిరీష్) నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముంబైలో నెల రోజుల పాటు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. 2027 ఈద్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. వంశీ పైడిపల్లి గత చిత్రాలైన మహర్షి, వారసుడు తరహాలోనే ఈ సినిమాలో కూడా బలమైన ఎమోషన్స్ ఉంటాయని, సల్మాన్ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్లుగా పవర్ ఫుల్ డైలాగ్స్ ఉంటాయని సమాచారం. త్వరలోనే ఈ చిత్ర టైటిల్‌ను అధికారికంగా ప్రకటించనున్నారు.

24న పరమపద సోపానం

అర్జున్ అంబటి, జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ జంటగా నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ పరమపద సోపానం. స్వయంభూ క్రియేషన్స్ బ్యానర్‌పై గణపర్తి నారాయణరావు, తేలప్రోలు ప్రసన్న నిర్మించిన ఈ చిత్రానికి నాగ శివ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఏప్రిల్ 24న థియేటర్లలోకి రాబోతున్న సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ దర్శకులు భీమనేని శ్రీనివాసరావు, వీర శంకర్, సముద్ర చిత్ర యూనిట్‌ను అభినందించారు. భీమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తన వద్ద పనిచేసిన ప్రసన్న నిర్మాతగా సక్సెస్ అవ్వాలని కోరుకున్నారు. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ.. అర్జున్ అంబటి నటన, లుక్స్ అద్భుతంగా ఉన్నాయని, త్వరలోనే అతను పెద్ద హీరో అవుతాడని ప్రశంసించారు. హీరో అర్జున్ అంబటి మాట్లాడుతూ.. లెజెండరీ డైరెక్టర్లు నా సినిమా ఈవెంట్‌కు రావడం ఆనందంగా ఉంది. ఇదొక మంచి థ్రిల్లర్ ప్రయత్నం. ఏప్రిల్ 24న ప్రేక్షకులు థియేటర్లకు వచ్చి మమ్మల్ని ఆశీర్వదించాలి అని కోరారు. చిత్ర దర్శకుడు నాగ శివ ఈ చిత్రాన్ని ఆసక్తికరమైన మలుపులతో తెరకెక్కించారని, దేవ్ అందించిన సంగీతం, ఈశ్వర్ విజువల్స్ సినిమాకు ప్రధాన బలమని చిత్ర యూనిట్ పేర్కొంది.

మూడేళ్ల విరామం తర్వాత ..

మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ బాక్సాఫీస్ వద్ద మళ్ళీ సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. విరూపాక్ష వంటి భారీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న తర్వాత, దాదాపు మూడేళ్లుగా వెండితెరపై కనిపించని తేజ్, ఇప్పుడు ఒక భారీ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. బైక్ ప్రమాదం తర్వాత తన ఆరోగ్యంపై దృష్టి సారించిన సాయి ధరమ్ తేజ్, శారీరకంగా మరియు మానసికంగా పూర్తిస్థాయిలో సిద్ధమవ్వడానికి ఈ సుదీర్ఘ విరామం తీసుకున్నారు. సరిగ్గా విరూపాక్ష విడుదలై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, తన తదుపరి ప్రయాణంపై క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న సంబరాల ఏటి గట్టు చిత్రంలో నటిస్తున్నారు. దాదాపు ఏడాది కాలంగా ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా జరుగుతోంది. ఈ చిత్రం కోసం తేజ్ తన లుక్‌ను కూడా మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా విడుదల తర్వాతే తన తదుపరి చిత్రాలను పట్టాలెక్కించాలని ఆయన కృతనిశ్చయంతో ఉన్నారు. అభిమానులను ఉత్సాహపరిచే మరో విషయం ఏమిటంటే, తేజ్ చేతిలో ప్రస్తుతం వరుస ప్రాజెక్టులు ఉన్నాయి. ముఖ్యంగా సుజిత్ సందీప్ దర్శకత్వంలో ఒక క్రేజీ ప్రాజెక్ట్ ఖరారైంది. వీటితో పాటు మరో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. సంబరాల ఏటి గట్టు రిలీజ్ అనంతరం ఈ సినిమాలపై అధికారిక ప్రకటనలు వెలువడనున్నాయి. మొత్తానికి, మూడేళ్ల నిరీక్షణ తర్వాత మెగా హీరో నుంచి బ్యాక్‌టుబ్యాక్ సినిమాలు రాబోతుండటంతో మెగా అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

మెట్రో స్టేషన్‌లో వెంకీ మామ యాక్షన్..



విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఆదర్శ కుటుంబం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇటీవల ఇండోర్ షెడ్యూల్ పూర్తి చేసిన చిత్ర బృందం, తాజాగా మలక్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఒక కీలకమైన ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించింది. ఈ సినిమాను పక్కా కామెడీయాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. చాలా కాలం తర్వాత ఈ క్రేజీ కాంబో సెట్స్ పైకి రావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వెంకటేష్ మార్క్ వినోదం ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ చిత్రాన్ని అక్టోబర్ నెలలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దసరా కానుకగా ఈ క్రేజీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

కాన్స్ వేదికపై కన్నడ కిరణం

పిట్ట కొంచెం.. కూత ఘనం అనే సామెతను నిజం చేస్తూ, కన్నడ చిత్ర పరిశ్రమకు చెందిన యువ దర్శకురాలు కరెన్ క్షి   తి సువర్ణ గ్లోబల్ సినీ వేదికపై సంచలనం సృష్టించింది. కేవలం 22 ఏళ్ల వయసులోనే ఆమె రూపొందించిన సెప్టెంబర్ 21 అనే స్వతంత్ర చిత్రం, ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కాన్స్ చలన చిత్రోత్సవానికి ఎంపికైంది. అల్జీమర్స్ నేపథ్యంతో భావోద్వేగగా కన్నడ, హిందీ భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం, అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న ఒక వృద్ధుడి చుట్టూ తిరుగుతుంది. ఈ వ్యాధి కేవలం బాధితుడిపైనే కాకుండా, అతన్ని సంరక్షి   ంచే కుటుంబ సభ్యులపై చూపే మానసిక ప్రభావాన్ని దర్శకురాలు ఎంతో సున్నితంగా, భావోద్వేగంగా ఆవిష్కరించారు. యువతతో కూడిన టెక్నికల్ టీమ్ ఈ చిత్రానికి పని చేయడం విశేషం.

ఈ చిత్రంలో సీనియర్ నటీమణులు ప్రియాంకా ఉపేంద్ర, జరీనా వహాబ్ మరియు యువ నటుడు ప్రవీణ్ సింగ్ సిసోడియా కీలక పాత్రల్లో నటించారు.

పరిమిత వనరులతోనే అపారమైన విజన్‌తో కరెన్ ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందించారు. మే 16న కాన్స్‌లోని ప్రఖ్యాత పాలైస్ థియేటర్‌లో ఈ సినిమా ప్రదర్శితం కానుంది.

అతి పిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన దర్శకురాలిగా కరెన్ పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో మరియు చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. కంటెంట్ బలంగా ఉంటే ప్రపంచం తలొగ్గుతుందని ఈ యువ దర్శకురాలు నిరూపించి, భారతీయ చిత్ర పరిశ్రమ గర్వించేలా చేసింది. గ్లోబల్ వేదికపై ప్రదర్శన తర్వాత మరిన్ని దేశాల్లో ఈ సినిమాను విడుదల చేసేందుకు అంతర్జాతీయ పంపిణీదారులు ఆసక్తి చూపుతున్నారు.

23vzm15:23vzm15.qxd 23-04-2026 00:31 Page 1

బీపీఎం శ్రీనివాసరావుకు ప్రశంసలు

నెల్లిమర్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : నెల్లిమర్ల సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ (గాగ్) ప్రమాద బీమా పాలసీలను అత్యధికంగా చేసిన జరజాపుపేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పసుమర్తి శ్రీనివాసరావును సబ్ పోస్ట్‌మాస్టర్ ఎర్రయ్య, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ విజయనగరం జిల్లా మేనేజర్ సతీష్ అసిస్టెంట్ మేనేజర్ బాంధవి ప్రశంసించారు. నెల్లిమర్ల సబ్ పోస్ట్ ఆఫీస్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావును అభినందించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రయ్య, సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ప్రమాద బీమా పాలసీలను చేసుకునేలా ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని అన్నారు. ప్రమాద బీమా పాలసీల వల్ల దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాద సమయంలో మృతుని కుటుంబీకులకు భారీ స్థాయిలో ఆర్థిక ఆసరా లభిస్తుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వారన్నారు.

సీనియర్ సహాయకుడిగా శ్రీనివాస్ బాధ్యతలు

దత్తిరాజేరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండల పరిషత్ సీనియర్ సహాయకులుగా వల్లూరి శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ సీనియర్ సహాయకులుగా పనిచేసిన గేదెల నాగేశ్వరరావు పదోన్నతపై ఎస్ కోట మండలానికి బదిలీ అయ్యారు ఇక్కడ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ పార్వతీపురం ఐటిడిఏ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేసే విజయనగరం జిల్లా పరిషత్ కార్యాల్నయలో పనిచేసి బదిలీపై. ఇక్కడకు రావడం జరిగిందన్నారు ఆయన అడ్మినిస్ట్రేషన్ అధికారి శివాజీ సమక్షంలోజాయిన్ అయ్యారు. మండల పరిషత్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు ఆయనతో ఏవో శివాజీ జూనియర్ అసిస్టెంట్ నవీన్ ఉన్నారు.

సత్య కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట లో ఉన్న సత్య కాన్సెప్ట్ స్కూల్ లో యాన్యువల్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అలాగే ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ కనకల రాంబాబు చేతులు మీదుగా మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపా ల్ బి. విజయశ్రీ, అకడమిక్ ఆర్గనైజర్ కొంకి సంతోష్, ఉపాధ్యాయులు ఎడ్ల రామలక్ష్మి,శ్రీదేవి, శ్యామల, భార్గవి, రమాదేవి, జయశ్రీ, నందిని, మహేశ్వరి, జి. రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

200 మంది రోగులకు వైద్య పరీక్షలు

దత్తిరాజేరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండలంలోని పెదమానాపురం గ్రామంలో ఎస్ వి హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ ఎమ్మెస్ ఆర్తో కీళ్ల వైద్యులు ఆధ్వర్యంలో 200 మంది రోగులకు చికిత, పరీక్షలు బుధవా రం రామ మందిరం వద్ద తనిఖీలు చేశారు. పరీక్షలు చేసిన రోగులకు అవస రమైన మందులు ఉచితంగా అందజేశారు. మిగతా రోగులు ఎవరైనా చికిత్స లు చేయించుకోవాలనుకుంటే గజపతినగరం హాస్పిటల్ వద్దకు వచ్చిపరీక్షలు ఉచితంగా చేయబడతాయని ఆస్పత్రి వేళల్లో వచ్చి తనిఖీలు చేసుకోవాలన్నారు . కార్యక్రమంలో గ్రామ పెద్దలు గేదెల రామసత్యం గంట తులసి గొర్ల మహేష్ గొర్లె ఈశ్వరరావు పాల్గొన్నారు .

నూతన అసోసియేషన్ సభ్యుల నియామకం

మక్కువ ఏప్రిల్ 22 ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో బుధవారం ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేషన్ అసోసియేషన్ నెంబర్ల ఎన్నిక జరిగింది. మన్యం జిల్లాలో ఉన్న నాలుగు నియోజక వర్గాలు సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ మొత్తం 22 మంది కలిపి ఎన్నిక నిర్వహించారు. ఎన్నికలో పార్వతీపురం మన్యం జిల్లా ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుప్పిలి రవి కుమార్, ఉపాధ్యక్షుడిగా కోట సుధీర్, జాయింట్ సెక్రటరీగా కర్రి దామోదరావు, సెక్రటరీగా అల్లిన హిమబిందు ఎన్నికయ్యారు.

ప్రజల దాహం తీర్చిన చింతల రామకృష్ణ

రామభద్రపురం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త : రామభద్రపురం మేజర్ పంచాయితీలో పాకీ వీధిలోని తాగునీటి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని ప్రత్యేక అధికారి పవన్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ అన్నారు. రామభద్రపురం పాకి వీధిలో నీటి కుళాయిలను గురువారం అధికా రులు ప్రారంభించారు వేసవికాలంలో నీటి కుళాయిలు ఏర్పాటు చేయడంతో తాగునీటికి ఇబ్బందులు తొలగాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ రామభద్రపురం మేజర్ పంచాయతీలోని మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని ఆయన అన్నారు తాగునీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. వీధి దీపాలు రోడ్లు, కాలువలు నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈవో విశ్వనాథ్ మాజీ వార్డు మెంబర్ పోలవేనమ్మ పంచాయతీ సిబ్బంది చింతల వాసు చింతల రవి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడిగా పెంట

మక్కువ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: బీసీ సంక్షేమ సంఘం సాలూరు నియోజకవర్గ అధ్యక్షులుగా పెంట తిరుపతిరావు బుధవారం నియమించబడ్డారు. హైదరాబాద్‌లో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు వై .నాగేశ్వరరావు, రాష్ట్ర ఇంచార్జి , మహిళా అధ్యక్షురాలు వై. నూకాలమ్మ సమక్షంలో తిరుపతిరావును నియమించారు.

సర్పంచులు పదవీకాలం పూర్తి అయినా సేవకు అంకితం కావాలి

సాలూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న మాజీ డిప్యూటీ సీఎం నివాస ప్రాంగణం లో పీడిక రాజన్నదొర ఆధ్వర్యంలో నియోజకవర్గం రూరల్ సర్పంచులకు అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఎంపీ తనుజారాణి ఇంకా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బుధవారం నిర్వహించిన సన్మాన సభలో తనుజారాణి మాట్లాడుతు సర్పంచు లకు పదవీకాలం అయిపోయిన ప్రజాసేవకి అంకితం కావాలన్నారు.అలాగే రానున్న స్థానిక ఎన్నికలలో వైయస్సార్ సీపి ఘన విజయం సాధించటానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను మాట్లాడుతు భవిష్యత్తు కార్యాచరణ కోసం వైసీపీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు.అనంతరం రాజన్నదొర మాట్లాడుతు గతంలో వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ పాలనలో నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చేశామని అందువలన 2029 ఎలక్షన్లో విజయఢంకా మోగించి జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి వైసీపీ శ్రేణులు సైనికుల్లా కష్టపడాలని కోరారు.అనంతరం ఎంపీ, జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ డిసీఎం చేతుల మీదుగా సర్పంచులకు ఘనంగా సత్కరించారు.వైసీపీ లీడర్స్ మావుడి.శ్రీనివాసరావు, రెడ్డి సురేష్,పద్మావతి,దండి శ్రీను, డోల.బాబ్జి ఇంకా పెద్ద ఎత్తున మాజీ ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ,జడ్పిటిసీలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి గుమ్మడి

సాలూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ఈమధ్య రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణీని పోలిట్ బ్యూరో సభ్యురాలుగా నీయమించిన సంగతి అందరికి తెలిసిన విషయమే.అందులో భాగంగా బుధవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా సంధ్యారాణి కలిసి తనకు రెండవసారి పోలిట్ బ్యూరో సభ్యులుగా అవకాశం కల్పించి నందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసానని,స్థానిక విలేకరులకు ఆమె చెరవాణి ద్వారా తెలియజేసి ఆనంద వ్యక్తం చేశారు.

కొట్యాడలో మెగా వైద్యశిబిరం

లక్కవరపుకోట, ఏప్రిల్22, ప్రభాత వార్త: మండలంలోని కొట్యాడ గ్రామం లో బ ు ద ్ ా ా ం విశాఖపట్నం కి చెందిన అనిల్ నీరుకొండ హాస్పిటల్ వారిచే మెగా వైద్య శిబిరం మాజీ సర్పంచ్ కొట్యాడ దేవి మహేష్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరం లో సుమారు పదిమంది డాక్టర్స్ పదిమంది స్టాఫ్ నర్స్ పాల్గొని వివిధ వ్యాధులతో బాధ పడే వారికి తనికీలు చేసి టెస్ట్ లు నిర్వహించి ఉచితం గా మందులు అందజేశారు షుగర్ టెస్ట్ లు, బీపీ చెక్ అప్,తో పాటు కళ్ళు టెస్ట్ లు చేసి ఆపరేషన్ కొరకు 28 మందిని ఎంపిక చేశారు ఈ శిబిరం లో చెవి ముక్కు నోరు (ఈ ఎన్ టీ కి :06, జనరల్:10 అలాగే మిగిలిన రోగులతో కలిపి , 130 మంది పేషెంట్లు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో డాక్టర్ విష్ణు దాలవి(జనరల్ సర్జరీ) డాక్టర్ గుణ వర్ధన్ (ఈ ఎన్ టీ) డాక్టర్ బాబా ఆధాత్రో (జనరల్ మెడిసిన్) డాక్టర్ ఎస్ సుదర్శన్ (ఆర్థో పెడిసిన్) డాక్టర్ అఖిల్ డాక్టర్ సాయి హాసిని హేమలత గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కొట్యాడ జగన్నాథం ఏరువాక చిన్నరావు ఎర్ర సూర్యనారాయణ , గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

అభివృద్ధిలో కార్యకర్తలే కీలక భాగస్వాములు : కోళ్ల

లక్కవరపు కోట, ఏప్రిల్ 22, ప్రభాత వార్త : నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కీలక అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఎల్ కోటలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో ఆమె బుధవారం విస్తృత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి, ప్రతి లబ్ధిదారుడికి అందాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెడుతోంది. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లి, వారి నమ్మకాన్ని మరింతగా చూరగొనాలి. కార్యకర్తలే పార్టీకి వెన్నుముక, వారి కష్టమే పార్టీ గెలుపుకు పునాది అని ఆమె అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. అభివృద్ధి విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులు, మౌలిక వసతుల కల్పనపై కూడా ఆమె ఈ సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు, క్షేత్రస్థాయి కార్యకర్తలు మరియు ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.

రాములువారి ఆలయం ప్రారంభోత్సవంతో మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి, ఏప్రిల్ 22, ప్రభాత వార్త : బొబ్బిలి మండలం గోపాలరాయుడుపేట గ్రామంలో శ్రీ రాములవారి దేవాలయం ప్రారంభోత్స వ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి గౌరవ బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ముఖ్య అతిథిగా దేవాలయం ప్రతిష్టలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణు గోపాల్ నాయుడు,బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిరెడ్డి దామోదర రావు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

వంగర, ఏప్రిల్ 22 : మండలంలోని కొప్పరవలసలో శ్రీ సోమలింగేశ్వర స్వామిఆలయ 19 వ వార్షికోత్స వ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు... ఆలయ ధర్మకర్త... సాదెం తిరుపతిరావు దంపతులు ... ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు జాడ రమేష్ శర్మ ....శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు... అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. పలు గ్రామాలు కు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు అనంతరం భక్తులు అన్న సమారాధన ప్రసాదాలను స్వీకరించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త 25

పురుషోత్తపురం ఎంపీపీ పాఠశాలలో రజతోత్సవ వేడుకలు

కంచిలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండల ప్రాథమిక పాఠశాల పురుషోత్తపురంలో పాఠశాల స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్స వ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శారద అధ్యక్షతన జరిగాయి. వార్షికోత్స వంలో పాఠశాల ప్రగతి నివేదికను వివరించడం జరిగింది. విద్యార్థులు సాధించిన ప్రగతికి మెరిట్ సర్టిఫికెట్లు మెమెంటోలతో వక్తలు అధికారులు విద్యార్థులకు ఇచ్చారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో అలరించాయి. ఇక్కడ పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు రమణారావు, రాణి మేడమ్, నేలవేణి, చిరంజీవులు, సోమేశ్వర మాస్టర్, శరత్ పానీగ్రహీ, వైద్యులు కృష్ణరాజుకు, కుమార్ మాస్టర్, దుర్గాప్రసాద్ పాడి, మండల విద్యాశాఖ అధికారులు శివరాం ప్రసాద్, చిట్టిబాబు, సిఆర్పి కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ శ్రీలక్ష్మీ, ఎంఐఎస్ మేడం కళ్యాణి గ్రామస్తులు పౌర సన్మానం చేశారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి.

రైతులకు భూ సమస్యలు లేకుండా చూస్తాం

దత్తిరాజేరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రైతులుకు భూ సమస్యలు లేకుండా పరిష్కారం చేస్తామని తాసిల్దార్ హరి కిరణ్ తెలిపారు. మానాపురం సచివాలయం వద్ద భూములు రీ సర్వే గ్రామ సభ నిర్వహించారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా రీ సర్వేను రెవెన్యూ సిబ్బంది చేస్తారన్నారు అధికారులకు రైతులు సహకరించాలన్నారు రికార్డులలో ఎటువంటి తప్పులు ఉన్న రైతులుకు సరి చేస్తామన్నారు భూమి పాస్పుక్కులులో ఎటువంటి తప్పులు ఉన్న సరి చేస్తామన్నారు సాగులో రైతు ఉండి వేరొకరి పేరు రికార్డులో ఉంటే రైతు పేరు మీద ఎక్కిస్తామన్నారు ప్రభుత్వ భూమి తప్ప జిరాయితి భూములన్ని రైతులు పేరునిఎక్కిస్తామన్నారు భూములన్ని సరిచేసిన తర్వాతరాజముద్రతో తయారైన పాసుబుక్కులు రైతులకు అందజేస్తామన్నారు ఈ జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి మండల సర్వేయర్ అప్పలస్వామి విఆర్ఓ కార్తికేయ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకోవాలి

మక్కువ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండల కేంద్రం మక్కువ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మక్కువ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో పారదర్శకత లోపించిందని అధికార పార్టీ కార్యకర్తలు, నాయకులు వారి ఇష్టం వచ్చినట్టు వెడల్పు కార్యక్రమం చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. కొన్ని ప్రలోభాలకు లోబడి కొన్ని దగ్గర్ల ఒకవైపు కొన్ని దగ్గర్ల ఒకవైపు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేస్తున్నారని రెవిన్యూ సిబ్బంది ఉన్నా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కాబట్టి రోడ్డు వెడల్పు మొత్తం పారదర్శకంగా సమన్యాయంతో చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మక్కువ , చెముడు రోడ్ సెంటర్ నుండి సువర్ణముఖి నది వరకు ఉన్న ప్రభుత్వ స్థలం మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రహదారి వెడల్పు కార్యక్రమం లో 200 మంది చిరు వ్యాపారులకు వ్యాపారాలు పోయి నడి రోడ్డు మీద పడ్డారని ఈ ప్రభుత్వ స్థలాల్లో చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలని, మండల కేంద్రం లో సుమారు 150 ఆటో వర్కర్స్ ఉన్నారని ఆటో వర్కర్స్ కు ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని, బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మక్కువ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్ నాయుడు, ప్రజాసంఘాల నాయకులు కొల్లి గంగునాయుడు,ఎన్ వై నాయుడు తాడంగ ప్రభాకర్ చిరు వ్యాపారులు ఆటో వర్కర్లు పాల్గొన్నారు.

మన్యం జిల్లాలకు వడగాల్పుల ముప్పు : కలెక్టర్

పార్వతీపురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: రాష్ట్ర రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) తాజా నివేదిక ప్రకారం, పార్వతీపురం మన్యం జిల్లాలో రానున్న ఐదు రోజుల పాటు తీవ్రమైన ఎండలు మరియు వడగాల్పులు వీచే అవకాశం ఉందని ముఖ్యంగా జిల్లాలోని 15 మండలాలు "డేంజర్ కేటగిరీ" (ప్రమాదకర స్థాయి) లో ఉన్నట్లు హెచ్చరికలు జారీ అయ్యాయని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి వెల్లడించారు. ఈ మండలాల్లో ప్రమాదకర స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉండవచ్చు అని కలెక్టర్ అన్నారు. హీట్ ఇండెక్స్ సూచీ ప్రకారం, ఈ మండలాల్లో ఉష్ణోగ్రతలు 41 ది నుండి 54 ది మధ్య నమోదయ్యే అవకా శం ఉంది. ఈ తీవ్రమైన ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నం దున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతకు ప్రభావితం ఏ మండలాలలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, భామిని, కొమరాడ, వీరఘట్టం, బలిజిపేట, జియ్యమ్మవలస, పార్వతీపురం, గరుగుబిల్లి, పాలకొండ ఉన్నాయని అన్నారు.

यूनियन बैंक యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
M R కాలేజ్ బ్రాంచ్ (10651)
న్యూ సెంటనరీ, బ్లాక్ నెం.2, M R కాలేజ్ క్యాంపస్, విజయనగరం-535002. ఫోన్ : 94413 30592

వాహనం వేలం ప్రకటన

ఈ దిగువ ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యము పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలు సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని వాహనము లోన్ తాలూకు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై యధాతథ స్థితి లో వేలము ద్వారా అమ్ముటకు నిర్ణయించినారు.

ఖాతాదారుల పేరు మరియు చిరునామా	రిజర్వు ధర రూ. 2,45,000/-	వేలం వేయబోవు వాహనముల వివరములు
శ్రీ ముదునూరు గోవింద రాజు, తండ్రి : ఎమ్. వెంకట రాజు లోన్ ఖాతా నెం. 106516520000007	ఇఎమ్‌డి సొమ్ము: రూ.24,500/-	MARUTI SUZUKI INDIA LTD. CELERIO VXI Reg No: AP 39 RL 1210 Chassis No: MA3TFC62SNJ192814 Engine No: K10CN1072189

EMD నగదును NEFT/RTGS/DD ద్వారా ఖాతా నెం. 10651198005 0000, IFSC CODE: UBIN0810657, ఖాతా పేరు: Inward RTGS Head కు చెల్లించవలెను.
వేలం తేది: 06.05.2026, సమయం మ॥ 12.00 గం.ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు
వేలం వేయు స్థలము: M R కాలేజ్ బ్రాంచ్, విజయనగరం

నియమ నిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర 15 రోజులలో చెల్లించవలెను, చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) ఇతర వివరములు కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, M R కాలేజ్ బ్రాంచ్, న్యూ సెంటనరీ, బ్లాక్ నెం.2, M R కాలేజ్ క్యాంపస్, విజయనగరం-535002 ఫోన్: 94413 30592 నందు సంప్రదించవచ్చును.

తేది : 22.04.2026 సం/- బ్రాంచ్ మేనేజర్
స్థలం: విజయనగరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, M R కాలేజ్ బ్రాంచ్, విజయనగరం

23-04pg10.qxd:23-04pg10.qxd 1/1/02 6:22 AM Page 1

వీనస్ సంచలన ఓటమి

న్యూఢిల్లీ: తన కెరీర్‌లో ఏడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను గెలుచుకున్న మాజీ ప్రపంచ నంబర్ 1 వీనస్ విలియమ్స్ సంచలన ఓటమి చవిచూసింది. ఈ అనుభవజ్ఞురాలైన అమెరికన్ స్టార్ మాడ్రిడ్ ఓపెన్‌లో వరుసగా తన 10వ సింగిల్స్ మ్యాచ్‌లో ఓడిపోయింది. 45 ఏళ్ల విలియమ్స్, మాడ్రిడ్ ఓపెన్ మొదటి రౌండ్‌లో కైట్లిన్ క్వెవెడో చేతిలో 6-2, 6-4 తేడాతో ఓడిపోయి, వరుసగా 10 మ్యాచ్‌లలో ఓడిపోయిన మొదటి మాజీ నంబర్ వన్ క్రీడాకారిణిగా నిలిచింది. తన ప్రత్యర్థి పుట్టకముందే తన ఎనిమిది గ్రాండ్ స్లామ్ టైటిల్స్‌లో ఆరింటిని గెలుచుకున్న 2010 ఫైనలిస్ట్ విలియమ్స్‌ను, వైల్డ్‌కార్డ్ క్రీడాకారిణి రెండవ సెట్‌లో 3-0 తో వెనుకబడినప్పటికీ ఓడించింది. ఈ ఏడాది ఇండియన్ వెల్స్ టోర్నమెంట్‌కు వీనస్ విలియమ్స్‌కు వైల్డ్ కార్డ్ ఎంట్రీ లభించిందని నిర్వాహకులు ధృవీకరించారు. దక్షిణ కాలిఫోర్నియా ఎడారిలో జరిగే ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ఈ అమెరికన్ క్రీడాకారిణి డబుల్స్‌లో కూడా పోటీపడనుంది. ఈ స్టార్ క్రీడాకారిణి చివరిసారిగా జూలై 2025లో వాషింగ్టన్ ఓపెన్‌లో తన తోటి అమెరికన్ క్రీడాకారిణి పేటన్ స్టెర్న్స్‌ను ఓడించి మ్యాచ్ గెలిచింది. అలాగే 2000, 2001, 2005, 2007, 2008లో ఈ ప్రతిష్టాత్మకమైన గడ్డి కోర్టులలో విజయం సాధించి, ఐదుసార్లు వింబుల్డన్ టైటిల్‌ను గెలుచుకుంది. అంతేకాకుండా వీనస్ 2000, 2001లో యూఎస్ ఓపెన్‌ను కూడా గెలుచుకుంది. ఒక గ్రాండ్ స్లామ్‌లో అత్యధిక సార్లు పాల్గొన్న రికార్డు ఆమె పేరిట ఉంది. ఈ ఏడాది జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆమెకు 95వ టోర్నమెంట్.

శాప్ మహిళల ఛాంపియన్‌షిప్‌కు భారత్ ఆతిథ్యం

టోర్నీ నుండి వైదొలిగిన పాక్

న్యూఢిల్లీ: దశాబ్దం తర్వాత శాప్ మహిళల ఛాంపియన్‌షిప్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ టోర్నమెంట్‌లో బంగ్లాదేశ్‌తో డ్రా ఖరారు కాగా, పాకిస్థాన్ వైదొలిగింది. మే 24 నుండి జూన్ 7 వరకు గోవాలో జరగనున్న ఈ మహిళల ఛాంపియన్‌షిప్‌లో భారత్‌తో పాటు, డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్, మాల్దీవులు కూడా చోటు దక్కించుకున్నాయి. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్ దశాబ్ద కాలంలో తొలిసారిగా ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఫటోర్డాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆరు జట్లు ఛాంపియన్‌షిప్ టైటిల్ కోసం పోటీపడనున్నాయి. గ్రూప్ ఎలో నేపాల్, శ్రీలంక, భూటాన్, గ్రూప్ బిలో భారత్, బంగ్లాదేశ్, మాల్దీవులు ఉన్నాయి. అయితే పాకిస్తాన్‌కు భారత్‌లో ఆడేందుకు అక్కడి ప్రభుత్వం నుండి అనుమతి లభించలేదు. దీంతో టోర్నమెంట్ నుండి పాకిస్థాన్ మహిళా జట్టు వైదొలగాల్సి వచ్చింది. ఇక ప్రతి గ్రూపు నుండి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి, ఫైనలిస్టులను నిర్ణయించడానికి ఈ సెమీఫైనల్స్‌ను సింగిల్‌లెగ్ నాకౌట్ పద్ధతిలో ఆడతారు. కాగా గ్రూప్ దశలోనే నిష్క్రమించిన ఎఫ్‌సి ఆసియా కప్ 2026 తర్వాత, భారత్‌కు శాప్ ఛాంపియన్‌షిప్ మొట్టమొదటి పోటీ టోర్నమెంట్ కానుంది. పోటీలో అత్యంత విజయవంతమైన జట్టుగా ఉన్నప్పటికీ భారత్ గత రెండు ఎడిషన్లలో ఆధిపత్యం చెలాయించలేకపోయింది. 2022, 2024 లో బంగ్లాదేశ్, నేపాల్ జట్లు ఫైనల్స్‌లో తలపడ్డాయి. 2019లో జరిగిన ఫైనల్‌లో ఆతిథ్య దేశమైన నేపాల్‌ను 3-1 తేడాతో ఓడించి భారత్ చివరిసారిగా శాప్ మహిళల ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

బాక్సింగ్ టాప్స్ కోర్ గ్రూప్‌లో..

సచిన్, ప్రీతి, అరుంధతి, ప్రియ

న్యూఢిల్లీ: నలుగురు భారత బాక్సర్లు ప్రీతి పవార్, ప్రియా, అరుంధతి చౌదరి మరియు సచిన్ సివాచ్ టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ కోర్ గ్రూప్‌కు పదోన్నతి పొందారు. ఇటీవల ముగిసిన ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లలో పవార్, ప్రియా, చౌదరి స్వర్ణ పతకాలు సాధించగా, సివాచ్ రజత పతకాన్ని కైవసం చేసుకున్న తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. టాప్స్ ఫ్రేమ్‌వర్క్ కింద అథ్లెట్ల ప్రదర్శనలను బుధవారం సమీక్షించిన 172వ మిషన్ ఒలింపిక్ సెల్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆసియా ఛాంపియన్‌షిప్‌ల సమయంలో అర్హత సాధించిన పవార్, ఈ ఏడాది చివర్లో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ గేమ్స్, జపాన్‌లో జరగనున్న ఆసియా గేమ్స్ రెండింటిలోనూ పోటీపడనుంది. ఆమెతో పాటు జైస్మిన్, ప్రియా, అరుంధతి, సివాచ్ కూడా పాల్గొననున్నారు. బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన అర్హత ప్రమాణాలను నెరవేర్చినందున, పవార్, ప్రియా మరియు శివాచ్ కూడా ఆసియా క్రీడల్లో పోటీపడనున్నారు. అంతేకాకుండా, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో వారి ప్రదర్శనల ఆధారంగా, ఎమ్ఒసి ఆదిత్య (65 కేజీలు), దీపక్ (70 కేజీలు), హర్ష్ (90 కేజీలు) అనే ముగ్గురు బాక్సర్లను టాప్ డెవలప్‌మెంట్ గ్రూప్‌లో చేర్చింది. నరేందర్ (+90 కేజీలు) టార్గెట్ ఏషియన్ గేమ్స్ గ్రూప్‌లో చేర్చబడ్డాడు, ఈ నెల ప్రారంభంలో ఉలాన్‌బాతర్‌లో జరిగిన మీట్‌లో హర్ష్ మరియు నరేందర్ కాంస్య పతకాలు సాధించగా, ఆదిత్య మరియు దీపక్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

నేడు ఐపిఎల్ కీలక పోరు

చెన్నై, ముంబై ఇండియన్స్‌కు డు ఆర్ డై.. ఒకరిపై ఒకరు గెలిస్తేనే ప్లే ఆఫ్స్ ఆశలు!

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2026 సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడిన చెన్నై కేవలం రెండు విజయాలు మాత్రమే అందుకుంది. దీంతో ప్రస్తుతం 4 పాయింట్లతో పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో ఉంది. ఇప్పటికే లీగ్ దశలో దాదాపుగా సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే మ్యాచ్ కీలకం కానుంది. సూపర్ కింగ్స్, ఇండియన్స్‌కు ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు ప్లే ఆఫ్స్ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఓడిన జట్టుకు ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిలుతాయి.

కాగా ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ 11 పాయింట్లతో ప్లే ఆఫ్స్ రేసులో ముందంజలో ఉంది. అలాగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ జట్లు 8 పాయింట్లతో బలమైన స్థితిలో ఉన్నాయి. ఈ

ఇకపై ప్రతి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్‌కు అత్యంత కీలకం. ఒక్కో మ్యాచ్ ఓడిపోతే ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతుంటాయి. ఈ నేపథ్యంలో ఈ నేల 23న వాంఖడేలో ముంబై ఇండియన్స్ పై గెలవడం తప్పనిసరి. మరోవైపు ముంబై ఇండియన్స్ కూడా చెన్నై సూపర్ కింగ్స్ లాంటి పరిస్థితినే ఎదుర్కొంటోంది.

తాజాగా గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించి ముంబై 4 పాయింట్లతో తిరిగి పోటీలోకి వచ్చింది. ముంబై జట్టుకు మంచి కాంబినేషన్ ఉండటంతో బలంగా తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ముంబై ఇండియన్స్‌కు కూడా సూపర్ కింగ్స్‌తో జరగనున్న పరిస్థితుల్లో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఇకపై తప్పనిసరిగా వరుస విజయాలు సాధించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ముంబైపై జరిగే మ్యాచ్‌లో గెలిస్తే చెన్నై 6 పాయింట్లకు చేరుకుని ఆశలను సజీవంగా ఉంచుకోగలదు. అదే సమయంలో ముంబై 4 పాయింట్ల వద్దే ఉంటుంది. ఓడిపోతే సీఎస్కే ప్లే ఆఫ్స్ ఆశలు ప్రమాదంలో ఉంటాయి.

ఈ కీలక సమయంలో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఎలా జట్టును నడిపిస్తాడో చూడాలి. మొత్తానికి చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్‌కు ఈ మ్యాచ్ ఇది డూ ఆర్ డై పరిస్థితి అనే చెప్పాలి.

టి20 మహిళా ర్యాంకింగ్స్‌లో..

దుమ్ము రేపిన షెఫాలీ

దిగజారిన స్మృతి

న్యూఢిల్లీ: టీమిండియా స్టార్ బ్యాటర్ షెఫాలీ వర్మ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో దుమ్ము రేపింది. ఐసీసీ విడుదల చేసిన తాజా జాబితాలో షెఫాలీ (731) రెండు ప్లేస్లు ఎగబాకి ఆరో ర్యాంక్లో నిలిచింది. సౌతాఫ్రికాతో జరుగుతున్న ఐదు మ్యాచ్ల సిరీస్లో భాగంగా ఆదివారం జరిగిన రెండో టీ20లో హాఫ్ సెంచరీ చేయడం ఆమెకు కలిసొచ్చింది. అలాగే వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (762) ఒక్క ప్లేస్ దిగజారి నాలుగో ర్యాంక్‌కు పడిపోయింది. గత రెండు మ్యాచ్‌ల్లో స్మృతి 13, 12 రన్స్ మాత్రమే చేసింది. ఇక విండీస్ బ్యాటర్ హేలీ మాథ్యూస్ (767) మూడో ర్యాంక్‌కు ఎగబాకింది. టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (639) రెండు ర్యాంకులు మెరుగుపడి 11వ స్థానంలో నిలవగా, జెమీమా రోడ్రిగ్స్ (637) 14వ ర్యాంక్‌నకు పడిపోయింది. జార్జియా వోల్ (815), బెత్ మూనీ (788), హేలీ మాథ్యూస్ (767) టాప్-3లో కొనసాగుతున్నారు. కాగా బౌలింగ్లో దీప్తి శర్మ (705) రెండు స్థానాలు కిందకు దిగి ఐదో ర్యాంక్‌తో సరిపెట్టుకుంది. రేణుకా సింగ్ (699) నాలుగు ప్లేస్‌ను అరుంధతి రెడ్డి (665) మూడు స్థానాన్ని కోల్పోయి వరుసగా 9, 12వ ర్యాంక్‌ల్లో నిలిచారు. రాధా యాదవ్ (620) 20వ ర్యాంక్‌లో ఉంది.

పశ్చిమాసియా ఎఫెక్ట్!

నష్టాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

ముంబయి, ఏప్రిల్ 22: దేశీయ ఈక్విటీసూచీలు ఒక్కసారిగా నష్టాల్లోకి మళ్లాయి. ఇరాన్‌పై శాంతిచర్చలకు గడువు నిరవధిక పొడిగింపు, హర్ముజ్‌లో నౌకలపై దిగ్బంధం కొనసాగుతుందన్న ట్రంప్ ప్రకటనలు మార్కెట్లను కుంగదీసాయి. బుధవారం బిఎస్ఇ సెన్సెక్స్ 756.84 పాయింట్లు క్షీణించి 78,516.49 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 198.50 పాయింట్లు క్షీణించి 24,378.10 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగిచింది. గడచిన మూడు సెషన్లలో సెన్సెక్స్, నిఫ్టీలు వరుసగా 1.65 శాతం, 1.57శాం చొప్పున పెరిగాయి. ఇన్వెస్టర్లు వేచి చూసేధోరణి అవలంభించారు. హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్ 10.74శాతం భారీగా క్షీణిస్తే ఇన్ఫోసిస్ 3.38శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.52శాతం చొప్పున సూచీలో భారీ క్షీణతను ఎదుర్కొన్నాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.29శాతం పెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ 0.90శాతంపెరిగింది. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 2440 కంపెనీలషేర్లుపెరిగాయి. 1838 కంపెనీల షేర్లు దిగజారాయి. మొత్తం 154 షేర్లు యదాతథంగా కొనసాగాయి. భారత్‌ప దేళ్ల బాండ్లరాబడులు 6.915 శాతంవద్దకు చేరాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌పరంగా రూపాయి 93.78వద్ద కదలాడింది. అంతకుముందురోజు 93.44 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ ఐదు సెటిల్‌మెంట్లు రూ.1,53,190వద్ద రికార్డయింది. అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు కూడా 0.21శాతం క్షీణించి 4.282వద్ద ముగిసింది. నిఫ్టీ ఐటిఉఛీ 3.89శాతం క్షీణించింది. నాలుగోత్రైమాసిక ఫలితాలు క్షీణించడమే ఇందుకు కారణం. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 10.74శాతం, కోఫోర్జ్ 4.24శాతం, ఇన్ఫోసిస్ 3.38, ఎల్‌అండ్‌టి టెక్ సేవలు 3.11శాతం, ఎంఫసిస్ 3.02శాతం, టిసిఎస్ 2.88శాతం విప్రో 0.49శాతం చొప్పున క్షీణించాయి. ఒరాకిల్ ఫైనాన్షియల్స్ మాత్రం 2.51శాతంపెరిగింది. ఇక అద్వైత్ ఎనర్జీ ట్రాన్సిషన్స్ 2.20శాతం, అజంతా ఫార్మా 0.18శాతంపెరిగితే 360 వన్‌వామ్ 4.31శాతం క్షీణించింది. కేంద్రప్రభుత్వ సిఎంపిడిఐ సంస్థ 3.40శాతం హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ 1.65శాతం చొప్పున క్షీణించాయి. లూపిన్ 0.51శాతం,. ఎల్‌అండ్‌టి 1.32శాతం దిగువన నమోదయితే టాటాఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ 1.17శాతంపెరిగింది. టెక్ మహీంద్ర 2.5శాతం పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 4.88శాతం క్షీణించాయి.

ఎన్ఎస్ఇ వివాదాల సెటిల్‌మెంట్‌కు

రూ.1800 కోట్లు

సెబీ ఉన్నతస్థాయి ప్యానెల్ సిఫారసులు

ముంబయి, ఏప్రిల్ 22: దేశంలోని అతిపెద్ద ఈక్విటీ ఎక్స్ఛేంజ్ అయిన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ), మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ మధ్య పదేళ్లుగాకొనసాగుతున్న చట్టపరమైన పోరాటం కొలిక్కివస్తోంది. సెబీ ఏర్పాటు చేసిన ఒక ఉన్నత స్థాయి ప్యానెల్, ఎన్ఎస్ఈపై ఉన్న పెండింగ్ వివాదాలు సెటిల్‌మెంట్‌కు సుమారు రూ. 1,800 కోట్లకు పైగా చెల్లించాలని సిఫార్సు చేసింది. గతంలో ఎన్ఎస్ఈ పాలనలో జరిగిన లోపాలు, ముఖ్యంగా ట్రేడింగ్ కోలొకేషన్ వివాదం వంటి అంశాల కారణంగా ఈ వివాదం తలెత్తింది. ఈ సమస్యల వల్లే ఎన్ఎస్ఈ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐపిఓ దాదాపు పదేళ్ల పాటు వాయిదా పడింది. ఈ తాజా సిఫార్సు అమలులోకి వస్తే, ఎన్ఎస్ఈ ఐపీఓ మార్గం సుగమం కావడమే కాకుండా, మార్కెట్ రెగ్యులేటర్‌తో ఉన్న విభేదాలు కూడా తొలగిపోయే అవకాశం ఉంది. ఈ కేసులను పరిష్కరించుకోవడానికి ఎన్ఎస్ఈ గతంలో రూ. 1,300 కోట్లను కేటాయించగా, ప్యానెల్ మాత్రం అంతకంటే ఎక్కువగా రూ. 1,800 కోట్లు చెల్లించాలని సూచించింది. పక్షం రోజుల క్రితం ఎన్ఎస్ఈ పంపిన సెటిల్‌మెంట్ ప్రతిపాదనను పరిశీలించిన తర్వాత ప్యానెల్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ సెటిల్‌మెంట్ ప్రక్రియను అధికారికంగా ఖరారు చేసే ముందు, సెబీ ఒక డిమాండ్ లేఖను జారీ చేసే అవకాశం ఉంది. ఈ భారీ మొత్తం చెల్లింపు ద్వారా ఎన్ఎస్ఈ తనపై ఉన్న పాత మరకలను తుడిచేసుకుని, ఒక పారదర్శకమైన సంస్థగా ఐపీఓ వైపు అడుగులు వేయాలని భావిస్తోంది. మరోవైపు ఐపీఓ దిశగా ఎన్ఎస్ఈ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే ఐపీఓ కోసం ఏకంగా 20 బ్యాంకులని మర్చంట్ బ్యాంకర్లుగా నియమించుకోవడం ఎన్ఎస్ఈ ప్రాముఖ్యతను చాటిచెబుతోంది. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో దాదాపు 1.90 లక్షల మంది ఇన్వెస్టర్లున్నారు. ఈ సెటిల్‌మెంట్ ప్రక్రియ సజావుగా సాగితే, మే నెలాఖరు నాటికి ఎన్ఎస్ఈ తన ఆర్థిక ఫలితాలను ప్రకటించిన వెంటనే ఐపీఓ కోసం సెబీ వద్ద ముసాయిదా పత్రాలు దాఖలు చేసే అవకాశం ఉందన్న అంచనాలు పెరిగాయి.

ట్రెంట్ నికరలాభం రూ.455కోట్లు!

ముంబయి, ఏప్రిల్ 22: టాటాగ్రూప్‌లోని ట్రెంట్ సంస్థ నికరలాభాలు 30%పెరిగి రూ.455 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో ఆర్జించిన 350 కోట్లతోపోలిస్తే 30% పెరిగింది. నికరలాభాలు పెరగడంతో కంపెనీ ప్రతి ఈక్విటీ షేరుకు రూ.6 డివిడెండ్ ప్రకటించింది. 74 సర్వసభ్య సమావేశం ముగిసిన మూడోరోజునుంచి డివిడెండ్ చెల్లింపులు ప్రారంభిస్తామని వెల్లడించింది. కంపెనీ రాబడులు కూడా 20.2%పెరిగి 4106 కోట్లనుంచి రూ. 4937 కోట్లకు పెరిగాయి. ఇక నిర్వహణ లాభాలు కూడా 40శాతం పెరిగాయి. 656 కోట్ల నుంచి రూ.919 కోట్లకు పెరిగినట్లు కంపెనీ ఎక్స్ఛేంజిలకు నివేదికిచ్చింది. ఎబిడిటా మార్జిన్ కూడా 16 నుంచి 18శాతానికి పెరిగింది. బోనస్ ఇష్యూను కూడాప్రకటించింది. 1:2 నిష్పత్తిలో షేర్లు జారీచేస్తోంది. ప్రతి రెండుషేర్లకు అదనంగా ఒకటి కేటాయిస్తుంది. అయితే వాటాదారుల ఆమోదం పొందాల్సి ఉంది. ట్రెంట్ లాభాలు పెరిగడంతో కంపెనీ షేర్లు ఒకటిశాతం పెరిగి 4434.50 గా ట్రేడ్ అయ్యాయి.

6నెలల్లోనే 26 లక్షలకోట్ల వృద్ధి

భారత్‌లో భావితరం బిజినెస్ టైకూన్ల సంపద వృద్ధి!

ముంబయి, ఏప్రిల్ 22: భారత్‌కార్పొరేట్ రంగంలోని భావితరం బిజినెస్ టైకూన్‌లు 50 మంది కేవలం ఆరునెలల్లోనే తమ సంపదను రూ.26 లక్షలకోట్లు పెంచుకోగలిగారని ఎఎస్‌కె ప్రైవేట్ వెల్త్, హురూన్ ఇండియా సక్సెసర్స్ 50 సర్వేలో వెల్లడి అయింది. ఈ భావితరం 50 మంది బిజినెస్ దిగ్గజాలు తమ కుటుంబ సంస్థలను మరింతగా విస్తరించి సంపదను గణనీయంగా పెంచారు. దేశంలోని వారసత్వ వ్యాపారాలు కొత్త తరహా విస్తరణదిశగా వెళుతున్నట్లు తేలింది. మొత్తం రూ.26.3 లక్షలకోట్లు మార్కెట్ విలువలుపెరిగాయంటే వారి వ్యాపార సామ్రాజ్యాలు మరింత విస్తరించుకోగలిగినట్లు తెలుస్తోంది. 2020లో రూ.4.6 లక్షలకోట్లు ఉన్న ఈ మొత్తం విలువలు 2026 నాటికల్లారూ.30.9 లక్షలకోట్లకు సంస్థల మార్కెట్ విలువలు పెరిగాయని అంచనా. అంటే 6.7 రెట్లు సంపద సృష్టిజరిగిందని హురూన్ ఇండియా వెల్లడించింది. మొత్తం పదిమంది భావితరం వాణిజ్యవేత్తలు విస్తరణలో మరింత వేగంతో దూసుకుపోతున్నారు. వీరిలోజూపిటర్ వ్యాగన్స్ అధినేత వికాస్ లోహియా డిప్యూటీ ఎండిగా సంపదను 152.8 రెట్లు వృద్ధిచేసారు. అందరికంటే అగ్రస్థానంలో నిలిచారు. ఆయన నాయకత్వంతోకంపెనీ రూ.10,666 కోట్లు పెరిగిమొత్తం రూ.10,736 కోట్లకు చేరింది. ఆ తర్వాత తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ జెఎండి అమిత్ దహానుకర్, జిందాల్ స్టెయిన్‌లెస్ ఎండి అభ్యుదయ్ జిందాల్‌లు తమతమ సంపదను 52.5 రెట్లు పెంచుకోగలిగారు. ఈ విస్తరణలో ఆటోమొబైల్, ఆటో విడిభాగాల రంగాలు అత్యధికంగా విస్తరించాయి. మొత్తం తొమ్మిది కంపెనీలు ఈ విభాగంలో ఉంటే హెల్త్‌కేర్ కంపెనీలు ఆరువరకూ ఉన్నాయి. వీటి మొత్తం మార్కెట్ విలువలు రూ.7.26 లక్షలు పెంచుకోగలిగాయి. ముంబయి, ఢిల్లీ నగరాల్లోనే వ్యాపారవేత్తలే ఎక్కువగా టర్నోవర్ పెంచుకోగలిగారు. ఈ రెండునగరాల్లో మొత్తం 12 కంపెనీల కేంద్రకార్యాలయాలున్నాయి. కార్పొరేట్ పరంగా 50 కంపెనీలు రూ.8.2లక్షలకోట్లు వార్షిక రాబడులు సాధించాయి. రూ.90,168 కోట్లు నికరలాభం ఆర్జించగలిగాయి. వార్షికవృద్ధి 14.4శాతంగా ఉంది. ఈ కంపెనీలు మొత్తంగా 8.6 లక్షలమంది ఉద్యోగులతో సిఎస్ఆర్ కార్యకలాపాలకు ఈ 50 కంపెనీలు రూ.1028 కోట్లు అందిస్తున్నాయి. కంపెనీ విలువలు వృద్ధిచేయడంలో ఆదాని విభాగంలో కరన్ ఆదానికూడా రూ.2,67,525 కోట్లకు పెంచగలిగారు.

పశ్చిమాసియా ఉద్రిక్తతలే

రెపోరేట్లకు గండి!

ఆర్బీఐ ఎంపిసి మినిట్స్ విడుదల

ముంబయి, ఏప్రిల్ 22: రిజర్వుబ్యాంకు ఇటీవల నిర్వహించిన మానిటరీపాలసీ సమీక్షలో కమిటీ సభ్యులు పశ్చిమాసియా ఉద్రిక్తతలనే ఎక్కువగా పరిగణనలోనికి తీసుకోవాల్సి వచ్చింది. పశ్చిమాసియా సంక్షోభంతో ద్రవ్యోల్బణంపై ప్రభావం ఎక్కువ పడిందని ఎంపిసి సమీక్ష మినిట్స్ నివేదికల్లో వెల్లడి అయింది. ఎంపిసి మినిట్స్‌ను బుధవారం విడుదలచేసింది. భారత ఆర్థికవ్యవస్థపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రస్థాయిలో ఉందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. ఎగుమతులపరంగానే కాకుండా సంక్లిష్ట ఉత్పత్తుల సరఫరాపరంగాను, ఇంధనం, కమోడిటీ ధరలు, విదేశీ జమలు వంటి వాటితోపాటు గ్లోబల్ డిమాండ్‌కూడా రెపోరేట్లు యదాతథంగా కొనసాగించేందుకు దోహదంచేసిందని అభిప్రాయపడ్డారు. భౌగోళిక అనిశ్చితి పరిస్థితులు గతనెలలో మరింతగా విస్తరించినందున వడ్డీరేట్లజోలికి వెళ్లకపోవడమే సముచితమని ఎంపిసి సమీక్షలో సభ్యులాంతా ఏకాభిప్రాయం వ్యక్తంచేసారు. సరఫరా అంతరాయాలు రవాణా నెట్‌వర్క్‌ను పూర్తిగా పక్కన పెట్టాయని, దీనివల్ల వృద్ధిమాట అటుంచి ఎక్కువ సమస్యలు ఎదురయినట్లు ఆర్బీఐ మినిట్స్‌లో పొందుపరిచారు. ఈపరిస్థితులవల్ల ద్రవ్యోల్బణం మరింతపెరిగే ప్రమాదం ఉందని అందువల్లనే రెపోరేట్లు సవరణలు మంచిది కాదనే అభిప్రాయం వ్యక్తం అయిందని నివేదికలో తెలిపారు. మూడురోజుల సమీక్షలో సెంట్రల్ బ్యాంకు తన రెపోరేట్లను స్థిరంగానే కొనసాగించింది. అప్రమత్తతతో వ్యవహరిస్తూ సవరణలపట్ల వేచిచూసే ధోరణి అనుసరించింది. ఆరునెలలుగా కొనసాగుతున్న ఇరాన్ వివాదంలో ఇంధన సరఫరా బ్రేక్‌డౌన్‌తోపాటు ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధి కి బ్రేకులు వేసాయి. ఆరుగురుసభ్యులున్న ఎంపిసిలో అందరూ కూడా కొనుగోలురేటును 5.25శాతంవద్దనే ఉంచినట్లు తేలింది. రూపాయి క్షీణత, వాణిజ్య ఎగుమతులు క్షీణించడం వంటి వాటితో రెపోరేట్లలో వేచిచూసేధోరణి అనుసరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.